ఆదివారం
గత వారం తెలుగు వెలుగు

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

అజిత్ వర్గం ఎన్సీపి అధ్యక్షుడుగా సునీల్ తత్కారే
5లో

పెళ్లికాని వారికి పింఛన్: హర్యానాలో కొత్తపథకం

తాడేపల్లిగూడెం fb.com/vaartha

PUBLISHED FROM TADEPALLIGUDEM, VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR,SRIKAKULAM

4-7-2023 మంగళవారం సంపుటి : 29 సంచిక : 154, పేజీలు : 10+4 వెల : 6.50

# సత్వరమే అత్యవసర చికిత్సలు

కొత్త '108' వాహనాలను ప్రారంభించిన సిఎం జగన్

గ్రామీణ వైద్యసేవలు మరింత విస్తృతం

ఆరోగ్యశ్రీ కింద చికిత్సలు పెంపు



సోమవారం అత్యవసర వైద్యసేవల నూతన 108 అంబులెన్స్‌లను ప్రారంభిస్తున్న సీఎం జగన్

**విజయవాడ,జులై3 ప్రభాతవార్తప్రతినిధి:**వైద్యఆరోగ్యరంగంలో ప్రభుత్వం తీసుకుని వచ్చిన సంస్కరణల ఫలితాలు ప్రజలకు అత్యంత దగ్గరగా వెళ్తున్నాయని ఏపీ సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డి అన్నారు. కీలకంగా అత్యవసర సమయాల్లో ప్రాథమిక వైద్యసేవలు అందించడంతో పాటుగా ప్రమాదంలో ఉన్నవారిని 108 సర్వీసులు ఎంతో ఉపకరిస్తున్నాయన్నారు.దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి పేద ప్రజల కోసం ఏర్పాటు చేసిన 108 సర్వీసులను తమ ప్రభుత్వం అత్యంత ఉపయుక్తంగా మార్చిందన్నారు. 108 అంబులెన్స్ మరింత బలోపేతం చేసేందుకు ప్రభుత్వం ప్రత్యేక వైద్య పరికరాలున్న వాహనాలను అదనంగా వినియోగంలోకి తీసుకుని వచ్చింది. సీఎం వైఎస్ జగన్ కొత్తగా అదనంగా అందుబాటు లోకి వచ్చిన 108 అత్యావసర వైద్యసేవలందించే 146 వాహనాలను పరిశీలించారు. వైద్యపరికరాలు సౌకర్యాలు సరిగా ఉన్నది లేనిది పరిశీలించారు.అనంతరం ఆయన ఈ వాహనాలను తన కార్యాలయానికి సమీపం నుంచి సోమవారం జెండా ఊపి ప్రారంభించారు.సీఎం జగన్ కొత్తగా ప్రారంభించిన వాహనాల కోసం ప్రభుత్వం రూ.34.79 కోట్లు వ్యయం చేసింది.ఏపీలో 108 సేవల కోసం ప్రభుత్వం ప్రతి సంవత్సరం రూ.188.56 కోట్లు వెచ్చిస్తుంది.2020లో ఏపీ ప్రభుత్వం రూ.96.50కోట్లుతో 412 అంబులెన్స్‌లు అందుబాటులోకి తీసుకుని వచ్చింది.అప్పటికి ఉన్న వారికి రిపేర్లు చేయించింది. తద్వారా వాటి సంఖ్య 748కి పెరిగింది.2022లో అక్టోబరులో గిరిజన ప్రాంతాల కోసం మరో 20 అంబులెన్స్‌లను ఏపీ ప్రభుత్వం అందుబాటులోకి తీసుకు వచ్చింది. తద్వారా మొత్తం అంబులెన్స్‌ల సంఖ్య 768కి పెరిగింది. ఇప్పుడు కొత్తవాటితో కలిపి ఈ సంఖ్య 914కి చేరనుంది.ఫలితంగా రాష్ట్రంలో ప్రతి 74,609 మందికి అంబులెన్స్ సేవలు ఉండే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంది. నూతన అంబులెన్స్ సర్వీసులను ప్రారంభించిన అనంతరం సీఎం జగన్ మాట్లాడుతూ కొత్తగాఅందుబాటులోకి తీసుకుని వచ్చిన అంబులెన్స్ వలన గ్రామీణ వైద్యసేవలు విస్తృతమవుతాయన్నారు. రాష్ట్రంలో 10 అంబులెన్స్‌లతోపాటు 104 సంచార వైద్యశాలల సంఖ్యను విస్తృతం చేస్తున్నామన్నారు.నాడు,నేడు కార్యక్రమం కింద ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుంచి బోధనాస్పత్రుల వరకు అభివృద్ధి చేపట్టామన్నారు.దాదాపు 13వేల గ్రామీణ/పట్టణ ప్రాంత క్లినిక్‌లు ≫2

# తాడిపత్రి సిఐ ఆత్మహత్య

పోలీసు శాఖలో అలజడిరేపిన ఘటన

తక్షణమే వచ్చిన ఎమ్మెల్యే, ఎస్పీ



సిఐ ఆనందరావు(ఫైల్)

**తాడిపత్రి,జులై3,ప్రభాతవార్త:** కానిస్టేబుల్ నుంచి ఎస్సైల వరకు అందరినీ ఏం మిస్టర్ అంటూ అభిమానంగా పిలిచే తాడిపత్రి పట్టణ సిఐ పిలుపు సోమవారం శాశ్వతంగా దూరమైంది. గత 10 నెలలుగా ఇక్కడ సీఐగా విధులు నిర్వహిస్తున్న ఆనందరావు ఆదివారం రాత్రి ఆత్మహత్యకు పాల్పడటం జిల్లా పోలీసువర్గాల్లో అలజడి రేపింది. రాత్రి విధులు పూర్తి చేసుకొని ఇంటికి వచ్చిన ఆయన అర్ధరాత్రిపడక గదిలోకి వెళ్లి తలుపులు మూసుకొని పైకప్పు ఫ్యానుకు ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడినట్లు తెలుస్తోంది. ఈ సంఘటనకు ముందు ఆయన భార్యతో గొడవ ≫2

# పేదలకు తీరిన సొంతింటికల

సకల సదుపాయాలతో టిడ్కో ఇళ్లు పంపిణీ

రిజిస్ట్రేషన్ల ఖర్చు లబ్ధిదారులకు లేకుండా ప్రభుత్వానిదే భారం: మంత్రి ఆదిమూలపు సురేష్



సోమవారం యలమంచిలి మున్సిపాలిటీలో టిడ్కో గృహాలను లబ్ధిదారులకు పంపిణీ చేస్తున్న మంత్రి సురేష్

**విశాఖపట్నం, జులై 3, ప్రభాతవార్త:** పట్టణ పేదలకు సొంతింటి కల నెరవేర్చిన ఘనత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికే దక్కుతుందని మున్సిపల్‌శాఖ మంత్రి ఆదిమూలపు సురేష్ అన్నారు. అనకాపల్లిజిల్లా యలమంచిలి మున్సిపాలిటీలో నిర్మించిన టిడ్కో వాణిజ్య సముదాయం ఇల్లు ≫2

# అద్దంకి వాసి అమెరికాలో మృతి



పొట్టి రాజేష్ కుమార్ (ఫైల్)

**అద్దంకి, జులై3,ప్రభాతవార్త**: అద్దంకికి చెందిన పొట్టి రాజేష్ కుమార్ (42) ప్రమాదవ శాత్తు అమెరికాలో జరిగిన సంఘటనలో మృతిచెందారు. అందిన వివరాల ప్రకారం బాపట్లజిల్లా అద్దంకి పట్టణంలోని అభ్యుదయనగర్‌లో నివసించే పొట్టి రాజేష్ కుమార్ ఉద్యోగ రీత్యా సుమారు 10 నెలలు క్రితం కంపెనీ తరుపున అమెరికాలో ఉద్యోగంకొరకు కుటుంబంతో వెళ్ళారు. ఫ్లోరిడా రాష్ట్రంలో నివాసముంటున్నారు. అయితే రాజేష్ కుటుంబసభ్యు ≫2

# విజయవాడ, చెన్నై మధ్య కొత్త వందేభారత్



**విజయవాడ,జులై3,ప్రభాతవార్తప్రతినిధి:**ఏపీలో మరో వందేభారత్ ట్రైన్ అందుబాటులోకి రానుంది. విజయవాడ-చెన్నయిల మధ్య ఈ నెల 7నుంచి రాకపోకలు ఆరంభమవుతాయి. ప్రధాని నరేంద్ర మోడీ అదేరోజున ఈ ట్రైన్‌తో పాటువైదు వందేభారత్ రైళ్ళను వర్చువల్ విధానంలో ప్రారంభించనున్నారు. విజయవాడ డివిజన్ రైల్వే అధికారులు ఆ మేరకు సమాచారాన్ని మీడియాకు అం ≫2




E-book today at www.marutisuzuki.com or visit your nearest Maruti Suzuki dealership. | Maruti Suzuki vehicles are now available under CSD & CPC* | For bulk order, mail at: nishant.vijayvergia@maruti.co.in.

AUTHORISED DEALERS: CENTRAL ANDHRA: VISHNU CARS PVT. LTD.: (NELLORE) CALL: 9100776888. NOVELTY REDDY & REDDY: (BHIMAWARAM) CALL: 9948814222. MITHRA AUTO: CALL: 8297174444. SANTOSH: CALL: 9209094999. VARUN: CALL: 9885260333. BHARGAVI: (NELLORE) CALL: 9848074447. JAYALAKSHMI: (GUNTUR) CALL: 7093522444, (ONGOLE) CALL: 9618599433. REDDY & REDDY MOTORS: (ELURU) CALL: 9133377574. E-OUTLETS: VARUN: (GUDIWADA) CALL: 9885260333, (JAGGIAHPET) CALL: 9885260333, (NUZVID) CALL: 9885260333. MITHRA AUTO: (MACHILIPATNAM) CALL: 8886063493. JAYALAKSHMI: (CHIRALA) CALL: 9100980063, (TENALI) CALL: 9100790152, (NARASARAOPET) CALL: 9959963538. BHARGAVI: (KAVALI) CALL: 7658923339, (GUDUR) CALL: 7658923339. REDDY & REDDY: (JANGAREDDY GUDAM) CALL: 9912911455, (TANUKU) CALL: 9553514455.

*Accessories and features shown in the pictures may not be part of the standard equipment and may vary according to the variant. Images are for illustration purpose only. Colors shown may vary from actual body colors due to printing on paper. Terms and conditions apply. The black shade glass on the vehicle is due to lighting effect. Creative visualization. *As certified by Test Agency Under Rule 115 (G) of CMVR 1989.



నూతన 108 అంబులెన్స్‌లు

# సత్వరమే అత్యవసర చికిత్సలు

≫ అందుబాటులోకి తీసుకుని వస్తామన్నారు.ఈ విలేజీ/అర్బన్ క్లినిక్ ప్రతి ఇంటికి కూతవేటు దూరంలో ఉంటాయన్నారు.అవసరమైన అన్ని వైద్యపరీక్షలు జరుగుతాయన్నారు.24గంటలు పాటు పనిచేసే ఈ క్లినిక్‌లో అత్యవసర మందులు అందుబాటులో ఉంటాయన్నారు.అత్యావసర సమయాల్లో సైతం ముందస్తు ప్రాథమిక వైద్యం లభించడమే కాకుండా ఇవి రిఫరల్ ఆస్పత్రులుగా ఉంటాయన్నారు.సమీప ప్రాథమిక ఆరోగ్యకేంద్రాలు(పిహెచ్‌సి) వైద్యులు నిరంతరం వీటిని పర్యవేక్షిస్తారన్నారు.ఆరోగ్యశ్రీలో మరింత సులువుగా వైద్యసేవలు పొందడం గురించి ఎక్కడిక్కడ సైన్‌బోర్డులు ఏర్పాటు చేయాలని సీఎం జగన్ అధికారులను ఆదేశించారు.ఆరోగ్యశ్రీ కింద చికిత్సల సంఖ్యను గణనీయంగా పెంచామన్నారు.ప్రభుత్వ ఆస్పత్రుల్లో జీఎంపీ, డబ్ల్యూహెచ్‌ఓ ప్రమాణాలున్న మందులు ఇస్తున్నామన్నారు. భారీ మార్పులను ఆశించి,దానికి అనుగుణంగా లక్ష్యాలు పెట్టుకున్నామన్నారు.అందుకే విద్య,వైద్య సహా కీలకరంగాలను అత్యంత సీరియస్‌గా తీసుకుంటున్నాన్నారు.అనుభవం.సమర్థత ఉన్న అధికారులకు ఆయా శాఖలను అప్పగించామన్నారు.ఒక ముఖ్యమంత్రిగా తాను లక్ష్యాలను నిర్దేశిస్తానన్నారువాటిని సీరియస్‌గా తీసుకుని ఆ లక్ష్యాలను అందుకునేందుకు యజ్ఞంలా అధికారులు పనిచేయాలన్నారు. శాఖాధిపతులు వారి కింద పనిచేస్తున్న సిబ్బంది లక్ష్యాలను సవాళ్ళుగా స్వీకరించాలన్నారు.ఆశించిన మార్పుల సాధనకు లక్ష్యాలు చేరుకోవడాని అధికారులతో పాటు సిబ్బంది సీరియస్‌గా పనిచేయాలన్నారు.ఆస్పత్రుల్లో నాడు,నేడు కార్యక్రమం కింద మనం చేస్తున్న అబివృద్ధి కార్యక్రమాలు వేగవంతంగా పూర్తి కావాలన్నారు.రూ.16000కోట్లుతో చేపట్టిన ఈ పనులన్ని వేగవంతంగా ముందుకు సాగాలన్నారు. కొత్తగా ఏర్పాటు చేస్తున్న 16 వైద్యకళాశాలకుగాను 8 కళాశాలలకు భూసేకరణ పూర్తయిందని అధికారులు సీఎం జగన్‌కు ఈ సమావేశంలో వివరించారు.ఆరు చోట్ల వైద్యకళాశాలల నిర్మాణం జోరుగా జరుగుతున్నట్లు అధికారుల సమాచారాన్ని అనుసరించి సీఎం జగన్మోహనరెడ్డి వెల్లడించారు.రాష్ట్రంలో విలేజీ క్లినిక్కులన్ని నిర్మాణం పూర్తి చేసుకుని అందుబాటులోకి రావాలన్నారు. వైఎస్సార్ హెల్త్ క్లినిక్కుల వైపు చూడగానే ఇది ఆస్పత్రి అనే భావన కలగాలన్నారు.ఈ క్లినిక్కులకు అవసరమైన నిధులన్నింటిని వెంటనే విడుదల చేయాలన్నారు.గతంలో ప్రభుత్వాస్పత్రుల్లో మందులు తీసుకోవాలంటే భయంగా ఉండేదని సీఎం జగన్ అన్నారు.అవి నాసిరకంగా ఉండేవన్నారు,ఆరోగ్యశ్రీ పరిధిలో అర్హులైన ప్రతి కుటుంబానికి ఆరోగ్యశ్రీకార్డులను క్యూఆర్ కోడ్‌తో అందిస్తున్నామని సిఎం జగన్ తెలిపారు,అందులో ఆ వ్యక్తికి సంబంధించిన అన్ని రిపోర్టులు ఉంటాయన్నారు.కాబట్టి ఆస్పత్రులు వారి రిపోర్టులను ప్రత్యేకంగా తీసుకోవాల్సిన పనిలేదన్నారు.రాష్ట్రంలో 1.42కోట్లు కుటుంబాలకు ఈ కార్డులు ఇస్తున్నామన్నారు. నాడు,నేడు పరిధిలో ఏరియా ఆస్పత్రులు, కమ్యూనిటి హెల్త్ సెంటరుల్లో పనులు వేగవంతంగా పూర్తి చేయాలన్నారు.జాతీయ స్థాయి ప్రమాణాలతో ఆస్పత్రులను నడపాలన్నారు,దేశ చరిత్రలోనే ఒక విప్లవాత్మకమైన పథకంగా వైఎస్సార్ ఆరోగ్యశ్రీ పథకాన్ని అమలులోకి తీసుకుని వచ్చామని ముఖ్యమంత్రి జగన్ తెలిపారు.జాతీయ స్థాయిలోనే ఎంతో ప్రయోగాత్మకంగా చేపట్టిన ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్ మంచి ఫలితాలను ఇస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో వైద్యఆరోగ్యశాఖా మంత్రి విడదల రజని, మహిళా శిశు సంక్షేమశాఖ మంత్రి కెవి ఉషాచరణ్, రహదారుల,భవనాల శాఖ మంత్రి దాడిశెట్టి రామలింగేశ్వరరావు(రాజా), ఎంపీ నందిగాం, సురేష్, వైద్యఆరోగ్యశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ముప్పా తిరుమల కృష్ణబాబు పలువురు ఇతర ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# తెలుగు సంస్కృతి, సంప్రదాయాలు ప్రపంచమంతటికి ఆదర్శనీయం

### డల్లాస్‌లో జరుగుతున్న 'నాటా' తెలుగు మహాసభల సందర్భంగా సీఎం జగన్ సందేశం

### ప్రవాసాంధ్రులు రాష్ట్రాభివృద్ధికి సహకరించాలి

విజయవాడ,జూలై3,ప్రభాతవార్తప్రతినిధి: తెలుగు సంస్కృతి,సంప్రదాయాలు ప్రపంచమంతటికి ఆదర్శనీయమని ఏపీ సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డి స్పష్టం చేసారు,అమెరికాలోని డాల్లస్‌లో జరుగుతున్న "నాటా" తెలుగు మహాసభలను ఉద్దేశించి సీఎం జగన్ కీలక సందేశాన్ని పంపించారు.ఈ సందేశాన్ని మహాసభల్లో అక్కడి తెలుగు ప్రజలకు వేదికపై ప్రదర్శించారు.వేరే దేశంలో ఉన్నా మిమ్మల్ని చూసి గర్వపడుతున్నాను. ఇంత మంది తెలుగువారు,గొప్పవైన సంస్కృతి,సాంప్రదాయాల్ని కాపాడుకుంటూ చక్కటి ఐక్యమత్యాన్ని చాటటం ఎంతో సంతోషంగా ఉందన్నారు.మిమ్మల్ని అందరికి తలుచుకుంతటే ఎంతో గర్వంగా ఉందన్నారు.అక్కడ పెద్ద,పెద్ద కంపెనీల్లో సీఈవోలుగా ఐటీ నిపుణులుగా, నాసా వంటి సంస్థల్లో కుడా సైంటిస్టులుగాను,అనేక విశ్వవిద్యాలయాల్లో ప్రొఫెసర్లుగా,అమెరికా ప్రభుత్వంలో ఉద్యోగులుగా, వ్యాపారవేత్తలుగా, మంచి డాక్టర్లుగా రాణిస్తున్న తీరుకు మిమ్మల్ని చూసి మేమంతా ఇక్కడ గర్వపడుతున్నాం.మీలో అనేక మంది మూలాలు.మన గ్రామాల్లోనే కాకుండా మన మట్టిలో ఉన్నాయన్నారు.మీలో అనేకమంది పేద, మధ్యతరగతి కుటుంబాల్లో నుంచి వచ్చినా, అక్కడి వెళ్ళి ఇలా రాణించడానికి ,మీ కఠోరమైన కమిటిమెంట ,ఫోకస్ ఈ రెండు మిమ్మల్ని ఆ గడ్డ మీద నిలబెట్టాయి. నిజంగా మిమ్మల్ని చూసినపడు స్పూర్తి మాలో ప్రతి ఒక్కరికి వస్తుందన్నారు.అటువంటి కమిట్‌మెంట్,ఫోకస్ మన రాష్ట్రంలోని మన పిల్లల్లో ఎంతగానో ఉండటం నేను నా కళ్ళారా చూసాను. ఆకాశమే హద్దుగా ఆకాశాన్ని దాటి వెళ్ళాన్న కోరికతో ఉన్నవారు ఎదగాలంటే, అందుకు వారికి కావాల్సిన సదుపాయాలు కల్పించాలన్న తపనతో ఈ నాలుగు సంవత్సరాలు కాలంలో విద్యారంగంలో విప్లవాత్మక మార్పులు తేగలిగామన్నారు. విశాఖలో నిర్వహించిన గ్లోబల్ ఇన్వెస్టర్ల సదస్సు తరువాత అనుహ్యాంగా మన రాష్ట్రానికి రూ.13లక్షల కోట్లు పెట్టుబడులుకు ఒప్పందాలు కుదిరాయన్నారు.అమెరికాలోను మన తెలుగువారు సాధిస్తున్న ప్రగతి ప్రశంసనీయమన్నారు. రాష్ట్రానికి మీ సహకారాన్ని అందించాలన్నారు.

# ప్రక్షాళన ఊసేలేని కేబినెట్ భేటీ

### నాలుగు గంటలుపైగా సమావేశం, కీలకమంత్రిత్వశాఖల ప్రగతినివేదికలు

**న్యూఢిల్లీ,జులై 3:** కేంద్రకేబినెట్‌లో ప్రక్షాళన ఉంటుందని, నేతలను కొందరిని ఢిల్లీకి రావాలని పిలుపులు పంపించడం ఆపై ప్రధానిమోడీ అధ్యక్షతన జరిగిన పూర్తిస్థాయి కేబినెట్ సమావేశం అత్యంత ఉత్కంఠను రేకెత్తిస్తూ కొనసాగినప్పటికీ మంత్రిపదవుల అంశం ఎంతమాత్రం ప్రస్తావనకు రాలేదు. సరికదా సమావేశం వివరాలు కూడా బయటకు పొక్కలేదు. రాజధానిలోని ప్రగతిమైదాన్‌లో కొత్తగా నిర్మించిన కన్వెన్షన్‌సెంటర్‌లో ఈ సమావేశం జరిగింది. సుమారు నాలుగు గంటలపాటు జరిగిన ఈ సమావేశంలో వివిధకీలక శాఖల మంత్రులు తమతమ శాఖలపరంగా ప్రగతినివేదికలను వినిపించారు. విభిన్నమైన పాలసీలకు సంబంధించిన అంశాలపై మంత్రులనుంచి అభిప్రాయాలను సేకరించినట్లు తెలుస్తోంది. అలాగే సెప్టెంబరులో జరిగే జి20 సమావేశాలను విజయవంతంచేయడం, ఈనెల 20వ తేదీనుంచి ప్రారంభం అవుతున్న పార్లమెంటు వర్షాకాల అంశాల్లో ప్రవేశపెడుతున్న బిల్లులు, వాటిపై మంత్రులు తీసుకోవాల్సిన కార్యాచరణ వంటివి చర్చించారని తెలుస్తోంది. సమావేశం తర్వాత ఫలవంతమైన అర్థవంతమైన చర్చాసమావేశంజరిగిందని ప్రధానిమోడీ సమావేశం ఫోటోలతోపాటు ట్వీట్‌చేసారు. గడచిన వారం రోజులుగా కేంద్ర కేబినెట్‌లో పూర్తిస్థాయి ప్రక్షాళన ఉంటుందని, మహారాష్ట్ర తిరుగుబాటుతో డిప్యూటి సిఎం దేవేంద్ర ఫడ్నవిస్, ఎన్సీపినుంచి వచ్చిన సీనియర్‌నాయకుడు మాజీ మంత్రి ప్రఫుల్‌పటేల్‌లకు కేంద్రమంత్రిపదవులు ఉంటాయని అందరూ పెద్ద ఎత్తున అంచనాలువేసారు. అలాగే ఎన్సీపీలో శరద్‌పవార్‌కు అత్యంత విధేయుడుగా ఉన్న సునీల్ తత్కారేకుకూడా కేంద్రంలో బెర్త్ లభిస్తుందని భారీ ఎత్తున అంచనాలువేసారు. కానీ ప్రధానిమోడీ అధ్యక్షతన జరిగిన కేబినెట్ సమగ్ర సమావేశంలో ఈ అంశాలేమీ ప్రస్తావనకు వచ్చిందీ లేనిదీ కూడా తెలియదు. మరోపక్క పార్టీ సీనియర్ నేతలనుసైతం ఢిల్లీకి రావాలని పిలుపు ఇవ్వడంతో పార్టీపరంగా కూడా కొన్ని రాష్ట్రాల్లో మర్పులుచేర్పులు ఉంటాయని భావించారు. సోమవారం అర్థరాత్రివరకూ ఎలాంటిసమాచారం బయటకు రాకుండా బిజెపి హైకమాండ్ జాగ్రత్తలు తీసుకున్నట్లు సమాచారం.



సోమవారం బెంగళూరు విమానాశ్రయంలో రాష్ట్రపతి ముర్ముకు స్వాగతం పలుకుతున్న కర్ణాటక సిఎం సిద్ధరామయ్య

# అద్దంకి వాసి అమెరికాలో మృతి

≫లతో కలిసి జాక్సన్ విట్లర్ బీచ్‌కి వెళ్ళారు. బీచ్‌లో తను ఇరువురు పిల్లలు ఆడుకుంటూ శ్రీరామ్, సాత్విక్‌లు నీటి ప్రవాహానికి కొట్టుపోయే పరిస్థితిని గమనించిన రాజేష్, బీచ్ సిబ్బంది పాపను కాపాడారు. కుమారుడుని కాపాడేందుకు రాజేష్ తీవ్రంగా ప్రయత్నించి కుమారుడుని కాపాడి తాను నీటిలో మునిగి పోయారు. ఈ ప్రమాదంలో రాజేష్ మృతి చెందారు. కుమారుడుకు మాత్రం వైద్యసేవలు అందటంతో ఆయన ప్రమాదం నుండి బయట పడ్డారు. ఈ సమాచారం తెలియడంతో అద్దంకిలో నివాసముంటున్న వారి కుటుంబ సభ్యులు, బంధువులు, తీవ్రదుఃఖ సాగరంలో మునిగి పోయారు. అద్దంకి శాసనసభ్యులు ఈ సమాచారాన్ని తెలుసుకుని వారి కుటుంబసభ్యులను పరామర్శించి రాజేష్ మృత దేహానికి స్వదేశానికి తీసుకోచ్చేందుకు తెలుగుదేశంపార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడుతో మాట్లాడగా ఆయన కేంద్ర విదేశీ వ్యవహారాల శాఖమంత్రి జయశంకర్‌కు లేఖ రాయడం, ఫోన్‌లో సంప్రదించడం జరిగిందని గొట్టిపాటి రవికుమార్ కుటుంబ సభ్యులకు తెలియజేసారు. అభ్యుదయ నగర్‌లో నివాసముంటున్న కుటుంబసభ్యులను సోమవారం అద్దంకి శాసనసభ్యులు గొట్టిపాటి రవికుమార్ స్వయంగా వారి గృహానికి వెళ్లి పరామర్శించారు. మృత దేహాన్ని త్వరితగతిన స్వదేశానికి తెప్పించేందుకు తానా ప్రతినిధులతో కూడా మాట్లాడినట్లు గొట్టిపాటి రవికుమార్ కుటుంబసభ్యులకు వివరించారు. ఈ పరామర్శలో ఎమ్మెల్యే వెంట తెలగుదేశం నాయకులు చిన్ని లక్ష్మీ శ్రీనివాసరావు, మాగులూరి గోపి, అత్తులూరి రమేష్, చుండూరి మురళీ సుధాకర్, చిన్ని హనుమా, భోజనపల్లి సత్యనారాయణ తదితరులు వున్నారు.

# పేదలకు తీరిన సొంతింటికల

≫పంపిణీ కార్యక్రమాన్ని వేలాదిమంది లబ్ధిదారులు పార్టీ కార్యకర్తలు డ్వాక్రా మహిళలు సమక్షంలో అట్టహాసంగా నిర్వహించారు. మంత్రి సురేష్‌తో పాటు ఏపీ టిడ్కో చైర్మన్ ప్రసన్నకుమార్, స్థానిక ఎమ్మెల్యే యువి రమణమూర్తిరాజు. చైర్ పర్సన్ రమాకుమారి తదితర నేతల సమక్షంలో మంత్రి టిడ్కోకి ఇళ్ల సముదాయం వద్ద నీటి శుద్ధి ప్లాంటును ప్రారంభించారు. అనంతరం గంటన్నర పోటు వర్షం అంతరాయం కలిగించడంతో కార్యక్రమాన్ని ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసుకు తరలించారు. క్యాంప్ కార్యాలయంలో లబ్ధిదారులకు తాళాలను అప్పగించారు. ఈ సందర్భంగా మంత్రి సురేష్ మాట్లాడుతూ రాష్ట్రంలో పేద ప్రజలకు సొంత ఇల్లు ఉండాలని ముఖ్యమంత్రి మహోన్నత ఆశయంతో ముందడుగు వేసి ప్రజలకు ఇచ్చిన మాట నెరవేర్చారన్నారు. అన్ని మౌలిక వసతులతో సకల సదుపాయాలను కల్పించి టిడ్కో ఇళ్లను లబ్ధిదారులకు అందజేయడం జరిగిందన్నారు. విప్లవాత్మకమైన మార్పుతో టిడ్కో ఇళ్ళను ఆధునికరించి లబ్ధిదారులకు అందజేయడం జరిగిందన్నారు. పేదలైన లబ్ధిదారులకు రిజిస్ట్రేషన్‌ల భారం కూడా పడకూడదని సదుద్దేశంతో ప్రభుత్వమే రిజిస్ట్రేషన్‌లో ఖర్చు పెట్టుకుని లబ్ధిదారులకు పంపిణీ చేశామన్నారు. ప్రభుత్వం అర్హులైన వారందరికీ పంపిణీ చేస్తున్న ఇళ్ల పంపిణీలో ప్రతిపక్షం ఓర్వలేక విమర్శలు చేస్తున్నారన్నారు. ప్రజా రంజక పాలనతో రాష్ట్రాన్ని ముందుకు తీసుకెళుతున్న ముఖ్యమంత్రి పాలనా తీరును కొనియాడారు.అనంతరం టిడ్కో చైర్మన్ ప్రసన్న కుమార్. ఎమ్మెల్యే యువి రమణమూర్తిరాజు ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ ఫలాలు గురించి కొనియాడారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రవి పటాన్ శెట్టి. గవర కార్పొరేషన్ చైర్మన్, అనకాపల్లి జిల్లా వైసీపీ అధ్యక్షుడు బొడ్డేడ ప్రసాద్. చైర్ పర్సన్‌రమాకుమారి.జగన్నాథం, డిసిసిబి మాజీ చైర్మన్ సుకుమార వర్మ తదితరులంతా పాల్గొన్నారు.

**SINGAM KUIL YELLOW MONDAY**
**DrawDate on:03/07/23**

| | |
|---|---|
| DAY - SINGAM SERIES Dr No:194 | DAY - KUIL SERIES Dr No:194 |
| 1st Prize Rs.100000/- 279979 | 1st Prize Rs.100000/- 652539 |
| 2nd Prize Rs.7000/- 76674 | 2nd Prize Rs.7000/- 13827 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 04440 18476 26455 42247 48005 | 11126 14625 35973 45106 46540 |
| 60322 60378 80298 86414 87789 | 67285 77660 84906 85347 91170 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0250 0806 3822 5047 5077 5976 8201 | 1120 1185 2326 2489 5300 6650 7956 |
| 8571 9277 9931 | 8111 8452 8924 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0730 1012 1579 3794 4572 5102 6004 | 0785 2050 3065 6229 6238 6368 7588 |
| 6098 8809 9660 | 7857 9260 9836 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0029 1618 4176 5629 6478 7832 9008 | 0106 1663 3142 4684 5936 7390 9027 |
| 0092 1640 4340 5635 6849 7995 9018 | 0151 1750 3220 4723 5965 7463 9121 |
| 0267 1877 4350 5695 6998 8054 9236 | 0153 1870 3254 4865 5970 7577 9170 |
| 0558 2170 4441 5740 7021 8065 9411 | 0171 2081 3407 4909 6008 7718 9316 |
| 0617 2184 4583 5771 7244 8093 9716 | 0201 2264 3454 5008 6131 7734 9507 |
| 0640 2389 4611 5849 7366 8149 9769 | 0216 2275 3509 5097 6395 7772 9691 |
| 0728 2502 4801 5888 7374 8506 9774 | 0422 2282 3512 5212 6403 8113 9698 |
| 0786 2637 4819 5921 7377 8612 9862 | 0451 2303 3520 5217 6666 8257 9714 |
| 0842 2702 4911 5964 7380 8644 9924 | 0647 2316 3567 5277 6680 8326 9776 |
| 0862 3280 5045 6000 7494 8652 9972 | 0697 2430 3767 5312 6708 8346 9801 |
| 0896 3419 5065 6117 7552 8732 | 0854 2529 3793 5516 6833 8351 |
| 0902 3770 5308 6121 7668 8753 | 1174 2648 3803 5543 6855 8371 |
| 1152 3788 5374 6126 7683 8781 | 1373 2797 3960 5625 6862 8408 |
| 1484 3877 5467 6130 7715 8861 | 1377 2962 4089 5642 6880 8641 |
| 1535 4095 5623 6391 7780 8896 | 1410 3044 4176 5770 7263 8850 |

**ROSA DEAR ROYAL MONDAY**
**DrawDate on:03/07/23**

| | |
|---|---|
| DAY - ROSA SERIES Dr No:194 | DAY - DEAR SERIES Dr No:194 |
| 1st Prize Rs.100000/- 879285 | 1st Prize Rs.100000/- 669634 |
| 2nd Prize Rs.7000/- 25313 | 2nd Prize Rs.7000/- 75723 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 05806 11976 23512 33417 35961 | 09916 19631 28115 52246 62159 |
| 49353 56895 76646 82348 89930 | 67019 70023 80149 87613 96456 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 1036 1980 2792 3025 3162 5508 8786 | 0247 0723 2952 3496 3757 5366 6016 |
| 8832 8887 9771 | 7529 9227 9341 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0329 0459 2627 2767 4063 7484 7634 | 0253 0684 1311 3389 4140 4170 4681 |
| 7713 8542 8587 | 5246 7867 9056 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0087 1779 2922 4897 6266 7137 9026 | 0060 1874 3399 5136 6183 7863 9456 |
| 0370 1908 2969 5050 6284 7343 9035 | 0080 2012 3432 5221 6186 8158 9513 |
| 0487 1993 3034 5524 6329 7365 9139 | 0189 2100 3471 5237 6252 8196 9569 |
| 0563 2014 3043 5660 6386 7371 9268 | 0205 2163 3666 5268 6262 8330 9761 |
| 0575 2105 3215 5668 6428 7563 9316 | 0209 2196 3774 5287 6407 8396 9772 |
| 0920 2106 3340 5733 6444 7570 9381 | 0250 2484 3777 5349 6561 8543 9773 |
| 0974 2190 3352 5754 6454 8023 9510 | 0574 2492 4410 5360 6589 8624 9802 |
| 1114 2209 3537 5830 6457 8074 9671 | 0583 2543 4493 5423 6677 8666 9865 |
| 1141 2227 3701 6014 6484 8190 9843 | 0790 2621 4524 5459 6937 8668 9931 |
| 1201 2230 3842 6015 6505 8209 9945 | 0833 2739 4637 5487 6987 9028 9938 |
| 1207 2278 3892 6078 6520 8465 | 1160 2763 4710 5696 7381 9179 |
| 1239 2369 4268 6085 6769 8594 | 1185 2843 4719 5822 7444 9239 |
| 1292 2503 4298 6104 6783 8723 | 1262 2999 4862 5927 7546 9288 |
| 1658 2684 4468 6165 6968 8768 | 1283 3085 4957 6132 7665 9294 |
| 1707 2787 4672 6190 7087 8942 | 1580 3372 5095 6152 7745 9362 |

**THANGAM VAIRAM LUCK MONDAY**
**DrawDate on:03/07/23**

| | |
|---|---|
| DAY - THANGAM SERIES Dr No:194 | DAY - VAIRAM SERIES Dr No:53 |
| 1st Prize Rs.100000/- 486646 | 1st Prize Rs.50000/- 373562 |
| 2nd Prize Rs.7000/- 24786 | 2nd Prize Rs.7000/- 19362 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 03259 14753 19990 25369 49874 | 13205 17662 18469 37064 45965 |
| 59123 71188 82448 84759 89929 | 48033 52936 76246 93110 96852 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 1749 3392 3429 3786 3842 7368 7558 | 0834 1869 1954 2363 3058 5504 5831 |
| 7931 8964 9352 | 7056 7103 9615 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0197 2129 2799 3257 3323 6172 7812 | 0330 2360 4257 4630 5121 5522 5672 |
| 8032 8531 9956 | 6279 7097 8097 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0032 1652 2704 4641 6188 8007 9191 | 0253 1957 2867 5056 6481 7388 9431 |
| 0082 1709 2735 4727 6268 8017 9284 | 0401 1964 2968 5106 6496 7421 9485 |
| 0115 1725 2778 4919 6554 8110 9340 | 0457 1992 3009 5157 6501 7474 9665 |
| 0258 1781 2780 5131 6701 8129 9441 | 0803 1998 3337 5168 6555 7558 9714 |
| 0360 1949 2883 5240 6880 8134 9656 | 0821 2021 3648 5320 6573 7621 9727 |
| 0398 2029 3083 5293 7075 8179 9660 | 0842 2034 3677 5459 6719 7708 9734 |
| 0427 2076 3526 5394 7091 8220 9713 | 0892 2122 3702 5912 6728 8265 9844 |
| 0506 2173 3895 5437 7168 8267 9737 | 0981 2138 3956 5913 6892 8355 9942 |
| 0628 2279 3988 5464 7212 8362 9764 | 1186 2160 4028 5935 6962 8389 9960 |
| 0693 2292 4010 5556 7288 8433 9835 | 1238 2207 4224 5982 6983 8861 9968 |
| 0738 2437 4124 5747 7438 8636 | 1245 2257 4302 5991 7021 8876 |
| 1039 2438 4357 5845 7614 8711 | 1289 2300 4663 6033 7076 8906 |
| 1051 2484 4369 6020 7848 8716 | 1295 2465 4719 6058 7137 9006 |
| 1238 2615 4615 6087 7895 8902 | 1357 2528 4786 6197 7207 9167 |
| 1408 2618 4617 6117 7905 9116 | 1492 2546 4962 6446 7304 9322 |

**NALLANERAM MANI LUCK MONDAY**
**DrawDate on:03/07/23**

| | |
|---|---|
| DAY - NALLANERAM SERIES Dr No:194 | DAY - MANI SERIES Dr No:53 |
| 1st Prize Rs.50000/- 229476 | 1st Prize Rs.50000/- 581707 |
| 2nd Prize Rs.7000/- 12225 | 2nd Prize Rs.7000/- 17038 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 09837 18863 20306 36648 39747 | 00613 02216 03486 06334 06736 |
| 61310 65896 66925 72919 75473 | 39504 56740 57528 58763 72676 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0313 2564 3601 4473 5772 6177 6929 | 0082 0276 0843 1182 2187 2779 3637 |
| 7170 8466 9683 | 5709 6369 8805 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 2229 2293 2524 3194 3482 5792 6015 | 0149 2182 3448 3613 4745 5788 6153 |
| 6838 9008 9977 | 6270 8293 9551 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0110 2039 3049 4311 6103 7559 9120 | 0023 1212 2773 3542 5119 7302 9180 |
| 0143 2128 3120 4771 6168 7808 9351 | 0217 1286 3032 3567 5131 7334 9228 |
| 0217 2154 3138 4773 6508 7906 9478 | 0258 1393 3045 3597 5312 7695 9256 |
| 0331 2167 3326 4975 6686 8056 9554 | 0340 1424 3224 3601 5475 7712 9295 |
| 0799 2255 3357 5150 6765 8075 9607 | 0409 1582 3231 3863 5553 7886 9323 |
| 0949 2267 3430 5277 6785 8085 9610 | 0537 1656 3247 4065 5847 8070 9486 |
| 1015 2438 3481 5326 6790 8257 9684 | 0546 1747 3281 4073 5890 8231 9530 |
| 1043 2602 3513 5341 6806 8280 9706 | 0553 1868 3288 4119 6028 8294 9574 |
| 1119 2608 3618 5400 6827 8411 9943 | 0659 2060 3346 4376 6345 8329 9609 |
| 1736 2621 3738 5453 6835 8424 9994 | 0823 2226 3348 4426 6436 8577 9725 |
| 1778 2627 3775 5494 7016 8438 | 0851 2367 3354 4618 6763 8623 |
| 1842 2665 3856 5531 7028 8644 | 0928 2530 3399 4714 6893 8721 |
| 1854 2719 3926 5609 7051 8698 | 0964 2571 3417 4761 6897 8874 |
| 1887 2897 4061 5710 7124 8712 | 1003 2740 3469 5040 7177 8935 |
| 1957 3013 4189 5853 7251 8897 | 1198 2743 3498 5051 7182 9103 |

**KUMARAN VISHNU SUN MONDAY**
**DrawDate on:03/07/23**

| | |
|---|---|
| DAY - KUMARAN SERIES Dr No:194 | DAY - VISHNU SERIES Dr No:194 |
| 1st Prize Rs.50000/- 448207 | 1st Prize Rs.50000/- 246968 |
| 2nd Prize Rs.7000/- 32781 | 2nd Prize Rs.7000/- 35237 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 16293 24952 40533 48661 60858 | 04631 26719 31076 35795 39987 |
| 62039 66122 82045 85168 94087 | 41341 51190 60958 71991 97813 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 2248 3364 3457 3590 4427 6121 7104 | 0778 1178 1638 2915 2999 4580 4999 |
| 8466 8629 8652 | 5011 7402 8485 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0377 0764 1380 2631 3061 3255 3409 | 0008 0042 0945 1551 1559 2358 5209 |
| 4097 9059 9888 | 5926 6638 7906 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0030 1958 2865 4220 5906 7047 8255 | 0182 1865 3200 4181 5487 7191 8653 |
| 0092 1996 2894 4420 5916 7090 8432 | 0246 1893 3227 4218 5716 7659 8833 |
| 0416 2071 2919 4543 5924 7127 8484 | 0372 1947 3249 4456 5725 7770 8983 |
| 0526 2127 2989 4662 5934 7133 8685 | 0399 1985 3397 4460 5937 7844 9096 |
| 0685 2141 3023 4972 5942 7270 8772 | 0439 2063 3420 4499 6026 8050 9117 |
| 0717 2160 3118 5089 6189 7309 9015 | 0440 2208 3624 4635 6215 8054 9272 |
| 0731 2181 3234 5237 6283 7402 9489 | 0550 2215 3759 4728 6317 8137 9309 |
| 0739 2182 3338 5355 6433 7493 9577 | 0729 2265 3858 4908 6430 8222 9398 |
| 0878 2321 3473 5679 6483 7508 9818 | 1330 2370 3866 4951 6466 8288 9694 |
| 1040 2502 3495 5694 6542 7557 9909 | 1389 2488 3898 4992 6534 8293 9934 |
| 1041 2518 3812 5718 6638 7672 | 1641 2524 3951 5102 6562 8322 |
| 1196 2577 3945 5733 6715 7706 | 1649 2632 4072 5190 6877 8326 |
| 1325 2615 3949 5785 6790 7935 | 1707 2836 4114 5205 6895 8436 |
| 1847 2824 3978 5849 6963 8094 | 1806 2872 4118 5233 7025 8533 |
| 1948 2859 4078 5852 7023 8216 | 1837 2990 4126 5444 7042 8557 |

**SWARNALAXMI LION PEARL MONDAY**
**DrawDate on:03/07/23**

| | |
|---|---|
| DAY - SWARNALAXMI SERIES Dr No:194 | DAY - LION SERIES Dr No:53 |
| 1st Prize Rs.50000/- 258913 | 1st Prize Rs.50000/- 357316 |
| 2nd Prize Rs.7000/- 71814 | 2nd Prize Rs.7000/- 81697 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 14220 25312 25940 36718 47150 | 13262 13861 24779 35936 46394 |
| 58450 69725 71505 82733 93996 | 57638 68395 79823 81197 92878 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0682 0997 1364 1715 2064 3228 3783 | 0480 1054 2345 3846 5609 5612 7541 |
| 3846 4312 7258 | 7975 8049 9624 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0384 0726 0755 0805 1251 2797 3499 | 0098 0121 0969 4315 4379 5022 5880 |
| 7509 7707 8815 | 7202 7854 8045 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0208 1773 3368 4322 5934 7898 9052 | 0061 1477 2443 4170 5867 7402 8389 |
| 0264 2283 3389 4336 5945 8110 9268 | 0339 1577 2741 4183 5912 7498 8670 |
| 0357 2384 3395 4387 6071 8189 9309 | 0421 1696 2851 4286 6046 7545 8995 |
| 0374 2448 3618 4449 6093 8195 9480 | 0525 1732 3126 4420 6158 7547 9163 |
| 0453 2469 3625 4485 6115 8291 9498 | 0556 1832 3182 4519 6299 7585 9237 |
| 0498 2515 3638 4605 6128 8302 9667 | 0672 1879 3346 4531 6376 7669 9276 |
| 0550 2582 3680 4758 6553 8305 9755 | 1035 1914 3365 4621 6391 7787 9318 |
| 0569 2584 3689 5061 6592 8404 9877 | 1285 1999 3521 4739 6888 7791 9396 |
| 0750 2592 3698 5138 6656 8479 9929 | 1304 2034 3568 4812 6911 7997 9809 |
| 0904 2607 3754 5163 6753 8683 9938 | 1341 2042 3594 4899 7066 8009 9941 |
| 0943 2719 3830 5375 6847 8715 | 1388 2227 3630 4935 7106 8080 |
| 1462 3037 3876 5507 7017 8732 | 1425 2252 3705 5153 7120 8185 |
| 1524 3215 3967 5568 7198 8818 | 1440 2324 3766 5338 7265 8195 |
| 1536 3255 4061 5644 7611 8922 | 1445 2340 3833 5702 7267 8282 |
| 1638 3297 4263 5761 7808 9016 | 1446 2394 4128 5753 7363 8379 |

# కొత్త వందేభారత్

≫ దించారు.ఇప్పటికే వందేభారత్ ట్రైన్ ప్రారంభోత్సవ ఏర్పాట్లు సంబంధిత అధికారులు నిమగ్నమయ్యారు.అయితే ఈ రైలు పూర్తిస్థాయి రాకపోకలు ఈ నెల 8వ తేదీ నుంచి జరుగు తాయని అధికారులు తెలిపారు. ప్రాథమిక సమా చారాన్ని అనుసరించి విజయవాడ నుంచి గూడురు,కాట్పాడి మీదుగా చెన్నయి వెళ్ళి, తిరిగి అదే మార్గంలో వస్తుంది.అయితే ఈ ట్రైన్ రేణిగుం టపై ఆగుతుందా? లేదా అనే అంశంపై స్పష్టత రావాల్సివుంది.విజయవాడ–తిరుపతి మధ్య రాక పోకలు సాగించే రద్దీని దృష్టిలో ఉంచుకుని వందేభారత్‌ను రేణిగుంట మీదు నడపాలని రైల్వే శాఖ ఉన్నతాధికారులకు ప్రయాణికులు విజ్ఞప్తి చేసినట్లు సమాచారం. విజయవాడ నుంచి చెన్నయి నగరాల మధ్య ఏయే స్టేషన్లలో స్టాపేజీ ఉంటుంది. రాకపోకల షెడ్యూల్, టిక్కెట్ ధరలు తదితరాలు ఒకటి,రెండు రోజుల్లో రైల్వే అధికారులు ప్రకటించనున్నారు.

# తాడిపత్రి సిఐ ఆత్మహత్య

≫ పడినట్లు కూడా వాదనలు వినిపిస్తున్నాయి. ఆయన ఉరివేసుకున్న విషయం తెలిసిన కుటుంబ సభ్యులు మృతదేహాన్ని కిందికి దించి తెల్లవారు జామున 3 గంటలకు పోలీసులకు సమాచారమందించారు. విషయం తెలుసుకున్న డీఎస్పీ గంగయ్య హుటాహుటిన సీఐ ఇంటికి చేరుకొని సంఘటన జరిగిన తీరును కుటుంబ సభ్యులను అడిగితెలుసుకున్నారు. సమాచారమందుకున్న ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి, ఎస్పీ శ్రీనివాసరావు, వైకాపా రాష్ట్రకార్యదర్శి రమేష్‌రెడ్డి తదితరులు సీఐ మృతదేహాన్ని సందర్శించి, వివాదరహితుడిగా పేరొందిన మంచి అధికారిని కోల్పోయామని ఆవేదన వ్యక్తం చేశారు. సీఐ మృతదేహాన్ని శవపరీక్ష నిమిత్తం పోలీసులు ఆసుపత్రికి తరలించారు.

**విషాదం నింపిన సీఐ ఆత్మహత్య:** చిత్తూరు జిల్లాకు చెందిన సీఐ ఆనందరావు 1996 బ్యాచ్‌కు చెందిన ఎస్సైగా పోలీసు శాఖలో ప్రవేశించారు. ఎస్సీ సామాజికవర్గానికి చెందిన ఆయన తిరుపతి, పులివెందుల, వేముల ఎస్సైగా, రైల్వే కోడూరు సీఐగా విధులు నిర్వహించి మంచిపేరు తెచ్చుకున్నారు. 10 నెలల కిందట తాడిపత్రి పట్టణ సీఐగా బాధ్యతలు స్వీకరించిన ఆయన నంద్యాల రోడ్డులో నివాసం ఉంటున్నారు. కడప జిల్లాకు చెందిన ఏఆర్ ఎస్సై కూతురును ఆయన వివాహం చేసుకున్నారు. సీఐకి ఇద్దరు కూతుర్లు కాగా ఒకరు ఏవియేషన్, మరొకరు బీటెక్ విద్యను అభ్యసిస్తున్నారు. తమ తండ్రి బలవన్మరణానికి పని ఒత్తిడే కారణమని, గత మూడు నెలలుగా తాడిపత్రిలో విధులు నిర్వహించడం చాలా కష్టంగా ఉందని చెప్పేవారని పెద్దకూతురు భవ్య మీడియాతో పేర్కొనడం గమనార్హం.

**ఒత్తిళ్లు అవాస్తవం: ఎస్పీ శ్రీనివాసరావు:** తాడిపత్రి పట్టణ సీఐ ఆనందరావు మృతికి రాజకీయ, పనిఒత్తిళ్లు ఉన్నాయనడం అవాస్తవమని, కుటుంబ కలహాలు, ఆర్థిక సమస్యలే కారణమని తమ ప్రాథమిక విచారణలో తేలినట్లు ఎస్పీ శ్రీనివాసరావు మీడియాతో తెలిపారు. శవపరీక్ష అనంతరం ఆసుపత్రి ఆవరణంలోనే ఎస్పీ ఆధ్వర్యంలో పోలీసులు, పోలీసు అధికారులు మృతదేహం వద్ద గౌరవ వందనం సమర్పించి, పోలీసు లాంఛనాలతో ఘనంగా నివాళులు అర్పించారు. పూర్వ సీఐ, హిందూపురం ఎంపీ గోరంట్ల మాధవ్ హాజరై మాట్లాడుతూ పోలీసు శిక్షణ సమయంలో తాము ఒకే బ్యాచ్‌గా ఉన్నామని, సీఐ ఆనందరావు మృతి పోలీసు వ్యవస్థను తీవ్రంగా కలచివేసిందని ప్రగాఢ సంతాపం ప్రకటించారు. సీఐ తండ్రి కొడుకు మృతదేహంపై పడి 'నీవు నాకు వేయాల్సిన దండ..నేను నీకు వేయాల్సిన పరిస్థితి దాపురించిందని'కన్నీటి పర్యంతమయ్యారు.

**:రాజకీయ రంగు పులుముకున్న సిఐ ఆత్మహత్య:** పని ఒత్తిడి తాళలేక సీఐ ఆనందరావు ఆత్మహత్య చేసుకున్నాడనే వాదనలు వినపడిన నేపథ్యంలో అధికార, ప్రతిపక్ష నాయకుల విమర్శలు, ప్రతి విమర్శలతో ఈ విషయం పూర్తిగా రాజకీయ రంగు పులుముకుంది. సీఐ ఆత్మహత్య విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే జేసీ ప్రభాకర్‌రెడ్డి ఆసుపత్రికి చేరుకొని మీడియాతో మాట్లాడుతూ రాజకీయ ఒత్తిళ్లకు నేనే చావాల్సిందని, పాపం సీఐ ఆనందరావు బలయ్యాడని, తాడిపత్రిలో పోలీసులకు రాజకీయ ఒత్తిళ్ల ఎక్కువయ్యాయని విమర్శించారు. నేను చెప్పింది తప్పుకాదని, వైకాపా నాయకుడు ఫయాజ్‌బాషా ఒక కేసు విషయంలో డీఎస్పీ ఆఫీసుకు రెండు సార్లు వెళ్లి సీఐ, ఎస్సైలను పిలిపించుకుంది వాస్తవం కాదా అని ఆయన ఆరోపించారు.

**శవరాజకీయాలు మానుకోవాలి: ఎమ్మెల్యే పెద్దారెడ్డి:** తాడిపత్రి పట్టణ సీఐ ఆనందరావు మృతి చాలా బాధాకరమని, ఆయన మృతికి రాజకీయ ఒత్తిళ్లే కారణమని ఆరోపిస్తున్న మున్సిపల్ చైర్మన్ జేసీ ప్రభాకర్‌రెడ్డి చిల్లర రాజకీయాలు మానుకోవాలని ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి పేర్కొన్నారు. సామాజిక మాధ్యమాల్లో ఏదో ఒకటి మాట్లాడి ప్రజలను మభ్యపెట్టడమే జేసీ దినచర్య అని, సీఐ మృతిపై తాము కూడా విచారణ కోరుతున్నామన్నారు.మీలాగా అధికారులను బెదిరించే సంస్కృతి నాది కాదని, రాజకీయ మనుగడ కోసం ఇతరుల మృతిని అడ్డం పెట్టుకొని రాజకీయం చేయొద్దని ఎమ్మెల్యే హితవు పలికారు.



సిఐ ఆనందరావు మృతికి నివాళులర్పిస్తున్న పోలీసు అధికారులు

## వారం - వర్జ్యం

**4-7-2023 మంగళవారం**

**శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, ఉత్తరాయనం**
**ఆషాఢ మాసం, కృష్ణ పక్షం, కార్తి ఆరుద్ర**

పాడ్యమి మ.03-16; పూర్వాషాఢ ఉ.10-17
వర్జ్యం సా.05-47 ల 07-17
రా.కా. మ.3-00 ల 4-30 వ
యమగండం ఉ.9-00 ల 10-30 వ
దుర్ముహూర్తం ఉ.8-24 ల 9-12 వ
రా.10-48 - 11-36

## వార్తాఫలం

**మేషం:** ప్రభుత్వ సంబంధమైన పనులు పూర్తి. శ్రమ అధికం.

**వృషభం:** కుటుంబంలో మనస్పర్థలు. ప్రశాంతత కరువవుతుంది.

**మిథునం:** సామాన్య ధన లాభం. వృథా ప్రయాణాలు చేస్తారు.

**కర్కాటకం:** ఉద్యోగులకు బాగుంటుంది. వృత్తి రంగాల్లో వున్నవారికి లాభం.

**సింహం:** క్రయ-విక్రయాలు లాభదాయకం. వివాదాలకు దూరంగా వుంటే మంచిది.

**కన్య:** ఉద్యోగంలో ఒడుదుడుకులు ఉంటాయి. సామాన్య ధన లాభం.

**తుల:** బంధు, మిత్రులను కలుసుకుంటారు. శుభ వార్తలు వింటారు. చర్చలు వాయిదా.

**వృశ్చికం:** శుభ కార్యాల్లో పాల్గొంటారు. వృత్తి వ్యాపారులకు యథాతథం.

**ధనుస్సు:** వాహన యోగం. కుటుంబ సభ్యులతో సంతోషంగా గడుపుతారు.

**మకరం:** దూర ప్రాంత ప్రయాణ సూచనలున్నాయి. వ్యాపారులకు లాభం.

**కుంభం:** కీర్తి ప్రతిష్ఠలు లభిస్తాయి. క్రయ-విక్రయాలు ఆశాజనకం.

**మీనం:** ఖర్చులు అధికం. రుణాలు తీరుస్తారు. కుటుంబ సౌఖ్యం.

- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

# సహకార వ్యవస్థను మూసివేసేలా ప్రభుత్వ నిర్ణయాలు



## చిత్తూరు డెయిరీని 'అమూల్'కు కట్టబెట్టొద్దు

### ప్రజాసంపద పరులపాలు కాకుండా కాపాడండి

### సిఎస్ డాక్టర్ కెఎస్ జవహర్‌రెడ్డికి ఎపి టిడిపి అధ్యక్షుడు అచ్చెన్నాయుడు లేఖ

**అమరావతి, జులై3, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో దశాబ్దాలకాలం నుంచి ఉన్న సహకార వ్యవస్థను మూసివేసేలా ప్రభుత్వ నిర్ణయాలు ఉన్నాయని రాష్ట్ర తెదేపా అధ్యక్షుడు కె.అచ్చెన్నాయుడు పేర్కొన్నారు. ఈమేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ కె.ఎస్.జవహర్‌రెడ్డికి అచ్చెన్నాయుడు లేఖ ద్వారా తెలియజేశారు.. రాష్ట్రంలో వైకాపా అధికారంలోకి వచ్చిన తర్వాత సహకార డెయిరీలతోపాటు మూతబడిన చిత్తూరు డెయిరీని పునరుద్ధరిస్తామని హామీ ఇచ్చిన సిఎం జగన్ ఇపుడు మాట మార్చి రాష్ట్రంలోని సహకార వ్యవస్థను నిర్వీర్యం చేస్తున్నారని పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న సహకార డెయిరీలను బలహీనపర్చేలా గుజరాత్‌కు చెందిన అమూల్‌ను తీసుకువచాచరని, ఇపుడు చిత్తూరు డెయిరీ పునరుద్ధరణ పేరుతో అమూల్‌కు కట్టబెడుతుండటం దుర్మార్గమని అన్నారు. ప్రభుత్వ నిర్ణయాలతో పాడి రైతులకు ద్రోహం చేస్తున్నారని అన్నారు. ఇప్పటికే మౌలిక వసతులు, ఇతర సహకార డెయిరీల ఆస్తులు కలిపి రూ.6వేలకోట్ల ప్రజా సంపదనను అమూల్‌కు ప్రభుత్వం దోచిపెడుతోందని అన్నారు. చిత్తూరు డెయిరీని సిఎం జగన్‌రెడ్డి తమ కమీషన్లు, కేసుల మాఫీ కోసం అమూల్‌కు ఏడాదికి రూ.కోటి లీజుపై 99 ఏళ్లకు అప్పగించారన్నారు. చిత్తూరు డెయి రీకి చెందిన రూ.650 కోట్ల ఆస్తులు సైతం కట్టబెట్టారన్నారు. చిత్తూరు నగరంలో కలెక్టరేట్ సమీపాన ప్రధానరహదారిపై ఉన్న 33ఎకరాల స్థలంతోపాటు వి,కోట, మదనపల్లి, పీలేరు, శ్రీకాళహస్తి,, పిచ్చాటూరులో చిల్లింగ్ సెంటర్లను కూడ అప్పజెప్పారన్నారు. జర్మనీ, జపాన్ వంటి విదేశాల నుంచి తెప్పించిన సామగ్రి విలువ సుమారు రూ.30 కోట్లు పైనే ఉంటుందన్నారు. ఈ సంపదంతా సిఎం జగన్‌రెడ్డి అమూల్‌కు అప్పనంగా ఇసనఉతన్నారని అన్నారు. చివరకు చిత్తూరు డెయిర్ వ్యవస్థాపకుడి విగ్రహం సైతం కూలగొట్టటం ప్రభుత్వ టెర్రరిజానికి నిదర్శనం కాదా? అని ప్రశ్నించారు. సహకారరంగ డెయిరీలను సమర్థంగా నడిపే సత్తా ఇక్కడి వారికి లేదా అని ప్రశ్నించారు.. స్థానికండా ఉండే డెయిరీలను కాదని ఎక్కడ గుజరాత్‌కు చెందిన అమూల్‌ను తీసుకురావటంలో ఆంతర్యం ఏంటని అన్నారు. అమూల్ వల్ల ఇక్కడ ఉద్యోగాల కల్పన జరగదనే వాస్తవాన్ని ప్రభుత్వం గ్రహించాలన్నారు.. ఇక్కడి ఉద్యోగాలను, సంపదను పొరుగు ఉన్న అమూల్‌కు ధారాదత్తం చేస్తున్నారని అన్నారు. మన పొరుగున్న కర్ణాటక, తమిళానడు రాష్ట్రాలు అమూల్ మోసాన్ని గ్రహించి దూరం పెట్టాయన్నారు. సిఎం జగన్‌రెడ్డి గుజరాత్‌కు చెందిన అమూల్ డెయిరీకి బ్రాండ్ అంబాసిడర్‌గా వ్యవహరిస్తున్నారని అన్నారు. అమూల్ వల్ల ప్రజలకు కలిగిన లాభాలేమిటో ప్రభుత్వం సమాధానం చెప్పాలన్నారు. ఎన్నికలకు ముందు పాడిరైతులకు లీటర్ పాలకు రూ.4 బోనస్ ఇస్తామన్న హామీపై సిఎం మాటతపిన మడమతిప్పారన్నారు. బోనస్‌గా రైతులకు ఏడాదికి రూ.312 కోట్లు చొప్పున ఇప్పటి వరకు సుమారు రూ,1,250 కోట్లకు పైగా చెల్లించాల్సి ఉందని, ఈ నగదును రైతులకు ఎపుడు చెల్లిస్తారో సమాధానం చెప్పాలన్నారు. ఇప్పటికైనా ప్రజావిరుద్ధ చర్యలు మానుకుని అమూల్‌కు దాసోహమనటం మానుకోవాలని, చిత్తూరు డెయిరీని అమూల్‌కు ధారాదత్తం చేయకుండా ఇక్కడి సహకార డెయిరీలకు ప్రభుత్వం మద్దతుగా నిలవాలని అన్నారు.ఇక్కడి ప్రజాసంపద పరులపాలవకుండా కాపాడాలని విజ్ఞప్తి చేస్తూ సిఎస్‌కు లేఖ పంపారు.



## జీయంగార్ల చాతుర్మాస్యదీక్ష ఆరంభం

### పెదజీయర్‌కు మేల్‌ఛాట్‌వస్త్రం, చిన్నజీయర్‌కు నూలుఛాట్ వస్త్రం బహూకరణ

**తిరుమల,జులై 3ప్రభాతవార్తప్రతిని:** తిరుమలలో సాక్షాత్తు ఏడుకొండల వేంకటేశ్వరస్వామి నిత్యకైంకర్యాలు, సేవల్లో స్వయంగా పాల్గొని పర్యవేక్షించే జీయంగార్ల ఛాతుర్మాసదీక్ష సంకల్పం ఆరంభమైంది. సోమవారం ఉదయం తిరుమలలోని పెద్దజీయర్‌మఠంలో కలశస్థాపన,కలశపూజ, విశ్వక్సేనారాధన, మేదినిపూజ, మృత్సంగ్రహణంశాస్త్రోక్తంగా నిర్వహించారు. అనంతరం సేకరించిన పుట్టమన్నుకు ప్రత్యేక పూజలు నిర్వహించి చాతుర్మాస సంకల్పం స్వీకరించారు. ఆ తరువాత పెద్దజీయర్‌స్వామి తిరుమల బేడి ఆంజనేయస్వామి ఆలయం పక్కన ఉన్న పెద్ద జీయర్ మఠం వద్దనుండి చిన్నజీయర్‌స్వామి, శిష్యబృందంతో కలసి ఊరేగింపుగా వెంకన్నఆలయానికి చేరుకున్నారు. తిరుమల ఆలయ క్షేత్రసంప్రదాయాన్ని పాటిస్తూ స్వామివారిపుష్కరిణి,వరాహస్వామిని దర్శించుకున్నారు. అక్కడ నుండి మంగళ వాయిద్యాలతో ఆలయానికి చేరుకుని స్వామివారిని దర్శించుకుని ఆశీస్సులందుకున్నారు.గోవిందుని ఆలయమహాద్వారంవద్ద టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం,పేష్కార్ శ్రీహరి, విజిఒ బాలిరెడ్డి, అర్చకులు సంప్రదాయంగా స్వాగతంపలికారు.జీయర్లలో పెద్దజీయర్‌కు మేల్‌ఛాట్‌వస్త్రాన్ని,చిన్నజీయర్‌కునూలుఛాట్‌వస్త్రాన్నిబహుకరించారు. ఈ సంకల్పంతో చాతుర్మాసదీక్ష మొదలైంది.

## పంచాయతీరాజ్ కమిషనర్ కార్యాలయాన్ని ముట్టడించిన సర్పంచ్‌లు

### ఆందోళనకారులను అదుపులోకి తీసుకున్న పోలీసులు

**విజయవాడ,జులై3,ప్రభాతవార్తప్రతినిధి:**ఆంధ్రప్రదేశ్ సర్పంచులు తలపెట్టిన పంచాయతీరాజ్ కమిషనర్ కార్యాలయం ముట్టడి కార్యక్రమం ఉద్రిక్తతలకు దారి తీసింది.ఆర్థిక సంఘం నిధులను రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ కమీషనర్ కార్యాలయం ముట్టడికి రాష్ట్ర సర్పంచుల సంక్షేమ సంఘం పిలుపునిచ్చింది. గ్రామ పంచాయతీలకు నిధులు వెంటనే విడుదల చేయాలని,కుంటుపడిన గ్రామాల అభివృద్ధి చర్యలు తీసుకోవాలని కోరింది. ఈ విషయంలో ప్రభుత్వ వైఖరి పట్ల తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది.ఈ నేపథ్యంలో పంచాయతీరాజ్ కార్యాలయం వద్ద రోడ్డుపై బైఠాయించి సర్పంచుల ఆందోళన దిగారు. వారిని అక్కడ నుంచి వెళ్ళి పోవాలని పోలీసులు వారిని హెచ్చరించారు.అందుకు వారు నిరాకరిం చారు.దాంతో పోలీసులు వారిని అదుపులకి తీసుకున్నారు.వారిలో కొందరిని పోలీసు స్టేషన్‌కు తరలించారు. పోలీసుల వైఖరిపై సర్పంచులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసారు.హక్కుల కోసం ఉద్యమిస్తే అరెస్ట్ చేస్తారా?, రావాల్సిన బకాయిలు, నిధులు వెంటనే విడుదల చేయాలన్నారు.20మంది సర్పం చులు ఆత్మహత్య చేసుకున్నా ప్రభుత్వం స్పందిం చడం లేదని ఆవేదన వ్యక్తం చేసారు.నిధులు లేక గ్రామాల్లో రోడ్లు కుడా వేయలేని దుస్థితులు ఏర్పాడ్డాయన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వాడుకున్న నిధులు పంచాయతీ ఖాతాలో వేయాలని గ్రామ సర్పంచిలు డిమాండ్ చేసారు.అరెస్ట్ చేసిన సర్పంచిలను వ్యక్తిగత పూచీకత్తుపై పోలీసులు విడుదల చేసారు.

## టిడిపి అధికారంలోకి వస్తే మహిళలకు పెద్దపీట

### ప్రపంచాన్ని శాసించే శక్తి మహిళలకు ఉంది

### మహిళలతో ముఖాముఖిలో లోకేష్




మహిళలతో మాట్లాడుతున్న లోకేష్

**నెల్లూరు జులై 3, ప్రభాతవార్త-వైద్యం:** టీడీపీ అధికారంలోకి వస్తే మహిళలకు పెద్దపీట వేస్తామని టీడీపీ మాజీమంత్రి, టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పేర్కొన్నారు. యువగళం పాదయాత్రలో భాగంగా శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా కేంద్రంలోని అనిల్ గార్డెన్స్‌లో మహాశక్తి పేరుతో మహిళలతో లోకేష్ ముఖాముఖి నిర్వ హించారు. ప్రపంచాన్ని శాసించగలిగే శక్తి మహిళలకు ఉందని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ జగన్ సర్కార్‌లో మహిళలకు రక్షణ కరువైందని గంజాయి, మద్యం ఏరులై పారుతుండడంతో ఆకతాయిలకు అడ్డుఅదుపూ లేకుండాపోయిందని విమర్శించారు. మహిళల రక్షణకు ఏర్పాటు చేసిన నిర్భయ చట్టాన్ని కాదని, దిశ చట్టంతో కేసులు నమోదు చేస్తుండడంతో దోషులు బెయిల్‌పై బయట తిరుగుతున్నారన్నారు. దిశ చట్టానికి చట్టబద్ధతలేదని ఆపేరుతో మహిళలను మభ్యపెడుతున్నారని ఆరోపించారు. మహిళల వైపు కన్నెత్తి చూడాలంటే భయపడేలా చట్టాలను అమలు చేస్తామన్నారు. మహిళలను ఆర్థికంగా అభివృద్ధి సాధించేందుకు గత సీఎం చంద్రబాబు డ్వాక్రా గ్రూపుని స్థాపించారని తాము అధికారంలోకి వస్తే మహిళలు ఆర్థికంగా ఎదిగేందుకు అనేక సంక్షేమ పథకాలను తీసుకొస్తామన్నారు. మహిళల కోసం ప్రత్యేక యూనివర్శిటీ ఏర్పాటు చేసిన ఘనత టీడీపీదేనన్నారు. మహిళలకు ఏడాదికి మూడు సిలిండర్లు ఉచితంగా అందిచడంతోపాటు, విద్య కోసం ఎంతమంది ఉంటే అంతమంది పిల్లలకు రూ.45వేలు అందిస్తామన్నారు. అదే విధంగా అంగన్వాడీ నుండి పీజీ వరకు మహిళలను గౌరవించేలా పిల్లల్లో చైతన్య పరిచేలా అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తామన్నారు. 18 ఏళ్ళ నుంచి 59ఏళ్ళ వరకు ఉన్న మహిళలకు నెలకు రూ.1500 వంతున ఏడాదికి ఐదేళ్ళ కాలంలో రూ.90 వేలు, ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యాలను కల్పిస్తామన్నారు. గత ప్రభుత్వ హయాంలో 17 సంక్షేమ పథకాలను అమలు చేశామని, పసుపుకుంకుమ పేరుతో డ్వాక్రా మహిళలకు ఆర్థికసాయం చేసినట్లు తెలిపారు. డ్వాక్రా రుణమాఫీ, తల్లిబిడ్డ ఎక్స్‌ప్రెస్‌ను పెట్టింది చంద్రబాబునేనన్నారు. చంద్రబాబు అధికారంలో ఉన్నప్పుడు మహిళల పట్ల అసభ్యంగా ప్రవర్తించాలంటే వణికిపోయేవారన్నారు. వైసీపీ ప్రభుత్వం ఇంటిపన్ను, చెత్తపన్ను, విద్యుత్ పన్నులు భారీగా పెరిగాయని, నిత్యావరస ధరలు కూడా పెరగడంతో సామాన్యుడు బ్రతికే పరిస్థితి లేదన్నారు. గత ఎన్నికల్లో ఎంతమంది పిల్లలు ఉంటే అమ్మ ఒడి ఇస్తానని సంపూర్ణ మద్యపాన నిషేధం చేస్తామని, ఇచ్చిన హామీలను అమలు చేయలేదన్నారు. ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత నేరాలు పెరిగిపోయాయని పాత బీహార్ అయిపోయిందని విమర్శించారు. ఈ సందర్భంగా లోకేష్ ముఖాముఖి నిర్వహించారు. పలువురు మహిళలు సంధించిన ప్రశ్నలకు ఆయన సమాధానం చెప్పారు. టీడీపీ అధికారంలోకి వస్తే మహిళలకు ఎలాంటి చట్టాలను తీసుకొస్తారని సుమ ప్రశ్నించగా నిర్భయ చట్టాన్ని పటిష్టంగా అమలు చేస్తామని హామీ ఇచ్చారు. అంగన్వాడీ కార్యకర్తలు తమకు కనీస వేతనం చెల్లించాలని, ప్రభుత్వ సంక్షేమ పథకాలు వర్తింపచేయాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని వారు అడుగగా ఉద్యోగ భద్రతపై పెద్దలతో మాట్లాడి చర్యలు తీసుకుంటామన్నారు. దంత వైద్యాన్ని ఆరోగ్యశ్రీలో చేర్చాలని, ఫిజకల్ అన్ని పాఠశాలలో అమలు చేయాలని, ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కల్పించాలని, ఫీజురీఎంబర్స్‌మెంట్ మంజూరు చేయాలని, వైసీపీ దుర్మార్గులను నుంచి రక్షణ కల్పించాలని, అక్రమ కేసులు ఎత్తివేయాలని పలువురు మహిళలు లోకేష్ దృష్టికి తీసుకొచ్చారు. కావలికి చెందిన సునీత వైసీపీ నాయకులు తీసుకున్న అప్పు చెల్లించలేదని, చిల్లర దుకాణాన్ని ధ్వంసం చేయడంతోపాటు పోలీసులు తమకు న్యాయం చేయలేదని లోకేష్ తెలిపింది. స్పందించిన లోకేష్ టీడీపీ అధికారంలోకి రాగానే నిందితులపై చర్యలు తీసుకుంటామని భరోసా ఇచ్చారు.

**మహాశక్తికి విశేష స్పందన:** అనిల్ గార్డెన్స్‌లో లోకేష్ యువగళం సందర్భంగా నిర్వహించిన మహాశక్తితో లోకేష్ కార్యక్రమానికి విశేష స్పందన లభించింది. నెల్లూరు నగరం, రూరల్ నియోజకవర్గాల నుండి మహిళలు పెద్దఎత్తున హాజరైయ్యారు. లోకేష్‌తో సెల్ఫీలు దిగేందుకు మహిళలు పోటీపడ్డారు. ఈ కార్యక్రమాన్ని నూరిపర్వీన్ సమన్వయం చేశారు. కార్యక్రమం విజయవంతం అయ్యేందుకు రాష్ట్ర అధ్యక్షురాలు వంగలపూడి.అనిత, మాజీ కేంద్రమంత్రి పనబాక లక్ష్మి, ముప్పాళ్ళ విజేతరెడ్డి, పనబాక భూలక్ష్మి, తాళ్ళపాక అనూరాధ, కప్పిర రేవతి భారీ ఎత్తున మహిళలు పాల్గొన్నారు.

## స్వచ్ఛతిరుమలకు ఆర్టీసి సహకారం

### కొండ బస్సుల్లో స్టీల్ చెత్తబుట్టలు



**తిరుమల,జులై 3ప్రభాతవార్తప్రతినిధి:** శేషాచలంకొండల్లోని తిరుమలను ప్రపంచంలోనే అత్యంత సుందర స్వచ్ఛతిరుమలగా ప్రకటించిన నేపథ్యంలో పర్యావరణ పరిరక్షణతోబాటు సంపూర్ణ ప్లాస్టిక్ నిషేధం కూడాఅమలుచేస్తున్నారు. ఇంకో సుందర తిరుమల శుద్ధతిరుమలలో భాగంగా ప్లాస్టిక్ రహిత ఆధ్యాత్మిక కేంద్రంగా తిరుమలను తీర్చిదిద్దేప్రక్రియలో స్వయంగా టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి, జెఇఒలు సదాభార్గవి, వీరబ్రహ్మం, తిరుపతి జిల్లా యంత్రాంగం కూడా వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. తొలిసారిగా మేనెల 13వతేదీ తిరుమల ఘాట్ రోడ్లు, నడకమార్గాల్లో పక్కన పడేసిన నిరుపయోగంగా పడివున్న ప్లాస్టిక్ సంచులు, ప్లాస్టిక్ సీసాలు సంబంధిత వస్తువుల చెత్త సేకరించారు. కుళ్ళిన ,పేరుకుపోయిన ప్లాస్టిక్ సీసాలు నాన్ డీ గ్రేడబుల్ ప్లాస్టిక్ సంచులు తదితర చెత్తను వేరుచేసి తరలించారు.రెండు ఘాట్‌రోడ్లు, రెండు నడకమార్గాల్లో ప్లాస్టిక్ వ్యర్థాలను శుభ్రం చేయడంతో స్వచ్ఛతిరుమలకు తొలిఅడుగుపడింది. ఇదే సమయంలో తిరుమలకు భక్తులు ఎవరూ ప్లాస్టిక్ ఉత్పత్తులను తీసుకురావద్దని ఇఒ ధర్మారెడ్డి ప్రత్యేకంగా విజ్ఞప్తి చేశారు.ఇదే సమయంలో తిరుపతి పరిసరాల నుంచేగాక దేశం నలుమూలల నుంచి ఆర్టీసి బస్సుల్లో తిరుమలకు చేరుకునే ప్రయాణీకులు కొండకు నడిచే బస్సుల్లో ప్లాస్టిక్ సంచుల్లో తినుబండారాలు,ఇతరత్రా ఆహారపదార్థాలు స్వీకరించి బస్సుల్లో పడేస్తున్నారు. ఇవన్నీ కూడా ఘాట్‌రోడ్లలో ఎక్కడబడితే అక్కడ పడిపేరుకుపోతాయి. దీన్ని గుర్తించిన టిటిడి అధికారులు ఆర్టీసి బస్సుల్లోనూ చెత్త సేకరణ చేయాలని,స్వచ్ఛందంగా ప్రయాణీకులు చెత్తను సీట్లవద్ద, సీట్ల క్రింద ,ఘాట్‌రోడ్లపై పడేయకుండా బస్సుల్లోనే ప్రవేశ తలుపులకు లోపలభాగంలో స్టీల్‌చెత్తబుట్టలను ఏర్పాటు చేశారు. చెత్తాచెదారం, వినియోగించి పడేసిన ప్లాస్టిక్ కవర్లను కూడా ఈ చెత్తబుట్టల్లో వేసేలా డ్రైవర్,కండక్టర్ ప్రయాణీకులకు సూచిస్తు న్నారు.తిరుమల-తిరుపతి మధ్య ప్రతిరోజూ 400వరకు ఆర్టీసి బస్సులు, మరో 60వరకు విద్యుత్‌తో నడిచే బస్సులు తిరుగుతున్నాయి. వీటిల్లో ఇప్పటికే తిరు మల, తిరుపతి,అలిపిరి డిపో ఆర్టీసి బస్సుల్లో దాదాపు స్టీల్ చెత్తబుట్టలు ఏర్పాటు చేశారు. రోజువారీగా బుట్టల్లో చెత్తను తిరుపతిలో డంపింగ్ యార్డు వద్ద సేకరించుకునేలా చూస్తున్నారు. మొత్తంమీద ఆర్టీసి బస్సుల్లోనూ చెత్త,ప్లాస్టిక్ సంచుల సేకరణ మొదలవడంతో ఘాట్‌రోడ్లపై, తిరుమలకొండపై ఈ చెత్త క్రిందపడకుండా చూసే అవకాశం కలిగింది.



## కన్నులపండువగా గురుపౌర్ణమి గరుడసేవ

**తిరుమల,జులై 3ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వర స్వామి ఉత్సవమూర్తి మలయప్పస్వామి తిరుమలలో సోమవారం రాత్రి తనకెంతో ఇష్టమైన గరుడ్మంతుని వాహనంగా చేసుకుని సాయం సంధ్యవేళ గురుపౌర్ణమిన ఊరేగారు. శ్రీవేంకటేశ్వరస్వామి మహామహిమాన్వితమైన దేవుడు. సోమవారం రాత్రి భక్తుల గోవిందనామస్మరణల మధ్య గరుడవాహనం సాగింది. రాత్రి 7గంటలకు వాహనమండపంవద్ద గరుడవాహనాన్ని అధిరోహింపజేసిన అర్చకులు వేదఘోష్టితో కర్పూరహారతులిచ్చారు.పౌరాణిక నేపథ్యంలో 108 వైష్ణవదివ్యదేశాల్లో గరుడసేవ అత్యంత ప్రాముఖ్యతను సంతరించుకుంది. గరుడవాహనంద్వారా స్వామివారు దాసానుదాస ప్రపత్తికి తానుదాసుడని తెలియజేశారు. జ్ఞానవైరాగ్య ప్రాప్తికోరే మానవులు జ్ఞానవైరాగ్య రూపాలైన రెక్కలతో విహరించే భగవదధిష్టుతుడైన గరుడుని దర్శిస్తే సర్వపాపాలు తొలగుతాయని భక్తకోటికి తెలియజేశాడు. మెల్లగా మాఢవీధుల్లో వేచివున్న భక్తజనానికి స్వామివారు నేనున్నానంటూ అభయమిచ్చాడు. గరుడ వాహనసేవలో పెద్దజీయర్‌స్వామి, చిన్నజీయర్‌స్వామి. ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథమ్, పేష్కార్ శ్రీహరి, అర్చకులు పాల్గొన్నారు.

## విజయవాడ దుర్గమ్మకు శివయ్య సారె

**శ్రీకాళహస్తి,జులై 3 ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం దేవాదాయశాఖచే ఉత్సవాలకు సమన్వయం చేయటానికి రాష్ట్రంలోని ఒక ఆలయం ప్రాధాన్యత మరో ఆలయానికి తెలిసే విధంగా ఉత్సవాల సందర్భంగా సారె' అందించే సత్సంప్రదాయాన్ని ప్రవేశ పెట్టింది. ఈ నేపథ్యంలో విజయవాడ దుర్గామల్లేశ్వర స్వామి ఆలయంలో జరుగుతున్న' శాకాంబరి ఉత్సవాలకు' రాష్ట్రంలోని ప్రధాన దేవాలయాల నుంచి సారె అందించేందుకు ఆదేశించింది. ఈనేపథ్యంలో సోమవారం తిరుపతి జిల్లా శ్రీకాళహస్తీశ్వరాలయం నుంచి సారెను ఆలయ ధర్మకర్తల మండలి ఛైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు సారథ్యంలో సమర్పించారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈ కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు వివరించారు. సంప్రదాయ బద్ధంగా సారెను శ్రీకాళహస్తీశ్వరాలయ ధర్మకర్తల మండలి ఛైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు, ఆలయ ఇఒ కెవి సాగర్‌బాబు, డిప్యూటీ ఇఒ వెంకటసుబ్బయ్య, సూపరింటెండెంట్ నాగభూషణం యాదవ్,వేద పండితులు రామకృష్ణ, కృష్ణమూర్తి, రాకీ, ధర్మకర్తల మండలి సభ్యులు కొండూరు సునీత, రమాప్రభ, ప్రముఖులు నరసింహారాజు(నంద) భాస్కర్ ముదిరాజ్, సుబ్బారావులు సారె తీసుకెళ్ళగా వారికి ఆలయ మర్యాదలతో దుర్గమ్మ ఆలయ ఛైర్మెన్ కె. రాంబాబు,ఇఒ రమాప్రభ స్వాగతం పలికారు. వేదపండితుల వేద మంత్రాల సాక్షిగా' సారెను' అమ్మవారికి అందించారు. ఇఒ బ్రమరాంబ వారికి ఆలయ మర్యాదలతో ఆశీర్వదాలు అందించి తీర్థ ప్రసాదాలు అందించారు.



## ఈ యేడాది అధికమాసం!

### ఏడుకొండలదేవుడికి రెండు బ్రహ్మోత్సవాలు


### సెప్టెంబర్ 17నుండి సాలకట్ల వార్షిక బ్రహ్మోత్సవాలు

### అక్టోబర్ 14నుండి నవరాత్రి బ్రహ్మోత్సవాలు



**తిరుమల,జులై 3ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల శ్రీవేంకటేశ్వర స్వామికి అత్యంత వైభవంగా జరిగే సాంవత్సరిక ఉత్సవాల్లో ప్రత్యేకంగా తొమ్మిదిరోజులుపాటు ఉద యం, రాత్రి వాహనసేవలతో అంగరం గవైభవంగా జరిగే "బ్రహ్మోత్సవాలు" ప్రధానం. కరోనా వైరస్ పూర్తిగా నిర్వీ ర్యం అయిన తరువాత ఈ ఏడాది అధికమాసం రావడంతో రెండుసార్లు బ్రహ్మోత్సవాలు తిరుమల తిరుపతి దేవ స్థానం నిర్వహించనుంది. సాధారణంగా సెప్టెంబర్ మాసంలో జరిగే సాలకట్ల వార్షిక బ్రహ్మోత్స వాలు, అక్టోబర్‌లో జరిగే నవరాత్రి బ్రహ్మోత్సవాలు రెండు వారాల తేడాతో జరిపించేలా ముహూర్తం ఖరారు చేస్తారు. భారతదేశంలోనే మరే ఆలయం లోనూ జరగని విధంగా ప్రపంచ ప్రసిద్ధ పుణ్యక్షేత్రం తిరుమలేశుని ఆలయంలో అంగ రంగవైభవంగా జరిగే 'బ్రహ్మోత్సవాలు'కు దేశవిదేశాల నుండి లక్షలాది మంది భక్తులు నలుమూలల నుంచి తండోపతండాలుగా తరలివస్తారు. ఇష్టదైవమ్ వాహనసేవలను వీక్షించి పునీతులవుతారు. తొమ్మిదిరోజులు రోజుకు రెండు వాహనాలపై ఎంతో ముగ్ధమనోహరంగా, సర్వాలంకారభూషితుడై శ్రీవేంకటేశ్వరుని ఉత్సవమూర్తులు శ్రీదేవిభూదేవిసమేత శ్రీమలయప్పస్వామివారు ఒక్కో వాహనంపై ఒక్కో విశిష్టతతో ఊరేగి భక్తులను కటాక్షించడం ప్రత్యేకత. శ్రీవారి భక్తులకు ఈ ఏడాది అధికమాసం కావడంతో రెండుదఫాలు ఉత్సవాలు జరగనున్నాయి. ఈ ఏడాది సెప్టెంబర్ 17వతేదీ నుంచి 26వరకు ,తిరిగి అక్టోబర్ 14నుండి 23వతేదీ వరకు కన్నులపండువగా బ్రహ్మాండనాయకుడి బ్రహ్మోత్సవాలకు తేదీలు ఖరారుచేశారు. బ్రహ్మోత్సవాలు జరిగే తొమ్మిదిరోజులు శ్రీవేంకటేశ్వరస్వామి ఎంతో ఆనందంతో, ప్రసన్నంగా వుంటారని, తనను సేవించ వచ్చిన భక్తులను చిరుదరహాసంతో కటాక్షిస్తారని అర్చకస్వాముల వాక్కు. వాహనసేవల్లో పాల్గొన్న భక్తులకు స్వామివారు కోరిన వరాలను ప్రసాదిస్తారనేది ఐతిహ్యం.ఉదయం పూట వాహనసేవలు 8గంటలకే మొదలవుతాయి. రాత్రి వేళ వాహనసేవలు 7గంటలకు ఆరంభవుతాయి. వార్షిక బ్రహ్మోత్సవాలకు సెప్టెంబర్ 17వతేదీ ఆదివారం సాయంత్రం అంకురార్పణం, 18నసాయంత్రం ధ్వజారోహ ణంతో బ్రహ్మోత్సవ ఘట్టానికి శ్రీకారంపడుతుంది. నవరాత్రి బ్రహ్మోత్సవాల్లో ధ్వజారోహణం, ధ్వజా వరోహణం ఉండవు. బ్రహ్మోత్సవాల సమయంలో ప్రత్యేక దర్శనాలు వృద్ధులు, దివ్యాంగులు,చంటిపిల్లల తల్లిదండ్రులకు దర్శనాలు రద్దుచేస్తారు.సామాన్యభక్తులకు ఎక్కువగా దర్శన సమయం కల్పించేందుకు ఆ తొమ్మిదిరోజులు బ్రేక్ దర్శనాలు ఉండవు. టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి సారథ్యంలో దేవదేవుని బ్రహ్మోత్సవాలు జరగనున్నాయి.

# లింగమనేని గెస్ట్‌హౌస్‌పై వైఎస్సార్సీ విషప్రచారం



### నాడు వైఎస్‌కు సక్రమం అన్పిస్తే.. ఇపుడు జగన్‌కు అక్రమమా?

### కోర్టు తీర్పులను వక్రీకరిస్తూ వక్రభాష్యం

### అమరావతిలో క్విడ్‌ప్రోకో ఎక్కడ జరిగిందో? సమాధానం చెప్పాలి

### టిడిపి పొలిట్ బ్యూరో సభ్యుడు బొండా ఉమా

**అమరావతి, జులై 3, ప్రభాతవార్త ప్రతినిధి:** రాజకీయ వేధింపులు, కక్ష సాధింపులతో తమకు గిట్టనివారిపై విషప్రచారమే పరమావధిగా జగన్ రెడ్డి ప్రభుత్వం వ్యవహరిస్తోందని తెదేపా పొలిట్ బ్యూరో సభ్యుడు బొండా ఉమామహేశ్వరరావు ఆగ్రహం వ్యక్తం చేశారు..సిఎం జగన్ అవినీతి నీలిమీడియా, కోర్టు తీర్పులను వక్రీకరిస్తూ న్యాయవాదుల తీర్పులకు వక్రభాష్యాలు చెబుతోందని విమర్శించారు. సోమవారం మంగళగిరిలోని తెదేపా జాతీయ కార్యాలయంలోఆయన మీడియాతో మాట్లాడారు. అమరావతిలో ఏం క్విడ్ ప్రోకో జరిగిందో? ఎలా జరిగిందో? ఇన్నర్ రింగ్‌రోడ్డు ఎక్కడుందో ఆ నీలి మీడియా సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.. కాగితాలకే పరిమితమైన ఇన్నర్ రింగ్‌రోడ్డుకోసం చంద్రబాబు క్విడ్‌ప్రోకోకి పాల్పడ్డారని చెప్పటం నిజంగా సిగ్గుమాలిన తనమే అని అన్నారు.. కరకట్ట పక్కనున్న లింగమనేని గెస్ట్‌హౌస్‌పై ఎసిబి కోర్టు ఇచ్చిన ఉత్తర్వులు ఒకలా ఉంటే, ఆ నీలి మీడియా వాటిని తనకునచ్చినట్టు మార్పుచేసుకని, తెదేపా అధినేతపై బురద జల్లడానికి పాకులాడుతోందని అన్నారు. న్యాయస్థానమిచ్చిన తీర్పు ఈ కథనాలు రాసే నీలిమీడియాకు అర్థం కాలేదా? అని అన్నారు.

ఎసిబి కోర్డు చాలా స్పష్టంగా ఈ ఆస్తిపై (లింగమనేని గెస్ట్‌హౌస్) తదుపరి లావాదేవీలు, క్రయవిక్రయాలు జరపడం కానీ, ఎక్కడా తనఖా పెట్టడంగానీ, కోర్టు అనుమతి లేకుండా చేయవద్దు..' అని చెప్పిం దన్నారు. న్యాయం స్థానం అలా చెబితే ఈ నీలిమీడియా మాత్రం నేరాలు, ఘోరాలు జరిగిపోయినుట్ట అభూతకల్పనలు, అసత్యాలతో దుష్ప్రచారానికి తెరలేపిందన్నారు. ప్రజలను నమ్మించటానికి విషప్రచారం చేయటం, తాను అనుకున్నది జరిగాక తేలుకుట్టిన దొంగలా సైలెంట్‌గా అయిపోవటం జగన్‌రెడ్డి మొదట్నుంటీ అలవాలటే అన్నారు. నాడు తండ్రి వైఎస్ సక్రమ కట్టం అని నిర్ధారించిన నిర్మాణాన్ని ఇపుడు కొడుకు అక్రమ కట్టడం అనటం పైశాచికత్వం కాక మరేంటని అన్నారు. జగన్ చేసిన దుష్ప్రచారంలో ప్రధానంగా రాజధానిలో ఇన్‌సైడర్ జరిగిందనటం, ఆయన ప్రభుత్వం అతని నీలిమీడియా వైకాపా అధికారంలోకి రాకముందు చేసిన విషప్రచారాన్నే ఇపుడు చేస్తున్నారుగానీ, వాస్తవాలు ఏంటో నిగ్గుతేల్చలేదన్నారు.. అధికారరం చేపట్టి నాలుగేళ్ల అవు తున్నా. అదే ప్రచారమా? అని అన్నారు. ప్రభుత్వాన్ని నడుపుతూ రాజధానిలో ఇన్‌సైడర్ ట్రేడింగ్ ఏం జరిగిందో అనే విషయంపై ఎందుకు నిజానిజాలు నిగ్గుతేల్చి దోషులను శిక్షించలేకపోయారో జగన్‌రెడ్డి సమాధానం చెప్పాలన్నారు.. అటాచ్ చేయటం అంటే అసలు జగన్ అవినీతి అక్రమాస్తుల్లో జరిగిన అటాచ్ గురించే మాట్లాడాల్సి ఉంటుందన్నారు. ఆయన నీలిమీడియా, ఛానల్ ఎపుడో అటాచ్ అయ్యాయని అన్నారు.

లింగమనేని గెస్ట్‌హౌస్‌ను అటాచ్ చేస్తే చంద్రబాబు వచ్చిన నష్టమేమీలేదని, 2015లో జీఒ నెం 3739 ద్వారా నాటి ప్రభుత్వం ఆ గెస్ట్‌హౌస్‌ను అప్పటి సిఎం అధికారిక నివాసంగా ప్రకటించిందన్నారు. దానిపై 10.3.2020న అక్రమ కట్టడం అని జగన్ నిగ్గుతేల్చారని, జగన్ అక్రమ కట్టడం అంటున్న లింగమనేని గెస్ట్ హౌస్ నిర్మాణానికి అనుమతిచ్చింది దివంగత రాజశేఖ రరెడ్డి అని, 2005లో నాటి ఉడా విభాగం లింగమనేని గెస్ట్‌హౌస్ నిర్మాణానికి అనుమతిచ్చిందన్నారు. అంతేకాదు అక్కడి సమీపంలో ఆశ్రమాలు, ప్రకృతి వైద్యశిబిరాలు, మఠాలు, ఇస్కాన్ మందిరాలు ఉన్నాయని, చంద్రబాబు నివాసం ఉండే గెస్ట్‌హౌస్ అక్రమ కట్టడమైతే, దాంతోపాటు ఉన్నవన్నీ కూడ అక్రమకట్టడాలేగా అని చెబుతూ, మరి వాటికెందుకు జగన్ ప్రభుత్వం నోటీసులు ఇవ్వలేదని ప్రశ్నించారు. ప్రజల ఆస్తి అయిన ప్రజావేదికను కూల్చి వేసినపుడు జగన్‌రెడ్డి సైకోయిజం ప్రజలకు అర్థమైందన్నారు. జగన్ కక్ష సాధింపులు, వేధింపులు సహా ఆయన చేసే ప్రతిపనికి భవిష్యత్‌లో తీవ్రమైన ప్రతిచర్యలు ఉంటాయని బొండా హెచ్చరించారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
వ్యవసాయ మార్కెటింగ్ శాఖ
ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండరు నోటీసు
నెం. 04/2023-24/EE(AM)VJA/AE/Eluru Dist., తేది: 30.06.2023
రిజిష్టర్డ్ కాంట్రాక్టర్ల నుండి ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు (వ్య.మా) విజయవాడ వారిచే పశ్చిమ గోదావరి జిల్లాలో 3 పనులకు ఆన్‌లైన్ టెండర్లు కోరడమైనది. 3 పనుల విలువ : రూ.21.34 లక్షలు. పూర్తి వివరాలను www.eprocurement.gov.in లో 03.07.2023, 1గం. నుండి చూడవచ్చును. ఫోన్: 0866-2974950, 9182361369.
సం/-. కార్యనిర్వాహక ఇంజనీరు, వ్యవసాయ మార్కెటింగ్, విజయవాడ.
DIPR.No. 10021/CL/Advt/1/1/2022-23 తేదీ: 03.07.2023

ప్రముఖ రాజకీయపక్షాలు ఫలితాలకుగాక, విధానాలకు ప్రాధాన్యమిస్తాయి. వ్యక్తులకు గాక, భావాలకు విలువనిస్తాయి.


- డి. టోక్విల్లి

# చుక్కల్లో కూరగాయల ధరలు!

చేయబోయే పనిని గూర్చి తెలుసుకోవడం వివేకం. ఎలాచేయాలో అధ్యయనం చేయడం నైపుణ్యం, సంపూర్ణంగా అమలు చేయడం సామర్థ్యం అంటారు. కొన్ని సందర్భాల్లో పాలకులకు ముందుచూపు లేకపోవడంతో ప్రజలకు ఇబ్బందులు తప్పడం లేదు. ప్రస్తుతం నిత్యావసర వస్తువులతోపాటు ఊహించని విధంగా పెరిగిన, పెరిగిపోతున్న కూరగాయల ధరలు సామాన్యుల జీవితాలను అతలాకుతలం చేస్తున్నాయి. గతంలో ఎన్నడూలేని విధంగా టమోటా ధరలు ఆకాశాన్నంటాయి. కిలో వంద రూపాయల నుండి రూ.160వరకు పెరిగిపోయాయి. వర్షాలు పడడం మరింత ఆలస్యం అయితే రెండువందల రూపాయల వరకు వెళ్లినా ఆశ్చర్యపడాల్సిన పనిలేదని వ్యాపారవర్గాలు అంచనా వేస్తున్నాయి. అయితే ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కొంత చొరవచూపి రైతుబజార్ల ద్వారా కిలో యాభైరూపాయలకు అందిస్తున్నది. ఒక్కరికి ఒకే కిలో అంటూరేషనింగ్ పెట్టారు. ఇంటిల్లిపాదీ కొన్ని చోట్ల క్యూలు కట్టి కిలోచొప్పున తీసుకుంటున్నారు. బహుశా టమోట చరిత్రలో ఇలాంటిపరిస్థితుల్లో గతంలో లేవనే చెప్పొచ్చు. మొన్నటివరకు కిలోపది, ఇరవై రూపాయల వరకే అన్న టమోట ఒక్కసారిగా ఎందుకు ఈ స్థాయికి పెరిగిపోయిందో చెప్పలేకపోతున్నారు. అంతకు ముందు కొనేవారు లేక కోసిన కూళ్లు కూడా రాక ఎన్నో క్వింటాళ్లు రోడ్లమీద పారబోసిన రైతులెందరో ఉన్నారు. పాలకులకు ముందస్తు వ్యూహంలేకపోవడం, డిమాండ్‌ను దృష్టిలో పెట్టుకొని రైతులకు సలహాలు ఇవ్వలేకపోవడం వల్ల ఇలాంటి పరిస్థితులు వస్తున్నాయనే విమర్శలను కొట్టివేయలేం. అదే సమయంలో కొందరు దళారులు ఇలాంటి పరిస్థితులను ముందుగానే ఊహించి దీన్ని సొమ్ము చేసుకునేందుకు పావులు కదుపుతున్నారు. గతంలో ఉల్లిగడ్డ విషయంలో కూడా ఇదే జరిగింది. దేశవ్యాప్తంగా కూరగాయల సాగు రానురాను తగ్గిపోతున్నది. కూరగాయల రైతులకు ప్రభుత్వం ఇస్తున్న ప్రోత్సాహకాలు కూడా తగ్గాయనే చెప్పొచ్చు. సామాన్యులకు నిత్యం అవసరమయ్యే కూరగాయలను సరసమైన ధరలకు అందుబాటులో ఉంచడం పాలకుల కనీసకర్తవ్యం. రైతులకు ఆమేరకు చేయూతను అందించి ప్రోత్సహిస్తేనే అది సాధ్యమవుతుం ది. గత రెండుమూడు దశాబ్దాలుగా ఆ బాధ్యతను పాలకులు విస్మరించారనే చెప్పొచ్చు. భారత్‌లో దాదాపు డెబ్భైలక్షల హెక్టార్ల విస్తీర్ణంలో సుమారుపది కోట్ల టన్నుల కూరగాయలు ఉత్పత్తి అవుతున్నాయని అంచనా.కానీ పెరుగుతున్న జనాభా అవసరాలకు అనుగుణంగా కావలసిన ఉత్పత్తి జరగడంలేదు. ప్రస్తుత అవసరాల్లో అరవై శాతం మాత్రమే తీరుతుందని అంచనా. ఇదే పరిస్థితి కొనసాగితే రాబోయే రెండు దశాబ్దాల్లో పెరగబోతున్న జనాభాకు కూరగాయల లోటు తీవ్రంగా ఉండబోతున్నది.

వాస్తవంగా చూస్తే ప్రపంచంలో కూరగాయల ఉత్పత్తిలో చైనా తర్వాత రెండోస్థానం భారత్‌దే.కానీ మన ఉత్పాదకత ప్రపంచ సగటుతోకానీ చైనాతో గానీ పోల్చితే చాలా తక్కువనే చెప్పొచ్చు. కాలం చెల్లిన నాసిరకం విత్తనాలతో మనరైతులు సాగుచేస్తూ నష్టపోతుంటే అధునాతన సాంకేతిక పరిజ్ఞానంతో నూతనవంగడాలతో చైనా లాంటిదేశాలు తమ ఉత్పాదకతను యేడాదియేడాదికి పెంచుకుంటూ ముందుకు వెళ్లుతున్నాయి. ఇక దేశంలో 175రకాల కూరగాయలు పండిస్తున్నా టమోట,క్యాబేజీ,కాలిఫ్లవర్, వంగ, ఉత్పత్తులే అధిక శాతం ఉన్నాయి. తెలుగు రాష్ట్రాల్లో కూడా కూరగాయల సాగు గణనీయంగా తగ్గిపోతున్నది. ఫలితంగా బీదాబిక్కే కాదు సామాన్యులు, మధ్యతరగతి వారు అందుకోలేనంతగా పెరిగిపోతున్నాయి. ఉన్నడబ్బును ఎలా ఖర్చుపెట్టాలో తోచనివారికి నల్లధనస్వాములకు ఏవస్తువు ధరఎంత పెరిగినా చీకూచింత ఉండకపోవచ్చు. కూలినాలి చేసుకునే వారు, రెక్కాడితే డొక్కాడని వారు, నెలజీతం మీద ఆధారపడి జీవనం సాగించే మధ్యతరగతి పరిమితి ఆదాయవర్గాలదే సమస్య అంతా. కూరగాయల సాగు పెంచడం ఒక్కటేదీనికి పరిష్కారమనేది అందరికి తెలిసిందే. సహజంగా కూరగాయల సాగు నగరాలకు, పట్టణాలకు సమీపంలోఉన్న గ్రామాల్లో చేసేవారు. ఇప్పుడు పరిస్థితి మారింది. నగరాలపట్టణాల పరిసరప్రాంతాల భూముల్లో ఎనభైశాతంపైగా ప్లాట్లుగా మారిపోయాయి. దీనికితోడు గిట్టుబాటుకూడా కాకపోడంతో కూరగాయల సాగుకు రైతులు విముఖత చూపుతున్నారు. పంట ఏకకాలంలో మార్కెట్‌లోకి వస్తే ధరలు కుప్పకూలుతున్నాయి. గిట్టుబాటుధరలు లభించక కూరగాయల రైతులు నష్టపోతున్నారు.కష్టమోనష్టమో అలవాటైనసాగు అని మరొకసారి ప్రయత్నం చేద్దామని ధైర్యం చేస్తున్న కొందరు కూరగా యల రైతులకు చేదు అనుభవాలే మిగులుతున్నాయి. రకరకాల కారణాలతో నష్టాల ఊబిలో ఇరుక్కుపోతున్నారు. దీనికితోడు దళారుల హస్తలాఘవంతో మరింతగా ఇక్కట్లపాలవుతున్నారు. రైతుబజార్లను రైతులే నేరుగా వినియోగదారులకు అమ్ముకునేవ్యవస్థను ఏర్పాటు చేసినా ఆశించిన లక్ష్యానికి చేరుకోలేదు. దళారులే రైతుల అవతారం ఎత్తి రైతుబజార్లను ఆక్రమించుకున్నారు. ఇది అధికారులకు కూడా తెలియందికాదు. అయినా ఏమీ చేయలేని నిస్సహాయకస్థితి. కొండెక్కిన కూరగాయల ధరలు ఇప్పట్లో దిగివచ్చే అవకాశాలు కన్పించడంలేదు. దళారుల చేతిలో దగాపడుతున్న రైతులు కూరగాయల సాగువిస్తీర్ణం తగ్గించుకోవడంతో రానున్న రోజుల్లోపరిస్థితి మరింత ఆందోళనకరంగా తయారయ్యే అవకాశాలు కన్పిస్తున్నాయి. విత్తే స్థాయి నుంచి విక్రయించే వరకు కూరగాయల రైతులను ఆదుకుంటేతప్ప ఈపరిస్థితి అధిగమించలేమనే వాస్తవాన్ని పాలకులు ఎంత తొందరగా గ్రహిస్తే అంత మంచిది.

యజమాని కావడం కోసం సేవకుడిగా నటిస్తాడు రాజకీయ నాయకుడు.



డీగాల్

ఏ కాలంలో అయినా ఒక జాతి భవిష్యత్తు యువకుల భావాల మీద ఆధారపడి ఉంటుంది.



కార్లైల్

## ప్రజావాక్కు



### నిత్యావసరాల ధరలు పైపైకి

**రుతుపవనాలు** ఆలస్యం కావడంతో వర్షాలు లేక కూరగాయలు,నిత్యావసరాలధరలు విపరీతంగా పెరిగిపోయాయి. సామాన్యులకు అందనంత ఎత్తుకు దూసుకుపోతున్నాయి. టమోట సెంచరీ దాటిపోగా ఇతర కూరగాయలు ధరలు సైతం దాదాపుగా అర్థసెంచరీ దాటాయి. క్యాబేజీ, బీరకాయ, పచ్చి మిర్చి, బెండ,దొండవంటి కూరగాయలు సైతం కిలో అరవై రూపాయల నుండి ఎనభై రూపాయల వరకు పలుకుతున్నా యి. ఇతర నిత్యావసరాలైన ఎండుమిరపకాయలు, పల్లీలు, పప్పులు సైతం అందనంత ఎక్కువ ధరలో సామాన్యులకు చుక్కలు చూపుతున్నాయి. నిత్యావసరాల ధరల అదుపునకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

-తోట యోగేందర్, మిర్యాలగూడ, నల్గొండజిల్లా

### ప్రశ్నించడం మన బాధ్యత

**అవినీతి**,అక్రమాలకు పాల్పడుతున్నవారిని చూస్తూ నోరు మెదపని వారివల్లే ఈ సమాజానికి ఎక్కువ ప్రమాదం. దీనివల్ల అసలు ఏమి జరుగుతోందని ప్రజలు కళ్లు తెరిచేసరికి జరగాల్సిన నష్టం జరిగిపోతుంది. తెలివైనవాళ్లు మౌనం వహిస్తే తమ స్వలాభం చూసుకొనే మూర్ఖులు బయలుదేరుతారు. ఇది సమాజానికి అత్యంత ప్రమాదకరం. పదవిని అడ్డుపెట్టుకొని తన సంపాదనను పెంచుకోవడానికి అడ్డదారులు తొక్కుతూ, ఎదుటివారిని చిన్నచూపుచూస్తారు.వాళ్లుమంచివాళ్లమని చెప్పుకోవడం కోసం ఎదుటివారిని చెడ్డవానిగా చూపించడానికైనా వెనకాడరు.అందుకే ప్రశ్నించేచోటప్రశ్నించకుంటే మానవ మనుగడ ప్రశ్నార్థకంగా మారుతుంది. ప్రశ్నించడం మన బాధ్యత అని తెలుసుకొని అక్రమార్కులను గుడ్డిగా నమ్మడం మానుకోవాలి. ఏదిఏమైనా ఒకటి మాత్రం నిజం. కొందరిని కొన్నిసార్లు మాత్రమే మోసం చేయగలరు. కానీ అందరిన్నీ అన్నిసార్లు మోసం చేయలేరని అవినీతిపరులు ఎంత తొందరగా తెలుసుకుంటే అంత మంచిది.

-కాయల నాగేంద్ర, హైదరాబాద్

### శిథిలమవుతున్న సాగునీటి వ్యవస్థ!

**రాష్ట్రంలో** పెద్ద జలాశయాల నుంచి పంట కాలువల వరకు గత నాలుగు సంవత్సరాలుగా మరమ్మతులకు నోచుకోక శిధిలావస్థకు చేరుకున్నాయి. వరదల్లో అన్నమయ్య డ్యాం కొట్టుకుపోయి 17 నెలలు గడిచినా పాలకులు నిర్మాణం పనులు చేపట్టకపోవడం పాలకుల చిత్తశుద్ధికి అద్దంపడుతున్నది. రాష్ట్రంలో వివిధ ప్రాంతాల్లో ఎత్తిపోతల పథకాల నిర్వహణ, అజమాయిషీ లేక మూతపడుతున్నాయి.

-ఎన్.కృష్ణ, కృష్ణాజిల్లా

### మందగిస్తున్న మౌలిక రంగాలు

**దేశ** అభివృద్ధికి కీలకమైన మౌలిక రంగాలు క్రమంగా మందగించాయి. ముఖ్యంగా ముడి చమురు, సహజవాయువు, విద్యుత్ ఉత్పత్తి తగ్గిపోవడంతో 2023 మే నెలలో 8 కీలక మౌలిక రంగాల వృద్ధిరేటు 4.3శాతానికి దిగజారింది. 2022 సంవత్సరంలో జూన్ నెలలో ఇవి 19.3 శాతం వృద్ధి కనపరిచాయి. 2023మే నెలలో కూడా వృద్ధిరేటు 4.3 శాతానికి మాత్రమే పరిమితమైంది. అలాగే ఈ ఆర్థిక సంవత్సరం మే, ఏప్రిల్ నెలలో, గత యేడాది ఇదే కాలంతో పోలిస్తే, వృద్ధిరేటు 14.3 శాతం నుండి 4.3శాతానికి పరిమితమైంది. మే నెలలో క్రూడాయిల్ ఉత్పత్తి 1.9 శాతం తగ్గింది.అలాగే విదేశీ నిల్వలు కూడా మళ్లీకరిగిపోయాయి.ఈ నెల23తో ముగిసిన వారంలో ఫారెక్స్ రిజర్వులు 2,901 బిలియన్ డాలర్లు కరిగిపోయాయి.అక్టోబర్ 2021లోఫారెక్స్ రిజర్వుల రికార్డుస్థాయి 645 బిలియన్ డాలర్లకు చేరుకున్న విషయం తెలిసిందే.

-డాక్టర్ కోలాహలం రామ్ కిశోర్, వరంగల్

### మానసిక రుగ్మతలు నివారించాలి

**ఇటీవలకాలంలో** ప్రజలలో మానసిక రుగ్మతలు ఎక్కువైనాయి. చిన్నచిన్న విషయాలకే ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. ప్రజలలో పాపభీతి దైవభక్తి లేకుండాపోయింది. పురాణకాలంలో శ్రీరామచంద్రుడు, సత్యంకోసం14ఏళ్లు అరణ్య వాసం చేశాడు. పంచపాండవులు అస్త్రశస్త్రాలు చేతిలో ఉండికూడా సత్యంకోసం 12ఏళ్లు అరణ్యవాసం. ఒకయేడు అజ్ఞాతవాసం చేశారు. సాక్షాత్తు భగవంతుడు శ్రీకృష్ణుడు అండదండలు ఉండి కూడా పాండవులు కష్టాలు పడ్డారు. మనమెంత ప్రతి మనిషికి కష్టాలు సుఖాలు కామనే. కావునా ప్రతి భారతీయుడు పురాణగ్రంథాలు చదివి వాటి సారాన్ని గ్రహించాలి.

-సరికొండ, రవిప్రకాశ్‌రాజు, సూర్యాపేటజిల్లా

### డిపాజిట్‌లకు ప్రత్యేక వెబ్‌పోర్టల్

**బ్యాంకు** ఖాతాలోని నగదు పదేళ్లుగా లేదా అంతకు ముందు నుంచీ వాడుకలో లేకుండాపోతే దాన్ని అన్‌క్లెయిమ్డ్ డిపాజిట్‌గా పరిగణిస్తారు. ఇటువంటివి ప్రభుత్వరంగ బ్యాంకులలో ఈ సంవత్సరం ఫిబ్రవరి నాటికి రూ. 36,012 కోట్లు ఉన్నాయి. బ్యాంకుల్లోని ఈ విధంగా మూలుగుతున్న నగదు ఖాతాదారుల వివరాల సమాచారంతో కూడిన వెబ్‌పోర్టల్‌ను ప్రారంభించనున్నట్లు ఆర్.బి.ఐ తెలిపింది. ఇటువంటి డిపాజిట్లు పేరుకుపోవడానికి బ్యాంకులు డిపాజిట్లు స్వీకించినప్పుడే ఖాతాదారుల పూర్తి వివరాలు, నామినీ, వారి అడ్రస్‌లు తీసుకోకపోవడమే.

-కె.నరేంద్రకుమార్, కర్నూలు

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# వ్యవసాయ సంఘాలను బలోపేతం చేయాలి

*ప్రతి గ్రామపంచాయతీ పరిధిలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఉండేది. నేడు మూడు లేక నాలుగు సంఘాలను ఒకే సంఘంగా, అలాగే బ్యాంకులకు ఒకే బ్యాంకు పరిధిలోకి మార్చడం జరిగింది. ఫలితంగా అనేక ఇబ్బందులను రైతులు ఎదుర్కొంటున్నారు.చాలా మందిఉద్యోగాలు కోల్పోయారు. వాణిజ్యబ్యాంకుల కన్నా గ్రామీణ ప్రాథమిక వ్యవసాయ సంఘాలు, బ్యాంకులు రైతాంగానికి అందుబాటులో ఉంటాయి. సంఘ సభ్యులందరూ పంటరుణాలు పొందే అవకాశం ఉంటుంది. వాణిజ్యబ్యాంకుల వ్యాపార సరళి వలన అత్యధిక రైతాంగానికి పంట రుణాలు అందడం లేదు. సహకార బ్యాంకుల, సంఘాల అవినీతిని అరికట్టి, సంఘాల్లో సభ్యులు చేరే విధంగా సభ్యత్వ రుసుము తగ్గించి కౌలు రైతులను కూడా సభ్యులుగా చేర్చుకోవాలి. నాబార్డు ద్వారా సహకార బ్యాంకులకు ఎక్కువ నిధులు కేటాయించాలి.ఆ విధంగాసహకార సంఘాలను, బ్యాంకులను పటిష్టపర్చాలి.దీనిద్వారా సులువుగా రైతాంగం పట రుణాలు పొందుతారు. ఇందుకోసం రైతాంగం ఆందోళన చేయాలి.*

**బొల్లిముంత సాంబశివరావు**

ప్రాథమిక వ్యవసాయ సహకారం సంఘాలు రైతాంగానికి అందుబాటులో ఉంటాయి. వాటి ద్వారా రైతాంగం పంట రుణాలు పొందటం తేలిగ్గా ఉంటుంది. ఎటువంటి రుసుము చెల్లించకుండానే గ్రామ రైతులు ఈ సంఘాల ద్వారా పంట రుణాలు, ఎరువులు పొంది, పంటలు వచ్చిన తర్వాత తిరిగి చెల్లించేవారు. కొంతకాలం గడిచిన తర్వాత పది రూపాయలు ఇచ్చి సంఘంలో సభ్యులుగా చేరి ఆ సంఘం ద్వారానే ప్రాంతీయ వ్యవసాయ కో ఆపరేటివ్ బ్యాంకుల నుంచి పంటరుణాలు పొందేవారు. గ్రామ సొసైటీ, ఎరువులు, విత్తనాలు తీసుకొచ్చి సంఘం సభ్యులకు అందించేది. ప్రస్తుతం పరపతి సంఘాల్లో సభ్యుల సంఖ్య తగ్గిపోయింది. సభ్యత్వ రుసుము 300 రూపాయలైంది. ఈ సంఘాల ఎన్నికలు కూడా పంచాయతీ ఎన్నికల మాదిరిగా తయారయ్యాయి. గెలుపు కోసం లక్షలాది రూపాయలు ఖర్చు చేస్తున్నారు.ఫలితంగా ఈ సంఘాల్లో కూడా అవినీతి తీవ్రస్థాయికి చేరింది. ఎన్నికల్లో గెలిచి అధికారంలో ఉన్నవారు తమకు ఇష్టమైన వారినే కొత్తగా సభ్యులుగా చేర్చుకుంటున్నారు. నేడు ఈ సంఘాలు కుదించుకుపోతూ పంట రుణాలతోపాటు రైతాంగ ప్రయోజనాలు కాపాడటంలో విఫలమవుతూనే ఉన్నాయి. భారత దేశంలో సహకార ఉద్యమం 19వ శతాబ్దం చివరిలో ప్రారంభమైంది. రైతుల బాధలను తగ్గించడానికి గ్రామాల్లో అధిక వడ్డీలను దండుకునే వారి నుండి రక్షణ కల్పిస్తామంటూ బ్రిటిష్ వలస పాలకులు భారతదేశంలో రైఫీనెస్ తరహా సహకార ఉద్యమాన్ని అనుసరించింది. పూణె, అహ్మద్‌నగర్‌లోని రైతులు వడ్డీ వ్యాపారులకు వ్యతిరేకంగా జరిగిన ఆందోళనలో సహకార సంఘం అనే పదం ముందుకు వచ్చింది. 1903లో బెంగాల్ ప్రభుత్వ సహకారంతో మొదటి క్రెడిట్ కో ఆపరేటివ్ సొసైటీ ఏర్పడింది. 1904 కో ఆపరేటివ్ క్రెడిట్ సొసైటీస్ యాక్ట్ ఆఫ్ ఇండియా 1904లో రూపొందించబడింది. 1912లో ఆ చట్టానికి కొన్ని సవరణలు చేసి మరో సహకార చట్టం రూపొందించారు.1918లోసహకారం రాష్ట్ర అంశంగా మార్చారు. 1938లో రుణమాఫీ, భూమి మెరుగుదల కోసం రుణాలు అందించడానికి భూమి తనఖా బ్యాంకులు ఏర్పడ్డాయి. రిజర్వుబ్యాంకు ఆఫ్ ఇండియా 1939లో సీజనల్ అగ్రికల్చర్ కార్యకలాపాల కోసం సహకార సంఘాలను రీఫైనాన్సింగ్స్ చేయడం జరిగింది. రైతాంగ ఆందోళనలకు భయపడి వలస పాలకులు వ్యవసాయ సహకార చర్యలు తీసుకున్నా అవేవీరైతాంగాన్ని వడ్డీ వ్యాపారుల బారి నుండి కాపాడలేకపోయాయి. అధికార మార్పిడి చేసుకున్న భారత పాలకులు రైతాంగం ఎడల,వ్యవసాయ ప్రాథమిక సహకార సంఘాల ఎడల వలస పాలకుల విధానాలనే అనుసరిస్తున్నారు. సహకార సంఘాలను నిర్వీర్యం చేస్తూ రైతాంగానికి రుణాలు అందకుండా చేస్తున్నారు. రాష్ట్ర వ్యవసాయ సహకార బ్యాంకులకు నాబార్డు నిధులు కేటాయిస్తే, దాని నుండి జిల్లా సహకార బ్యాంకులకు, దాని నుంచి ప్రాంతీయ బ్యాంకులకు నిధులు విడుదల అవుతాయి. ప్రాంతీయ బ్యాంకులు ప్రాథమిక సహకార కమిటీల రైతులకు రుణాలు ఇవ్వాలి. సహకార బ్యాంకులు ప్రాథమికంగా రైతులకు చిన్న మొత్తాల రుణగ్రహీతలకు రుణ సహకారం అందించాలి.ఈ బాధ్యతను నేడు సహకార సంఘాలు, సహకార బ్యాంకులు సరైనరీతిలో నెరవేర్చలేకపోతున్నాయి. ఇవి ఇచ్చే రుణమొత్తం తగ్గిపోతూ నామమాత్రంగా తయారైంది.1980



సంవత్సరం వరకు రైతాంగానికి రుణాలు అందించడంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు, సహకార బ్యాంకులు కీలక పాత్ర పోషించాయి. వాణిజ్య బ్యాంకుల వద్దకు వెళ్లే రైతులు చాలా తక్కువగా ఉండేవారు. నూతన ఆర్థిక విధానాల, ప్రపంచ వాణిజ్య ఒప్పందం, పాలకులు ప్రైవేటీకరణ విధానాల వలన వ్యవసాయ ప్రాథమిక సహకార సంఘాల, బ్యాంకుల వ్యవస్థ బలహీనపడి సేద్యరుణాల్లో వాణిజ్య బ్యాంకుల ఆధిపత్య ఏర్పడింది. 2015 లెక్కల ప్రకారం దేశవ్యాప్తంగా 92,789 ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘాలుండగా 63వేల సంఘాలు మాత్రమే పనిచేస్తున్నాయి. 12.11 కోట్ల సభ్యులు ఉన్నారు.ఉన్న సంఘాలనే మూతపడేలా చేస్తున్న కేంద్రప్రభుత్వం కొత్తగా రెండులక్షల ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘాలు ఏర్పాటుచేస్తున్నట్లు చెప్పడం, రైతాంగాన్ని మోసం చేయడమే. రాబోయే సాధారణ ఎన్నికల్లో రైతాంగం ఓట్లుపొందడం కోసం రైతాంగాన్ని మభ్యపెట్టేందుకే కొత్త సంఘాల ప్రకటన. ఆంధ్రప్రదేశ్‌లో 4061 వ్యవసాయ పరపతి సంఘాలు ఉన్నాయి. వీటిలో అధికశాతం పంట రుణాలకే పరిమితంగా ఉన్నాయి. ఇతర రుణాల్లో అధికార పార్టీ రాజకీయ జోక్యం ఎక్కువగా ఉంది. ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘాలు రాజకీయ పరపతి కేంద్రాలుగా మారుతున్నాయి.ఈ సంఘాల్లో అవినీతి పేరుకుపోతున్నది. పెద్ద నోట్ల రద్దు సమయంలో సహకార బ్యాంకులు కుంభకోణాలకు నిలయంగా మారాయి. కేంద్ర ప్రభుత్వ లొసుగులను ఉపయోగించుకుని రైతుల పేరుతో సంపన్న వర్గాలు కోట్లాది రూపాయలు సహకార బ్యాంకుల్లో జమ చేయడం, వాటి అవినీతికి నిదర్శనం.రాష్ట్రంలోని ప్రాథమిక సంఘాల్లో 45 శాతం నష్టాల్లో ఉన్నాయి. నాబార్డు జాతీయ సమ్మిళిత అధ్యయనం (2016-17) ప్రకారం దేశంలో సంస్థాగత రుణాలు పొందుతున్న గ్రామీణ కుటుంబాల సంఖ్య చాలా తక్కువ ఉంది. ఛత్తీస్‌గఢ్‌లో 26, మధ్యప్రదేశ్ 35, రాజస్థాన్ 31 శాతం గ్రామీణ కుటుంబాలకే రుణాలు అందగా వీరిలో సంస్థాగత రుణాలు పొందినవారు 16,21,19 శాతం ఉన్నారు. వాస్తవంగా పొలం దున్ని పంటలు పండించే రైతులకు బ్యాంకులు రుణాలు ఇవ్వడం లేదు. ప్రభుత్వ పథకాలు, రాయితీలు భూ యజమానులకు ఇస్తున్నట్లుగానే పంట రుణాలు సైతం వారికే ఇస్తున్నాయి. కౌలు రైతులకు రుణాలు ఇవ్వడానికి నిరాకరిస్తున్నాయి.కౌలు రైతులకు ఎటువంటి పూచీకత్తు లేకుండా లక్షన్నరవరకు పంట రుణాలు ఇవ్వాలని రిజర్వుబ్యాంకు సూచనలను బ్యాంకులు పాటించడం లేదు. క్రమక్రమంగా రైతాంగానికి సహకార బ్యాంకులు ఇచ్చే రుణాలు తగ్గిపోతున్నాయి. 2015-16లో సహకార బ్యాంకులద్వారా రైతులకు ఇచ్చినరుణాలు 17 శాతం ఉంటే 2018 నాటికి 12 శాతం తగ్గిపోయాయి. ఇదే కాలంలో వ్యవసాయ రుణాలు 3.39 లక్షల కోట్లకు పెరిగాయి. దీన్ని గమనిస్తే సహకార బ్యాంకుల రుణాలుతగ్గి,వాణిజ్యబ్యాంకుల రుణాలు పెరిగాయి. 2020లో 76 శాతం రుణాలు వాణిజ్య బ్యాంకులే రైతులకు ఇచ్చాయి. వాణిజ్య బ్యాంకుల రుణ నిర్ణయం వడ్డీ విధానం రైతాంగానికి నష్టదాయకంగా ఉంది. రైతుల పేరుతో సంపన్న కుటుంబాలు బ్యాంకుల నుంచి రుణాలు ఎక్కువగా పొందుతున్నాయి. ఇంతకముందు ప్రతి గ్రామపంచాయతీ పరిధిలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఉండేది. నేడు మూడు లేక నాలుగు సంఘాలను ఒకే సంఘంగా, అలాగే బ్యాంకులకు ఒకే బ్యాంకు పరిధిలోకి మార్చడం జరిగింది. ఫలితంగా అనేక ఇబ్బందులను రైతులు ఎదుర్కొంటున్నారు.చాలా మందిఉద్యోగాలు కోల్పోయారు. వాణిజ్య బ్యాంకుల కన్నా గ్రామీణ ప్రాథమిక వ్యవసాయ సంఘాలు, బ్యాంకులు రైతాంగానికి అందుబాటులో ఉంటాయి. సంఘ సభ్యులందరూ పంటరుణాలు పొందే అవకాశం ఉంటుంది. వాణిజ్యబ్యాంకుల వ్యాపార సరళి వలన అత్యధిక రైతాంగానికి పంట రుణాలు అందడం లేదు. సహకార బ్యాంకుల, సంఘాల అవినీతిని అరికట్టి, సంఘాల్లో సభ్యులు చేరే విధంగా సభ్యత్వ రుసుము తగ్గించి కౌలు రైతులను కూడా సభ్యులుగా చేర్చుకోవాలి. నాబార్డు ద్వారా సహకార బ్యాంకులకు ఎక్కువ నిధులు కేటాయించాలి.ఆ విధంగాసహకార సంఘాలను, బ్యాంకులను పటిష్టపర్చాలి.దీనిద్వారా సులువుగా రైతాంగం పట రుణాలు పొందుతారు. ఇందుకోసం రైతాంగం ఆందోళన చేయాలి. ●

# సంపన్నుల వలసల ప్రభావం ఎంత?



డాక్టర్ తిరుణహరి శేషు

పదిహేడువందల యాభైయేడు నుంచి 1947 వరకు అంటే దరిదాపు 200 సంవత్సరాలు బ్రిటిష్‌వారు భారతదేశాన్ని పరిపాలించిన రోజులలో భారతదేశం నుండి హోంఛార్జీల రూపంలో (బ్రిటిష్ సైన్యానికి అధికారులకు చెల్లించే జీతాలు, పెన్షన్లు అప్పులపై వడ్డీ) ఎంత సంపద తరలించ బడిందో తెలుసుకోవడానికి దాదాబాయి నౌరోజీ డ్రైన్ థియరీని (సంపద తరలింపు) ప్రతిపాదించారు అంటే బ్రిటిష్ పాలనా కాలంలో భారతదేశం నుండి బ్రిటిష్ హోం చార్జీల రూపంలో సంపద తరలించబడింది అనేది నాటి సత్యం. అయితే ప్రస్తుతం భారతదేశంలోని సంపన్నులు విలాసవంతమైన జీవనం మెరుగైన శాంతిభద్రతలు కాలుష్యానికి తావులేని చక్కని ఆహ్లాదకరమైన వాతావరణం తక్కువపన్నులు కల ఆస్ట్రేలియా యూఏఈ, సింగపూర్, అమెరికా, స్విట్జర్లాండ్ లాంటిదేశాలకు తరలివెళ్తున్నారనేది నేటి వాస్తవం. 2022లో 7500 మంది సంపన్నులు 2023లో దరిదాపు 6500 మంది సంపన్నులు భారత్ నుండి విదేశాలకు వెళ్లిపోయే అవకాశంఉందని ప్రపంచవ్యాప్తంగా పెట్టుబడులు సంపన్నుల కదలికల తీరుపై విశ్లేషించే హెన్లీ ప్రైవేట్ వెల్త్ మైగ్రేషన్ రిపోర్ట్ 2023 వెల్లడి చేసింది. ఒక్క భారతదేశం నుండికాదు చైనా, యూకే, రష్యాలలాంటి దేశాల నుండి కూడా సంపన్నులు పెద్దఎత్తున వలస వెళుతున్నారని హెన్లీ రిపోర్టు అభిప్రాయపడింది. ఒక మిలియన్ డాలర్లకంటే ఎక్కువ సంపద ఉన్నవారు అల్ట్రా రిచ్‌గా 100 మిలియన్ డాలర్ల కంటే ఎక్కువ సంపద ఉన్న వారిని సెంటీ మిలియన్లుగా ఒక బిలియన్ డాలర్ల కంటే ఎక్కువ ఆస్తి ఉన్నవారిని బిలియనీర్లుగా పిలవబడుతున్నారు. భారతదేశంలో బిలియనీర్లసంఖ్య ఒకసంవత్సర కాలంలో 122 నుండి 166కు పెరిగింది అని ఆక్స్‌ఫామ్ నివేదిక వెల్లడి చేసింది. అమెరికా, చైనాల తరువాత బిలియనీర్లు అత్యధికంగా ఉన్న మూడో దేశం భారత దేశమే. భారతదేశంలో ఒక మిలియన్ డాలర్ల నుంటి ఒక బిలియన్ డాలర్లకంటే ఎక్కువ




సంపద కలవారు దరిదాపు 345842గా ఉన్నారు. విచిత్రం ఏమిటంటే చైనా, భారత్ లాంటి దేశాలలో ప్రతి సంవత్సరం సంపన్నుల సంఖ్య పెరగడమే కాదు ఈ రెండు దేశాల నుండి పెద్ద మొత్తంలో సంపన్నులు వలస వెళ్లుతున్నారు అనేది కూడా వాస్తవం. భారతదేశంలో 40 శాతంపైగా సంపద కేవలం ఒక్క శాతంసంపన్నుల చేతిలోనే కేంద్రీకృతమైందని ఆక్స్‌ఫామ్2002 నివేదిక తెలియచేస్తుంది. ఇలా సంపదను ఇక్కడ పోగేసుకున్న వారందరూ విదేశాలకు తరలి వెళ్లడం వలన భారతదేశ ఆర్థిక వ్యవస్థపై ప్రభావం చూపెడుతుందా అనే చర్చకూడా జరుగుతుంది. వలస వెళుతున్న మెజార్టీ సంపన్నులు విలాసవంతమైన సౌకర్యవంతమైన జీవనం హోదా కోసం వెళుతున్నారు. వారి పెట్టుబడులను వ్యాపారాలు ఇక్కడే ఉండటం వలన ఆర్థిక వ్యవస్థపై పెద్దగా ప్రభావం ఉండదనే అభిప్రాయం వ్యక్తం అవుతుంది. ప్రపంచీకరణ సాంకేతికీకరణ నేపథ్యంలో పెట్టుబడులు వ్యాపారాలు ఎవరు ఎక్కడ నుంచైనా నిర్వహించే వెసులుబాటు ఏర్పడింది. కాబట్టి సంపన్నుల వలసల వలన పెద్దగా ప్రభావం ఉండకవపోచ్చు. కానీ సంపన్నులతోపాటు వారు పెట్టుబడులు కూడా తరలిపోతేనే ఆర్థిక వ్యవస్థపై ప్రభావం ఏర్పడుతుంది. భారత్ నుండి మిలియనీర్లు వెళ్లిపోతున్నా పెద్దగా నష్టం ఉండదు. దేశంలో అంతకంటే ఎక్కువ మిలియనీర్లు తయారవుతారని న్యూ వరల్డ్ వెల్త్ పరిశోధక సంస్థ చీఫ్ ఆండ్రూ అమోయిల్స్ అభిప్రాయపడినారు. ఆరోగ్యకరమైన జీవనం పన్నుల సరళత్వం వారి సంపదకి రక్షణ,ఆర్థిక స్వేచ్ఛ లాంటి అంశాలు సంపన్నులు వలస వెళ్లడానికి కారణమవుతున్నాయి. కాబట్టి భవిష్యత్తులో భారతదేశం పెట్టుబడుల ఆకర్షణపైనే కాకుండా సంపన్నులను కూడా ఆకర్షించగలగాలి. విదేశాలకు వెళ్లే సంపన్నుల సంఖ్యను తగ్గించగలగాలి. బ్రిటిష్ కాలంలో భారతదేశం నుండి సంపద తరలిపోతే స్వాతంత్ర్యం వచ్చినతర్వాత అవకాశాలు లేక మేధో సంపత్తి తరలిపోయింది. ఇప్పుడు సరళీకరణ ఆర్థిక విధానాలు ప్రారంభమైన తరువాత సంపన్నులు తరలిపోతున్నారు. ఇక్కడ గమనించాల్సిన విషయం ఏమిటంటే వలసల రూపం మారింది కానీ వలసలు మాత్రం ఆగలేదు. ఆక్స్‌ఫామ్ నివేదిక చెప్పినట్లు భారతదేశంలో సంపన్నులు పెరగడమేకాదు అసమానతలుకూడా పెరుగుతున్నాయి. కాబట్టి అసమానతలు తగ్గకుండాప్రపంచంలో ఐదవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థ నుండి మూడవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదిగినా మెజార్టీ ప్రజలకు ఉపయోగం ఉండదు. ●

# యుగ పురుషుడు వివేకానందుడు



రామ కిష్టయ్య సంగనభట్ల

భారతదేశ సంస్కృతిని, ఆధ్యాత్మిక చింతనను, విదేశాలకు చాటిచెప్పిన మహోన్నత వ్యక్తి స్వామి వివేకానంద. ఉపన్యాసాల ద్వారా భారత యోగ, వేదాంత శాస్త్రాలను ఖండాంతరాలు దాటించిన వ్యక్తి ఆయన. అమెరికాలోని చికాగోలో, ఇంగ్లాండులో ఆనాడు చేసిన ఆయన ప్రసంగాలను భారతసమాజం గర్వంగా గొప్పగా నేటికీ గుర్తు చేసుకుంటూనే ఉంటుంది. పాశ్చాత్య దేశాల్లో అడుగు పెట్టిన తొలి హిందూ సన్యాసి కూడా వివేకానందుడే కావడం విశేషం. ఇనుప కండరాలు, ఉక్కునరాలు, వజ్రసంకల్పం ఉన్న యువత ఈ దేశానికి అవసరం. 'లేవండి, మేల్కొండి గమ్యం చేరేవరకు విశ్రమించకండి' వంటి వివేకానంద సూక్తులు ఇప్పటికీ ఎంతోమంది యువతకు స్ఫూర్తినిస్తూనే ఉన్నాయి. యువతకు స్ఫూర్తి ప్రదాత అయిన వివేకానందుని వ్యక్తిత్వాన్ని ఆయన జయంతి, వర్ధంతుల సందర్భంగా భారతీయులు యేటా స్మరించుకుంటున్నారు. ఆయన సేవలను స్మరిస్తూ భారత ప్రభుత్వం వివేకానంద జన్మదినాన్ని 'జాతీయ యువజన దినోత్సవం'గా జరుపుతోంది. స్వామి వివేకానంద 1863 సంవత్సరం జనవరి 12 తేదీన మకర సంక్రాంతి రోజున ఒక బెంగాలీ కుటుంబంలో కోల్‌కత్తాలో జన్మించారు. జులై 4, 1902న ఈ లోకాన్ని వదిలి వెళ్లారు. చిన్న వయసులోనే ఎన్నో పాశ్చాత్య, తత్వశాస్త్ర గ్రంథాలు, నవలలు, చరిత్రలు, అన్ని మతాల గ్రంథాలు, ఇలా ఎన్నో చదివేవారు. జీవించింది కేవలం 39 సంవత్సరాలే కానీ శతాబ్దాల పాటు చెరిగిపోని ముద్రవేశారు. తూర్పు, పశ్చిమ సంస్కృతుల మధ్య ఒక వారధి నిర్మించారు. మన దేశానికి ప్రపంచ దేశాల్లో గౌరవం తెచ్చిన గొప్ప వ్యక్తి. ఆయన జీవితం మొత్తం మీద తనకుంటూ చేసుకున్నది, దాచుకున్నది ఏది లేదు. ఆయన విదేశాలలో ఎలాంటి ముద్ర వేశారంటే ఇప్పటికి అమెరికాలో ఒక వీధికి 'స్వామి వివేకానంద స్ట్రీట్' అని పేరు పెట్టుకున్నారు అంటే ఆయన గొప్పతనం స్పష్టం అవుతున్నది. మహాత్మాగాంధీ, సుభాష్ చంద్రబోస్, లోకమాన్యతిలక్, బిపిన్ చంద్రపాల్ వంటి ఎంతో మంది స్వాతంత్ర్యయోధులకు వివేకానందుడే ఆదర్శం. 'మీరు ఇండియా గురించి తెలుసు కోవాలనుకుంటే స్వామి వివేకానంద గురించి చదవండి' అన్నారు విశ్వకవి ఠాగూర్. ముఖ్యంగా యువతకోసం ఆయన ఎంతో తపించారు. రామకృష్ణ మఠాన్ని స్థాపించి తద్వారా భారతీయ యువతకు దిశా నిర్దేశం చేశారు. భారత దేశ భవిష్యత్తుని మార్చగలిగేది యువతేనని, యువత ఒక మంచి ఆశయంతో ముందుకు వెళ్లాలని ఆయన అనేవారు.అందుకే 'డబ్బు లేనివాడు కాదు, జీవితంలో ఒక ఆశయం అంటూ లేని వాడు అసలైన పేదవాడు' అనే వారు వివేకానంద. ఆయన ఎప్పుడు కూడా 'గొర్రెలలా కాదు సింహంలా ధైర్యంగా బతకమని' దేనికి భయపడవద్దని చెపుతుండే వారు. 'ఇనుప కండరాలు, ఉక్కు నరాలు కలిగిన కొంత మంది యువకులను నాకు అప్పగిస్తే ఈ దేశం స్వరూపాన్నే మార్చేస్తాను' అని స్వామిజీ తరచూ అనేవారు. మనదేశంలో యువత మనసులో స్ఫూర్తినింపిన వారిలో వివేకానంద అంతటి వారు మరొకరు లేరు. అందుకే మన దేశంలో ఆయనపుట్టిన రోజు జనవరి 12ను 'నేషనల్ యూత్ డే'గా జరుపుకుంటారు. ఆయన తన ప్రసంగాలతో, సూక్తులతో, పుస్తకాలతో, యువతరాన్ని ఉత్తేజపరిచి, దిశానిర్దేశం చేశారు. వ్యక్తి విజయవంతమైన జీవితం గడపడానికి కొన్ని సూత్రాలను వివేకానందుడు పేర్కొన్నారు. ఆధ్యాత్మిక భావనలతో వ్యక్తిలో నిస్వార్థమైన వైఖరులు ఏర్పడతాయని వివరించారు. సుఖదుఃఖాలు నాణేనికి రెండు పార్శ్వాలు లాంటివి. కాబట్టి సానుకూల దృక్పథంతో ఉండాలి. కష్టాలు వచ్చినప్పుడు ఏడుస్తూ కూర్చుంటే సమయం వృధా అవుతుందే తప్ప ప్రయోజనం ఉండదు. విశ్వంలో ప్రతి అంశం తార్కిక ఆలోచనలతో ముడిపడి ఉంటుంది. కాబట్టి తార్కిక ఆలోచనలతో ప్రపంచాన్ని అవగాహన చేసుకోడానికి ప్రయత్నించాలి. ఎవరి సామర్థ్యంపై వారికినమ్మకం ఉండాలి. ఇతరులపై ఆధారపడే విధానానికి స్వస్తి పలకాలి. 'మందలో ఉండకు, వందలో ఉండటానికి ప్రయత్నించు' ప్రయత్నం చేసి ఓడిపో కానీ ప్రయత్నం చేయడంలో మాత్రం ఓడిపోకు, కెరటం నాకు ఆదర్శం, లేచి పడుతున్నందుకు కాదు పడినా కూడా లేస్తున్నందుకు. మతం అనేది సిద్ధాంత రాద్ధాంతాలలో లేదు. అది ఆచరణలో ఆధ్యాత్మికులుగా పరిణతి చెందడంలో మాత్రమే ఉంది. ఈ ప్రపంచం బలవంతులకు మాత్రమే సహాయపడుతుంది.ఇలా యువతకు వివేకానందుడు స్ఫూర్తిని కలిగించే ప్రయత్నం చేశారు. జీవితం నిరాశనిస్పృహలతో నిండిపోయినప్పుడు, భయభ్రాంతులకు గురైనప్పుడు, మనసు చెడు మార్గాలవైపు మళ్లి ఏమి చేయాలో దిక్కుతోచని పరిస్థితుల్లో ఉన్నప్పుడు స్వామి వివేకానందునికి సంబంధించిన పుస్తకాలు, సూక్తులను చదవాలి. వివేకానందుడి సందేశాలు సూటిగా మన హృదయాన్ని తాకుతాయి. మనసులో ఒక తెలియని ధైర్యం, ఆలోచనలో మార్పు కలుగుతుంది. జీవితానికి అసలైన అర్థం తెలుస్తుంది. నిద్రాణమై ఉన్న భారత జాతిని మేల్కొలిపిన ఆ మహనీయుడు యుగపురుషుడు ఎప్పటికి మన గుండెల్లో నిలిచే ఉంటారు. ●



నేడు స్వామి వివేకానంద వర్ధంతి

# అజిత్‌వర్గంఎన్సీపి అధ్యక్షుడుగా ఎంపి సునీల్ తత్కారే

**ముంబయి,జులై 3:** మహారాష్ట్రలోఎన్సీపీ రాజకీయాలు ఊపందుకుంటున్నాయి. ఎవరికి వారే తమతమ నియామకాలు చేసుకుంటున్నారు. ఎన్సీపీ అధినేత శరద్‌పవార్‌కు ఇద్దరు ఎంపిలు, తొమ్మిది మంది ఎమ్మెల్యేలను అనర్హులుగా ప్రకటించాలని స్పీకర్లకు లేఖరాయాలంటూ పవార్ కుమార్తె పార్టీ వర్కింగ్ అధ్యక్షురాలు సుప్రియాసూలే లేఖరాస్తే ఇపుడు అజిత్‌పవార్ వర్గం తమ వర్గం ఎన్సీపికి రాష్ట్ర అధ్యక్షుడుగా లోక్‌సభ ఎంపి సునీల్ తత్కారేని నియమించింది. తాముసైతం



ఎన్సీపీ నేతలమేనని, శరద్‌పవార్ ఎన్సీపీకి జాతీయ అధ్యక్షుడని ప్రకటించారు. మెజార్టీఎన్సీపి ఎమ్మెల్యేలు తమ వెంటే ఉన్నారని, మాపై అనర్హతవేటు వేసే అధికారాలు వారికి లేవని, పార్టీ గుర్తు, పేరు కూడా తమతోనే ఉన్నాయని అజిత్‌ఫవార్ వెల్లడించారు. సునీల్ తత్కారే ప్రస్తుతం రాయ్‌గఢ్ నియోజకవర్గంనుంచి ఎంపిగా కొనసాగుతున్నారు. ఏక్‌నాథ్‌షిండే కేబినెట్‌లో ఆయన కుమార్తె అదితి తత్కారే మంత్రిగాప్రమాణంచేసారు. అంతకుముందు ఎన్సీపికి జాతీయ కార్యదర్శిగాకూడా పనిచేసారు. పార్టీ అధ్యక్షుడిగాప్రకటించిన వెంటనే శరద్‌పవార్ సునీల్‌ను పార్టీనుంచి తొలగిస్తున్నట్లు ప్రకటించారు. పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్నందున ఆయనపై చర్యలు తీసుకోవాలని పార్టీ వర్కింగ్‌ప్రెసిడెంట్ సుప్రియాసూలే సిఫారసుచేసారు. సునీల్ తత్కారే భూ ఆక్రమణ కేసులు, ఆదాయానికి మించిన ఆస్తులున్నట్లు ఉన్న కేసుల్లో విచారణ ఎదుర్కొంటున్నారు. అయినా కానీ2016లో ఎసిబి ఆయనపై కేసులునమోదు చేసింది. మహారాష్ట్ర నీటిపారుదల కుంభకోణంలో జరిగిన కోట్లాదిరూపాయల అవినీతిలో సునీల్‌ప్రమేయం ఉందని ఆయనపై కేసులునమోదయ్యాయి. 2010 నుంచి 2014 మధ్యకాలంలో ఆయనపై ఈకేసు విచారణజరుగుతోంది. రాయ్‌గఢ్‌లోని కోండనే ఇరిగేషన్‌ప్రాజెక్టులో అనేక ఆర్థికపరమైన అవకతవకలు జరిగాయని, నిబంధనలు ఉల్లంఘించారన్నది ఆయనపై అభియోగాలునమోదయ్యాయి. 2015లో ఆనాటి సీఎం దేవేంద్రఫడ్నవిస్ ప్రభుత్వమే ఆయనపై విచారణకు ఆదేశించడం విశేషం. రాష్ట్ర అధ్యక్షుడుగా తాను, తన కుమార్తె ఏక్‌నాథ్‌షిండేప్రభుత్వంలో మంత్రిగానుప్రమాణస్వీకారంచేసారు. అయితే అజిత్‌పవార్‌మాత్రం తనకు ఎన్సీపిలోని 40 మంది ఎమ్మెల్యేల మద్దతు ఉన్నదని, ఆరుగురు ఎమ్మెల్సీలు కూడా తమకే మద్దతిస్తున్నందున అసలైన ఎన్సీపీ మాదేనని వాదిస్తున్నారు. సోమవారం ఎన్సీపీ అధినేత శరద్‌పవార్ సునీల్ తత్కారే, ప్రఫుల్‌పటేల్‌లను పార్టీనుంచి తొలగిస్తున్నట్లు ప్రకటించారు. అజిత్‌పవార్ ఏకగ్రీవంగా ఎన్సీపీ శాసనసభా పక్షనేతగా ఎన్నికయ్యారు. మహారాష్ట్ర అసెంబ్లీ స్పీకర్‌కు ఆ నిర్ణయాన్ని కూడా తెలిపారు. ఇదిలా ఉంటే ఎన్సీపీని పూర్తిగా విస్మరించినట్లేనా.

శరద్‌పవార్‌తో తెగతెంపులు చేసుకున్నారా అన్న ప్రశ్నపై అజిత్‌మాట్లాడుతూ ఎన్సీపీ జాతీయ అధ్యక్షుడుగా శరద్‌పవార్ కొనసాగుతు న్నారన్నది మరిచిపోయారా అని ఎదురు ప్రశ్నవేసారు. ఇదే విషయమై ప్రఫుల్‌పటేల్‌నుకూడా ప్రశ్నించిన మీడియా ప్రతినిధులవంక సీరియస్‌గా చూస్తూ కారు అద్దాన్ని పైకి లేపుకుని వెళ్లిపోయారు.



# ఇద్దరు ఎంపిలు, ముగ్గురు నేతలపై బహిష్కరణ వేటు

## ఎంపిలపై లోక్‌సభ స్పీకర్‌కు లేఖ రాయాలని పవార్‌పై ఒత్తిడి

**ముంబయి,జులై 3:** ఎన్సీపీ అధినేత శరద్‌పవార్‌పై తిరుగుబాటు ప్రకటించిన అజిత్‌పవార్ ప్రమాణస్వీకారోత్సవానికి వెళ్లిన ముగ్గురు నేతలను పార్టీ బహిష్కరిస్తున్నట్లు ప్రకటించింది. అంతేకాకుండా పార్టీ ఇద్దరునేతలు అజిత్‌పవార్,ప్రఫుల్‌పటేల్‌లను పార్టీనుంచి బహిష్కరించినట్లు తెలిపారు. అలాగే పార్టీ వర్కింగ్‌ప్రెసిడెంట్ సుప్రియా సూలే ఎంపి ప్రఫుల్ పటేల్, సునీల్ తత్కారేలపై అనర్హత వేటువేయాలని డిమాండ్‌చేసారు. రహస్య పార్టీ ఫిరాయింపులపై తక్షణ చర్యలు తీసుకోవాలని ఆమెకోరారు. ఈవర్గంలో ఎన్సీపీ చీఫ్ తిరుగుబాటు నేతలపై సీరియస్‌గా ఉన్నట్లు తెలుస్తోంది. ఉంబయి డివిజన్ ఎన్సీపీచీఫ్ నరేంద్ర రాథోడ్, అకోలా నగర జిల్లా చీఫ్ విజయ్ దేశ్‌ముఖ్, రాష్ట్రమంత్రి శివాజీరావ్ గర్జేలను బహిష్కరించారు. వీరుముగ్గురూ అజిత్‌పవార్‌ప్రమాణస్వీకార కార్యక్రమానికి హాజరుఅయ్యారు. అలాగే ఎన్సీపీ జాతీయ అధ్యక్షుడు శరద్‌పవార్‌కు లేఖరాస్తూ ఇద్దరు ఎంపిలు రాజ్యాంగాన్ని ఉల్లంఘించారని, పార్టీ నిబంధనలు కాదని పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడ్డారని సుప్రియా సూలే తెలిపారు. అలాగే తొమ్మిది మంది ఎమ్మెల్యేలను మంత్రులుగా ప్రమాణస్వీకారం సందర్భంగా వారిని సత్కరించడం ఫిరాయింపులకు పాల్పడటమేనని తెలిపారు. అలాగే ఎన్సీపీ క్రమశిక్షణ కమిటీ కూడా ఇద్దరుఎంపిలు, తొమినమది మంది ఎమ్మెల్యేలపై చర్యలు తీసుకోవాలని నిర్ణయించింది. ఇదే పరిస్థితిని కొనసాగిస్తే పార్టీలో ఇదే విధానం ప్రారంభం అవుతుందని, పార్టీ శ్రేయస్సుకు భంగకరమని క్రమశిక్షణ కమిటీ ప్రకటించింది. తక్షణమే చర్యలు తీసుకోవాలనికోరింది. 2024 సార్వత్రిక ఎన్నికలకు అజిత్‌పవార్ విపక్ష కూటమికి నేతృత్వం వహిస్తారన్న ఊహాగానాలు చెలరేగుతున్న తరుణంలో తన అన్నకొడుకు ఒక్కసారిగా తిరుగుబాటు ప్రకటించి విస్మయపరిచేలా చేసారు. ఈ తిరుగుబాటును శరద్‌పవార్ దోపిడీతత్వమని పేర్కొన్నారు. శివసేనతో వెళ్లగాలేనిది బిజెపితో వెళితే తప్పేముందనిఅజిత్‌పవార్ తన తిరుగుబాటును సమర్థించుకుంటున్నారు. ఎన్సిపిలో విభజన ఉండదని, పార్టీ 1999లో స్థాపించిన తర్వాత తాను కాంగ్రెస్ పార్టీనుంచి ఎన్సీపిలోకి వచ్చినట్లు అజిత్ వెల్లడించడం గమనార్హం.



# 76శాతం డిపాజిట్ల రూపంలో బ్యాంకులకు రూ.2000నోట్లు

**ముంబయి,జులై 3:** ప్రస్తుతం చెలామణీలో ఉన్న రెండువేల రూపాయల నోట్లలో 76శాతం బ్యాంకులకు తిరిగివచ్చాయని, ఎక్కువశాతం డిపాజిట్లరూపంలోనే వచ్చినట్లు రిజర్వ్‌బ్యాంకు వెల్లడించింది. గత మేనెల 19వ తేదీ ఆర్బీఐ రెండువేల రూపాయల నోట్లను చెలామణినుంచి ఉపసంహరిస్తున్నట్లు ప్రకటించింది. సెప్టెంబరు 30వ తేదీవరకూ గడువునిచ్చి డిపాజిట్లు చేసుకోవాలని, లేదా చిన్న నోట్లకు మార్చుకోవాలని మార్గదర్శకాలు జారీచేసింది. బ్యాంకుల నుంచి అందిన సమాచారం మేరకు మొత్తం రెండువేల రూపాయల కరెన్సీనోట్లు ఇప్పటి వరకూ 2.72 లక్షలకోట్లు వచ్చాయని ఆర్బీఐ ప్రకటించింది. జూన్ 30వ తేదీవరకూ భారీ మొత్తంనోట్లు బ్యాంకుల్లో డిపాజిట్లు అయ్యాయని వెల్లడించింది. ఒక్క జూన్ 30వ తేదీ ఒకనకరోజే 0.84 లక్షలకోట్లుగా ఉన్నట్లు వెల్లడించింది. దీన్నిబట్టిచూస్తే మే 19వతేదీనుంచి ఇప్పటివరకూ 76శాతం నోట్లు డిపాజిట్ అయినట్లు తెలుస్తోందన్నారు. ఈమొత్తంలో 87శాతం డిపాజిట్లు రూపంలోను, మిగిలిన 13శాతం ఇతర చిన్ననోట్లకు మార్చుకున్నట్లు తేలింది.

# వారంతా నేరచరితులే.. బెదిరించి అటువైపు తిప్పుకున్నారు: శరద్ పవార్

**ముంబై, జులై 3:** ఎన్సీపీ నేత అజిత్ పవార్ షిండే ప్రభుత్వంలో డిప్యూటీ సిఎంగా బాధ్యతలు స్వీకరించిన అనంతరం ఆ పార్టీ అధినేత శరద్ పవార్ స్పందిస్తూ, మహారాష్ట్రలో జరిగిన రాజకీయ క్రీడా వెనుక అసలు సూత్రధారి ప్రధానమంత్రి నరేంద్ర మోడీనే అంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు. మా



వాళ్లంతా అవినీతిపరులే..వారిపై ఉన్న నేరాలను మాఫీ చేసినందుకు ప్రధానికి కృతజ్ఞతలు తెలపాలని అన్నారు. అధికారం కోసం అర్రులు చాచి అజిత్ పవార్ చాలా పెద్ద తప్పు చేశారని, ఈ రహస్య ఒప్పందం మొత్తం ప్రధాని కన్నుసన్నల్లోనే జరిగిందని ఆరోపించారు ఎన్సీపీ వ్యవస్థాపకుడు శరద్ పవార్. అజిత్ పవార్, ఛగన్ భుజబల్, హాసన్ ముష్రిఫ్‌లతో పాటు మిగిలిన వారిపైన కూడా నేరారోపణలుండడంతో ప్రధాని వారిని బెదిరించి తమ వైపుకు తిప్పుకున్నారని వ్యాఖ్యానించారు. మా పార్టీ నుంచి ఫిరాయింపుకు పాల్పడిన వారందరూ ఆర్థిక నేరాలకు పాల్పడినవారే. కాంగ్రెస్ ఎన్సీపీ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు ఆనాడు నీటి పారుదల శాఖ మంత్రిగా ఉన్న అజిత్ పవార్ అప్పట్లో భారీఎత్తున అవినీతికి పాల్పడినట్లు ఆరోపణలు ఎదుర్కొన్నారు. దేవేంద్ర ఫడ్నవీస్ ప్రభుత్వంలో భాగస్వామి కాక ఒకరోజు ముందు అవినీతి నిరోధక శాఖ ఆయనపై కేసులు ఎత్తివేసిందని శరద్ పవార్ తెలిపారు. ఆయనలాగే ఇరిగేషన్ స్కాములో అదితి తాత్కారే తండ్రి సునీల్ తాత్కారే ఆరోపణలు ఎదుర్కొంటున్నారు. పీడబ్ల్యుడి మంత్రిగా ఉన్నప్పుడు ఛగన్ భుజబల్ కూడా భారీస్థాయిలో మనీలాండరింగ్ చేసి 100కోట్లకుపైగా అవినీతికి పాల్పడ్డారు. ఇక హాసన్ ముష్రి విషయానికి వస్తే తన సొంత కంపెనీ కోసం నిధులు మళ్లించిన కేసులో ముందస్తు బెయిల్ తీసుకుని అరెస్టు కాకుండా తప్పించుకున్నారు. ఆ కేసు ఇంకా విచారణలో ఉంది. మాఫియా డాన్ దావూద్ ఇబ్రహీం సన్నిహితుడు ఇక్బాల్ మీమన్ అలియాస్ మిర్చితో సన్నిహిత సంబంధాల నేపథ్యంలో ఈడీ కేసును ఎదుర్కొంటున్న విషయం విదితమే. వీళ్లంతా నేరస్తులు కాబట్టే ప్రధాని పని సులువైందని ఆరోపించారు ఎన్సీపీ అధినేత. మా పార్టీని విడిచి వెళ్లిన వారిని వదలబోమని పార్టీ విధానాలను అనుసరించి వారిపై రాజ్యాంగబద్ధమైన చర్యలు తప్పక తీసుకుంటామని తెలిపారు.

# అనర్హతవేటు పిటిషన్ అందింది, పరిశీలిస్తున్నాం

## మహారాష్ట్ర స్పీకర్ రాహుల్ నర్వేకర్

**ముంబయి,జులై 3:** మహారాష్ట్ర అసెంబ్లీస్పీకర్ రాహుల్ నర్వేకర్ మాట్లాడుతూ ఎన్సీపీ నేతలుచేసిన అనర్హత పిటిషన్‌పై విచారణచేసి చర్యలు తీసుకుంటామని ప్రకటించారు. అజిత్ పవార్‌తోపాటు ఇతర ఎనిమిది మంది



పార్టీ ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయాలని శరద్‌పవార్ మహారాష్ట్ర స్పీకర్ నర్వేకర్‌కు లేఖలురాసారు. ఏక్‌నాథ్‌షిండే ప్రభుత్వంలో వీరంతా మంత్రులుగా ప్రమాణస్వీకారంచేసిన సంగతి తెలిసిందే. రాష్ట్ర ఎన్సీపీ అధ్యక్షుడు జయంత్‌పాటిల్ మాట్లాడుతూ తమ పార్టీ ఇప్పటికే అజిత్‌పవార్, మరో ఎనిమిది మంది ఎమ్మెల్యేలపై అనర్హత పిటిషన్ దాఖలుచేసిందన్నారు. ఎన్నికల సంఘానికి ఈమెయిల్‌కూడా పంపించామని, అలాగే మహారాష్ట్ర స్పీకర్‌కు పిటిషన్ దాఖలుచేసామని ప్రకటించారు. సోమవారం ఈ విషయమై స్పీకర్ నర్వేకర్ మాట్లాడుతూ తనకు జయంత్‌పాటిల్ దాఖలుచేసిన పిటిషన్ అందినదని ఎన్సీపీ ఎమ్మెల్యేలపై అనర్హత వేటువేయాలని కోరారని, సమగ్ర పరిశీలన తర్వాతనే అవసరమైన చర్యలు తీసుకుంటామని ప్రకటించారు. పిటిషన్‌లో పొందుపరిచిన ఒక్కొక్క అంశాన్ని పరిశీలించి తదుపరి చర్యలకు సిఫారసుచేస్తామన్నారు. అయితే ఎంతమంది ఎన్సీపీ ఎమ్మెల్యేలు అజిత్‌ఫవార్‌కు మద్దతిస్తున్నారన్న సమాచారం కూడా తనవద్ద లేదని ఆయన అన్నారు. ఎన్సీపీ శాసనసభలో తమ పార్టీనేతగా జితేంద్ర అవధ్‌ను నియమిస్తున్నట్లు ప్రకటించింది. ముంబ్రా కాల్వా ఎమ్మెల్యే అయిన అవధ్ ఎన్సీపీ రాష్ట్ర యూనిట్ జయంత్‌పాటిల్‌తనను పార్టీ చీఫ్ విప్‌గాను, పార్టీ శాసనసభా పక్ష నేతగా నియమించారని తెలిపారు.

# మహారాష్ట్ర సిఎం మారబోతున్నారు

## సంజయ్ రౌత్ సంచలన వ్యాఖ్యలు



**ముంబై, జులై 3:** మహారాష్ట్రలో ఒక్కరోజులోనే పరిణామాలు వేగంగా మారిపోయాయి. నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ (ఎన్సీపీ) నేత అజిత్ పవార్ తన వర్గం ఎమ్మెల్యేతో కలిసి బిజెపి-శివసేన ప్రభుత్వంలో చేరడం రాష్ట్ర రాజకీయాలను కీలక మలుపు తిప్పింది. ఏకంగా అజిత్ డిప్యూటీ సిఎంగా ప్రమాణ స్వీకారం చేయడమే కాకుండా తన వర్గం ఎమ్మెల్యేల్లో ఎనిమిది మందికి మంత్రి పదవులు లభించాయి. తాజాగా అజిత్ పవార్ ఎన్డీయే ప్రభుత్వంలో చేరడంపై శివసేన ఎంపీ సంజయ్ రౌత్ ఘాటుగా స్పందించారు. త్వరలోనే మహారాష్ట్ర సిఎం మారనున్నారని వ్యాఖ్యానించారు. ఏక్‌నాథ్ షిండేకు పదవి గండం మొదలైందని, అజిత్ పవార్ త్వరలోనే మహారాష్ట్ర సిఎంగా బాధ్యతలు చేపట్టనున్నారని చెప్పారు. దీంతో షిండే తన పదవిని కోల్పోయే ప్రక్రియ మొదలైందని, ఆయన 16 మంది శివసేన రెబల్ ఎమ్మెల్యేలపై అనర్హత వేటు పడుతుందని అన్నారు. ఈ పరిణామాన్ని ట్రిపుల్ ఇంజిన్ సర్కార్‌గా చూడరాదని, రెండు ఇంజిన్లలో ఒకటి ఫెయిలవుతోందంటూ పేర్కొన్నారు. సంజయ్ రౌత్ మాట్లాడుతూ మహారాష్ట్ర సిఎం మారబోతున్నారు. ఈ విషయాన్ని నేను ఈ రోజు కెమెరా ముందు చెబుతున్నాను. ఏక్‌నాథ్ షిండేను సిఎంగా తొలగిస్తారు. 16 మంది రెబల్ ఎమ్మెల్యేలు కూడా అనర్హత వేటుకు గురవుతారు. పవార్‌కు పట్టాభిషేకం చేస్తారు. శివసేన, ఎన్సీపి, కాంగ్రెస్‌లను బిజెపి విచ్ఛిన్నం చేస్తోంది. అయితే దీని వల్ల బిజెపికి ఎటువంటి ప్రయోజనం లేదు. 2024 ఎన్నికల్లో మేమంతా కలిసే పోరాడుతాం.

ఎన్సీపి నాయకులు అవినీతికి పాల్పడ్డారని మోడీయే చెప్పారు. ఇప్పుడు అదే నేతలను రాజ్‌భవన్‌లో ప్రమాణ స్వీకారం చేయడం షాకింగ్‌గా ఉంది అని పేర్కొన్నారు. ఇదిలా ఉండగా, ఎన్సీపిలో చీలిక ఏర్పడిన విషయం విదితమే. అజిత్ పవార్ తన వర్గం ఎమ్మెల్యేలతో కలిసి అనూహ్యంగా షిండే-బిజెపి ప్రభుత్వంలో చేరడంతో ఆ పార్టీ చీఫ్ శరద్ పవార్‌కు పెద్ద షాక్ తగిలినట్లైంది. అజిత్ పవార్‌తో ఉప ముఖ్యమంత్రిగా, ఛగన్ భుజబల్, దిలీప్ వాల్సె పాటిల్, హాజన్ ముష్రిఫ్, ధనుంజయ్ ముండే, ఆదితీ తట్కారే, ధర్మారావు, అనిల్ పాటిల్, సంజయ్ బాంసోడేతో మంత్రులుగా రాష్ట్ర గవర్నర్ రమేష్ రాజ్‌భవన్‌లో ప్రమాణ స్వీకారం చేయించారు.

ప్రమాణ స్వీకారోత్సవంలో స్పీకర్‌తోపాటు డిప్యూటీ స్పీకర్ నరహరి, ఎన్సీపి కార్యనిర్వాహక అధ్యక్షుడు ప్రఫుల్ పటేల్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం అజిత్ మాట్లాడుదూ, తమ పార్టీలో ఎలాంటి చీలిక లేదని, భవిష్యత్తులో జరిగే ఎన్నికల్లో ఎన్సీపీ పేరుతో, ఎన్సీపీ గుర్తుపైనే పోటీ చేస్తామని అన్నారు. అయితే పార్టీని ధిక్కరించి, ప్రభుత్వంలో చేరినవారిపై చర్యలు తీసుకోవడం ఖాయమని ఎన్సిపి అధ్యక్షుడు శరద్ పవార్ తేల్చిచెప్పారు. త్వరలోనే తగిన నిర్ణయం తీసుకుంటామని అన్నారు.

# త్వరలో పెళ్లికాని వారికి పింఛను హర్యానా వినూత్న స్కీమ్!



**ఛండీగఢ్, జులై 3:** హర్యానా ప్రభుత్వం వినూత్న నిర్ణయం తీసుకుంది. పెళ్లికాని 45-60 యేళ్ల వారికి పింఛను ఇచ్చేలా కొత్త పథకం ప్రవేశపెట్టేందుకు సన్నాహాలు చేస్తోంది. ఈ విషయాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి మనోహార్ లాల్ ఖట్టర్ స్వయంగా వెల్లడించారు. నెల రోజుల్లోగా ఈ పథకంపై నిర్ణయం తీసుకోనున్నట్లు తెలిపారు. కర్నాల్‌లో జరిగిన సంవద్ కార్యక్రమంలో సిఎం ఖట్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఓ 60యేళ్ల పెళ్లి కాని వ్యక్తి మాట్లాడుతూ, పింఛను దరఖాస్తు విషయంలో తాను సమస్యలు ఎదుర్కొంటున్నట్లు చెప్పారు. దీనికి సిఎం బదులిస్తూ' 45యేళ్ల పైబడిని వివాహం కాని మహిళలు, పురుషులకు నెలవారీ పింఛను ఇచ్చేలా కొత్త పథకం తీసుకొచ్చేందుకు సన్నాహాలు మొదలుపెట్టాం. నెలరోజుల్లో ఈ పథకాన్ని అందుబాటులోకి తెచ్చేందుకు ప్రయత్నాలు చేస్తున్నాం' అని తెలిపారు. ఇక వృద్ధాప్య పింఛనును కూడా వచ్చే ఆరు నెలల్లో రూ.3వేలకు పెంచనున్నట్లు సిఎం తెలిపారు. ఈ పథకం అర్హత, ఇతర వివరాలను సిఎం వెల్లడించలేదు. ఎంత పింఛను ఇస్తారన్నది కూడా స్పష్టం చేయలేదు.

# ప్రతి పార్టీ లెక్క చెప్పాల్సిందే ఎన్నికల సంఘం కొత్త ఆన్‌లైన్ పోర్టల్

**న్యూఢిల్లీ, జులై3:** కొత్త ఆన్‌లైన్ పోర్టల్‌ను సోమవారం ప్రారంభించింది కేంద్ర ఎన్నికల సంఘం. ఇకపై ఈ పోర్టల్‌లోనే రాకీయ పార్టీలు తమ ఆర్థిక వివరాలను వెల్లడించాల్సి ఉంటుంది. ఆర్థిక వివరాలతో పాటు ఎన్నికలకు సంబంధించి ఖర్చులు, పార్టీకి వచ్చిన విరాళాలు తదితర వివరాలను ఈ పోర్టల్ ద్వారా అందించవచ్చు. దేశంలో ఎన్నికల ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించే లక్ష్యంతో ఈ పోర్టల్‌ను తీసుకొచ్చినట్లు కేంద్ర ఎన్నికల సంఘం స్పష్టం చేసింది. అక్రమ నిధులను అరికట్టడం, రాజకీయ పార్టీల నిధులు, ఖర్చుల్లో పారదర్శకత, జవాబుదారీతనాన్ని మరింత బలోపేతం చేసే లక్ష్యం పోర్టల్‌ను తీసుకువచ్చినట్లు చెప్పింది. తమ ఆర్థిక నివేదికను ఆన్‌లైన్‌లో ఇవ్వకూడదని భావిస్తే అందుకు గల కారణాలను రాతపూర్వకంగా తెలియజేయాలని, ఆన్‌లైన్‌లో సమర్పించకపోతే నిర్దేశించిన ఫార్మాట్‌లో సిడిలు, పెన్‌డ్రైవ్‌లు, హార్డ్ కాపీ ఫార్మాట్‌లో నివేదికను అందచేయాలని స్పష్టం చేసింది. ఆన్‌లైన్‌లో ఆర్థిన నివేదికలను దాఖలు చేయనందుకు పార్టీ పంపిన సమర్థన లేఖతో పాటు అలాంటి అన్ని నివేదికలను ఆన్‌లైన్‌లో ప్రచురిస్తుందని ఇసి పేర్కొంది.



# రష్యాలో 7 లక్షల మంది ఉక్రెయిన్ చిన్నారులు!

**మాస్కో, జులై3:** ఏడాదిన్నర కాలంగా భీకర దాడులకు పాల్పడుతోన్న రష్యా తమ చిన్నారులను అక్రమంగా తరలిస్తోందని ఉక్రెయిన్ ఆరోపిస్తున్న విషయం తెలిసిందే. ఇదే సమయంలో ఉక్రెయిన్‌లో యుద్ధ ప్రభావిత ప్రాంతాల నుంచి వేల మంది చిన్నారులను రష్యా బలవంతంగా తీసుకెళ్లిపోతోందని అటు అమెరికా కూడా ఆరోపిస్తోంది. ఈ క్రమంలో కీలక విషయం వెలుగులోకి వచ్చింది. ఇప్పటివరకు సుమారు 7 లక్షల మంది చిన్నారులను రష్యా తమ ప్రాంతంలోకి తీసుకువెళ్లినట్లు తేలింది. ఈ విషయాన్ని రష్యా పార్లమెంటు సభ్యుడు ఒకరు వెల్లడించారు. ఇటీవలి కాలంలో 7 లక్షల మంది చిన్నారులు మా వద్ద శరణార్థులుగా ఉన్నట్లు గుర్తించాం. వీరంతా ఉక్రెయిన్‌లో బాంబుదాడుల ప్రభావిత ప్రాంతాల నుంచి వచ్చినవారే అని రష్యా పార్లమెంటు ఎగువసభకు చెందిన గ్రిగోరి కరాసిన్ వెల్లడించారు. ఫెడరేషన్ కౌన్సిల్‌లో అంతర్జాతీయ వ్యవహారాల కమిటీకి చీఫ్‌గా ఉన్న ఆయన ఈ వివరాలు తెలియజేశారు. అయితే యుద్ధ ప్రభావిత ప్రాంతాల్లో తల్లిదండ్రులకు దూరమైన వారితో పాటు అనాథలుగా మారుతోన్న చిన్నారులను రక్షిం చేందుకు తాము ఈ కార్యక్రమం చేపడుతున్నట్లు రష్యా వెల్లడిం చిందని అంతర్జాతీయ వార్తా ఏజెన్సీలు పేర్కొన్నాయి. సైనికచర్య పేరుతో 2022 ఫిబ్రవరిలో ఉక్రెయిన్‌పై రష్యా మొదలు పెట్టిన దండయాత్ర ఇంకా కొనసాగుతూనే ఉంది. ఈ యుద్ధం కారణంగా వేల మంది ప్రాణాలు కోల్పోగా లక్షల మంది నిరాశ్రయులయ్యారు. ఇదే సమయంలో అనేక మందిని రష్యా బలంతంగా తమదేశం తీసుకెళ్లిందనే ఆరోపణలు వచ్చాయి. కేవలం జులై 2022 లోనే 2.6 లక్షల మంది చిన్నా రులను తీసుకెళ్లినట్లు అమెరికా అంచాన వేసింది.

# బోగస్ ఇన్వాయిస్‌లతో రూ.176 కోట్ల ఇన్‌పుట్‌ట్యాక్స్‌క్రెడిట్

## చెన్నైలోనే మాస్టర్‌మైండ్‌ను అరెస్టుచేసిన జిఎస్టీ ఇంటెలిజెన్స్

**చెన్నై,జులై 3:** బోగస్ ఇన్వాయిస్‌లతో ఇన్‌పుట్‌ట్యాక్స్ క్రెడిట్‌లు పొందేందుకు మాస్టర్‌మైండ్‌గా వ్యవహరించిన 34 ఏళ్ల యువకుడిని అధికారులు అరెస్టుచేసారు. కేసు దర్యాప్తులో 176 కోట్ల మేర బోగస్ ఇన్‌పుట్‌క్రెడిట్ పొందినట్లు తెలుస్తోంది. జిఎస్టీ ఇంటెలిజెన్స్ యూనిట్ చెన్నై విభాగం నిర్వహించిన దర్యాప్తులో ఆసక్తికరమైన వివరాలు వెల్లడి అయ్యాయి. నిరుపేదలకు చెందిన ఆధార్ పాన్‌కార్డు వివరాలను పొందారు. వారికి బ్యాంకు రుణాలు ఇప్పిస్తామని నమ్మబలికి వారిపేరుమీద డొల్లకంపెనీలను ఏర్పాటుచేసారు. ఈ మాస్టర్‌మైండ్ ఆధ్వర్యంలోనే ఈబోగస్ కంపెనీలు ఏర్పాటయ్యాయి. మొత్తం 175.88 కోట్ల విలువైన ఇన్వాయిస్‌లు దాఖలుచేసారు. పన్నువిలువలు 973.64 కోట్లరూపాయలకుగాను 175.88 కోట్ల ఇన్‌పుట్ ట్యాక్స్‌క్రెడిట్‌ను చూపించారు. ఈ వ్యక్తితోపాటు మరొకరిని కూడా గతనెల 22వ తేదీ అరెస్టుచేసారు. ఇంటరాగేషన్‌లో మాస్టర్‌మైండ్ వివరాలను పూర్తిగా రాబట్టిన అధికారులు దేశం వీడి వెళుతున్నట్లు సమాచారం అందడంతో బెంగళూరు ఎయిర్‌పోర్టులో తిష్టవేసి మరీ పట్టుకున్నారు. విదేశీ సిమ్‌కార్డులు, మారుమూల ఎవ్వరికీ చిక్కని సాఫ్ట్‌వేర్ వ్యవస్థలను ఆసరాచేసుకుని ప్రత్యేకమైన మొబైల్‌ఫోన్ల సాయంతో ఈ కుట్రలకు పాల్పడుతున్నట్లు తేలింది. అయితే ఐపి అడ్రస్‌ట్రాకింగ్ వ్యవస్థద్వారా వాట్సాప్ చాట్స్, ఇతరత్రా ఏకకాలంలో వివిధ ప్రాంతాల్లో తనిఖీల ద్వారా ఈ వ్యవహారం మొత్తం వెలికి తీయగలిగింది.

# హింసతో అట్టుడికి పోతున్న ఫ్రాన్స్

## తాజాగా వోక్స్‌వ్యాగన్ కార్లను ఎత్తుకెళ్లిన దుండగులు

**పారిస్, జులై 3:** ఫ్రాన్స్‌దేశంలో నాహెల్ అనే 17 ఏళ్ల యువకుడిని పోలీసులు కాల్చి చంపడంతో ఫ్రాన్స్‌లో గతంలో ఎన్నడూలేనంతగా అల్లర్లు చెలరేగాయి. వారం రోజులవుతున్నా ఇప్పటికీ అల్లర్లు సద్దుమణగలేదు. ఆందోళనకారులు పెద్ద ఎత్తున రోడ్లమీదకు వచ్చి ప్రభుత్వ ఆస్తులను తగలబెడుతూ దుకాణాలను లూటీ చేస్తున్నారు. తాజాగా కొన్ని అల్లర ఇమూకలు ఒక కార్‌షోరూంను కొల్లగొట్టిన సంఘటన వెలుగులోకి వచ్చింది. సంఘటన జరిగిన రోజునుంచి నేటివరకూ కూడా ఫ్రాన్స్ రణరంగాన్ని తలపిస్తోంది. ఎక్కడ బడితే అక్కడప్రభుత్వ




ప్రైవేటు ఆస్తులను ధ్వంసంచేస్తున్నారు. ప్రభుత్వం ఇప్పటివరకూ రెండువేలమందికిపైగా అరెస్టులుచేసింది. ఏకంగా 45 వేలమంది పోలీసులను రంగంలోకి దించి కఠిన కార్యాచరణ అమలుచేస్తున్నా నిరసనకారులు ఎక్కడా తగ్గడంలేదు. ఆందోళనకారులు పారిస్‌నగరంలో ఎక్కడికక్కడ దుకాణాల్లోకి చొరబడి చేతికి దొరికిన వస్తువులను తీసుకుని ఉడాయిస్తున్నారు. తాజాగా కొంతమంది నిరసనకారులు అక్కడి వోక్స్‌వ్యాగన్ కార్‌షోరూంను కొల్లగొట్టారు. ఖరీదైన కార్లన్నింటినీ దొంగిలించారు. ఎంతకష్టపడితే ఇలాంటి లగ్జరీ కార్లను కొనడానికి జీవితకాలం సరిపోదనుకున్నారో ఏమోకానీ కార్లన్నింటినీ లూటీ చేసారు. దుండగులు కార్లను ఎత్తుకెళుతున్న విడియో ఒకటి సోషల్‌మీడియాలో ప్రత్యక్షం అయింది. దీనికి కామెంట్ల రూపంలో ఆందోళనకారులు దుకాణాలను లూటీచేస్తోన్న విడియోలను పోస్టుచేసారు.

# విరిగిన చక్రంతో 10 కి.మీ. ప్రయాణించిన రైలు

## ఆందోళనకు గురైన ప్రయాణికులు


**పాట్నా, జులై3:** కొద్దివారాల క్రితం జరిగిన ఒడిభా రైలు దుర్ఘటన గుర్తొస్తే ఇంకా ఒళ్లు జలదరిస్తోంది. తాజాగా బీహార్‌లో ఓ ప్రయాణికుల రైలుకు భారీ ప్రమాదం తప్పింది. విరిగిపోయిన చక్రంతో రైలు 10కి.మీ. ప్రయాణించడమే అందుకు కారణం. బీహార్‌లోని హాజీపూర్, ముజఫర్‌పుర్ రైలు సెక్షన్‌లోని భగవాన్‌పుర్



స్టేషన్ వద్ద ఈ ఘటన జరిగింది. ప్రయాణికులు వెల్లడించిన వివరాల ప్రకారం ముజఫర్‌పుర్ స్టేషన్ నుంచి పవన్ ఎక్స్‌ప్రెస్ ముంబయికి బయలుదేరింది. ఆ తర్వాత ఎస్11 కోచ్‌లో పెద్ద శబ్దాలు వినిపించాయి. వాటిని విన్న ప్రయాణికులు తీవ్ర ఆందోళనకు గురయ్యారు. అప్పటికీ ఎక్స్‌ప్రెస్ వేగంగా ప్రయాణిస్తూనే ఉంది. తర్వాత భగవాన్‌పుర్ రైల్వే స్టేషన్ సమీపానికి వచ్చింది. అప్పటికి శబ్దాలు తగ్గకపోవడంతో అప్రమత్తమైన కొందరు ప్రయాణికులు రైలు చైన్ లాగేసి రైలును ఆపారు. ఆ తర్వాత స్టేషన్ అధికారులకు సమాచారం అందించారు. ఆ శబ్దాల గురించి తెలుసుకున్న అధికారులు ఆ కోచ్‌ను పరిశీలించి కారణం తెలుసుకున్నారు. రైలు చక్రం విరిగిపోవడమే అందుకు కారణమని గుర్తించారు. పవన్ ఎక్స్‌ప్రెస్ చక్రం విరిగిపోయిందని మాకు సమాచారం అందింది. వెంటనే మా బృందం అక్కడికి చేరుకుని మరమ్మతులు నిర్వహించింది అని రైల్వే అధికారి వీరేంద్రకుమార్ వెల్లడించారు. అయితే అదృష్టవశాత్తూ ఎలాంటి ప్రమాదం జరగకపోవడంతో ప్రయాణికులు ఊపిరిపీల్చుకున్నారు.

# పురుషులకూ జాతీయ కమిషన్ - పిటిషన్ విచారణకు సుప్రీం నో

**న్యూఢిల్లీ, జులై3:** దేశంలో పురుషుల పరిరక్షణ కోసం ప్రత్యేకంగా జాతీయ కమిషన్ ఏర్పాటు చేయాలంటూ దాఖలైన పిటిషన్‌ను సుప్రీంకోర్టు తోసిపుచ్చింది. పెళ్లయిన మగవాళ్లలో బలవన్మరణాలు అధికంగా ఉంటున్నాయని, గృహహింసే ఇందుకు ప్రధాన కారణమని పిటిషనర్ చేసిన వాదనను పరిగణనలోకి తీసుకునేందుకు నిరాకరించింది.



న్యాయవాది మహేష్ కుమార్ తివారీ వేసిన వ్యాజ్యాన్ని పరిశీలించిన జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ దీపాంకర్ దత్తా సభ్యులుగా ఉన్న ధర్మాసనం కీలక వ్యాఖ్యలు చేసింది. మీరు నాణేనికి ఒకవైపు ఉన్న అంశాలనే చూపించాలనుకుంటున్నారా, పెళ్లయిన వెంటనే ప్రాణాలు కోల్పోతున్న యువతుల డేటాను ఇవ్వగలరా? ఎవరూ ఆత్మహత్య చేసుకోవాలని అనుకోరు. ఆయా కేసులకు సంబంధించిన వాస్తవాలపై ఇది ఆధారపడి ఉంటుంది అని సుప్రీంకోర్టు ద్విసభ్య ధర్మాసనం వ్యాఖ్యానించింది. ఎన్‌సిఆర్‌బి 2021లో వెలువరించిన నివేదిక ప్రకారం ఆ యేడాది దేశం మొత్తమ్మీద 1,64,033 మంది ఆత్మహత్యలకు పాల్పడ్డారు. వీరిలో పురుషులు 1,18,979కాగా మహిళలు 45,026 మంది, మరో 28 మంది ఇతరులు ఉన్నారు. బలన్మరణాలకు పాల్పడిన 1,18,979 మంది మగవాళ్లలో పెళ్లయినవారు 81,068 మంది ఉన్నారు. ఆత్మహత్యలకు పాల్పడిన 45,026 మంది మహిళల్లో వివాహితులు 28,680 మంది ఉన్నారు. పెళ్లయిన మగవాళ్లలో 33.2 శాతం మంది ఆత్మహత్యకు కుటుంబ సమస్యలు కారణం కాగా, 4.8 శాతం మంది మృతికి వివాహ సంబంధిత వివాదాలు కారణమని పిటిషనర్ మహేష్ కుమార్ తివారీ పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో పెళ్లయిన మగవాళ్లలో ఆత్మహత్యలను నివారించడానికి గాను గృహహింసపై పురుషులు ఇచ్చే ఫిర్యాదులను నమోదు చేసుకునేలా జాతీయ మానవ హక్కుల కమిషన్‌కు ఆదేశాలివ్వాలని పిటిషనర్ మహేష్‌కుమార్ తివారీ సుప్రీంకోర్టును అభ్యర్థించారు. వివాహం, కుటుంబ సమస్యలతో ఆత్మహత్యలకు పాల్పడే పురుషులకు సంబంధించి తగు అధ్యయనం నిర్వహించి ఇవేదిక అందించేందుకు లా కమిషన్‌ను ఆదేశించాలని కోరారు. ఆ నివేదిక ఆధారంగా పురుషుల కోసం జాతీయ కమిషన్ ప్రత్యేకంగా ఏర్పాటు చేసేలా ప్రభుత్వానికి ఉత్తర్వులివ్వాలని పిటిషనర్ విజ్ఞప్తి చేసినప్పటికీ సుప్రీంకోర్టు మాత్రం వీటిని పరగణనలోకి తీసుకునేందుకు నిరాకరించింది.

# క్రిమియా చీఫ్‌పై హత్యకు కుట్ర భగ్నంచేసిన రష్యా

**క్యీవ్,జులై 3:** రష్యా స్వాధీనంచేసుకున్న క్రిమియా చీఫ్ హత్యకు కుట్రజరిగిందని రష్యా ఫెడరల్ సెక్యూరిటీ బ్యూరో వెల్లడించింది ఇందుకు సంబంధించి ఒక అనుమానితుడిని అదుపులోకి తీసుకున్నట్లు ఆదేశ అధికార వార్తాసంస్థ వెల్లడించింది. ఉక్రెయిన్‌స్పెషల్ సర్వీసెస్ ఆధ్వర్యంలో ఈ హత్యాయత్నం జరిగినట్లు రష్యా మీడియా టాస్ ఆరోపించింది. రిపబ్లిక్ ఆఫ్‌క్రిమియా హెడ్ సెర్గీ అకన్యోవ్ హత్యకు కుట్రజరిగిందని, ఆకుట్రను భగ్నంచేసారని వెల్లడించింది. ఉక్రెయిన్ సెక్యూరిటీ సర్వీస్ ఎస్‌బియు అధికారులచేత నియమితుడయిన 1988లో జన్మించిన రష్యా జాతీయుడిని అరెస్టుచేసినట్లు వెల్లడించింది.

# జగనన్న సురక్ష పథకంలో ఎమ్మెల్సీ జయమంగళ



కైకలూరు జులై 3 (ప్రభాతవార్త): మండలంలోని శృంగవరప్పాడు గ్రామ సచివాలయ పరిధిలో రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకముగా నిర్వహిస్తున్న జగనన్న సురక్ష పథకంలో సోమవారం శాసనమండలిసభ్యులు జయమంగళ వెంకటరమణ పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్సీ జయమంగళ మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చిన వెంటనే ఎన్నికలలో ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చే దిశగా ఇప్పటివరకు 99 శాతం హామీలను అమలు చేశారన్నారు. అంతేకాకుండా ప్రభుత్వ పాలనను ఇంటి ముంగిటకు తీసుకొచ్చేందుకు వాలంటీర్ వ్యవస్థను, సచివాలయ వ్యవస్థను అమలు చేస్తున్నారని అన్నారు. ప్రభుత్వ కార్యాలయాలు చుట్టూ ప్రజలు అనేక వ్యయ ప్రయాసాలు పడి తిరగనవసరం లేకుండా వాలంటీర్ నేరుగా తనకు కేటాయించిన 50 కుటుంబాల వద్దకు వెళ్లి ప్రభుత్వ ఫలాలను ఆ కుటుంబాలకు అందిస్తున్నారని పేర్కొన్నారు. దేశంలో ఏ రాష్ట్రంలో కూడా ఇటువంటి వ్యవస్థ లేదని, కేవలం ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి వల్లనే మన రాష్ట్రంలో ఈ వ్యవస్థలు నడుస్తూ ప్రజలకు మెరుగైన సేవలను అందిస్తున్నాయని అన్నారు. అయితే ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఇంతటితో తృప్తి పొందలేదని, అందుకే జగనన్న సురక్ష పథకాన్ని ప్రవేశపెట్టి 28 రోజులు పాటు కార్యక్రమాన్ని కొనసాగించే విధంగా చర్యలు తీసుకోవడం జరిగిందని అన్నారు. ఈ పథకంలో 11 సేవలను ప్రజలు సద్వినియోగం. చేసుకోవాలని, ధ్రువీకరణ పత్రాలు, ఇన్కమ్, ఫ్యామిలీ కార్డు, కౌలు రైతులకు కార్డులు, ఆధార్ లో ఫోన్ నెంబర్ మార్పు , మరణాల ధ్రువీకరణ పత్రాలు లాంటి సేవలు ఉన్నాయని వీటిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కేవలం అవసరమైనప్పుడు మాత్రమే సర్టిఫికెట్లను తెచ్చుకోకుండా ముందుగానే సర్టిఫికెట్ లు తెచ్చుకుని ఇంట్లో భద్రపరచుకోవాలని ఆయన కోరారు. ఈ పథకం వల్ల ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందని ఇందులో ఎటువంటి సందేహం లేదని ఆయన పేర్కొన్నారు. అనంతరం సర్టిఫికెట్లు అందజేసి మొక్కలు నాటారు. కార్యక్రమంలో ఎంపీపీ అడవి వెంకట కృష్ణమోహన్, జడ్పీటీసీ కురేళ్ళ బేబీ, సర్పంచ్ ఘంటసాల భాగ్యలక్ష్మి జగన్నాథం , ఎంపీటీసీ ఘంటసాల నాగమణి రామారావు, మండల సర్పంచుల ఫారం అధ్యక్షులు చేరుకువాడ బలరామరాజు, మండల పార్టీ అధ్యక్షులు తామరకొల్లు సర్పంచ్ భట్రాజు శివాజీ, పెంచుకలమర్రు గ్రామ సర్పంచ్ జయమంగళ కాసులు, వివిధ శాఖ ల అధికారులు, వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

పశ్చిమగోదావరి,ఏలూరు వార్త



## సమస్య పరిష్కారం లో జాప్యం ఉండకూడదు :కలెక్టర్ ప్రశాంతి



భీమవరం జూలై 3 ప్రభాతవార్త :అర్జీల పరిష్కారంలో జాప్యం లేకుండా నాణ్యమైన విధంగా పరిష్కరించాలని అధికార్లను జిల్లా కలెక్టరు ప్రశాంతి ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టరేటు స్పందన సమావేశ మందిరంలో నిర్వహించిన స్పందన కార్యక్రమానికి జిల్లా నలుమూలల నుండి తమ సమస్యలు పరిష్కారానికి వచ్చిన ప్రజల నుంచి జిల్లా కలెక్టరు వినతులను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు మాట్లాడుతూ ప్రజల నుండి వచ్చిన అర్జీలను గడువులోగా పరిష్కరించే విధంగా జిల్లా, మండల స్థాయి అధికారులు చర్యలు తీసుకోవా లన్నారు. స్పందనలో అందిన అర్జీలను రీఓపెన్ కాకుండా స్పష్టతతో పరిష్కరించాలని కలెక్టరు అధికారులను సూచించారు. స్పందన పరిష్కారం చేసేటప్పుడు ఫిర్యాదుదారునితో మాట్లాడుతున్న ఫోటో అప్ లోడ్ చేయాలని,సమస్య పరిష్కారం కాకముందు ఉన్న ఫోటో , పరిష్కారం అయిన తర్వాత ఫోటోలు అప్ లోడ్ చేయని ధర ఖాస్తు పరిష్కరించబడినదిగా పరిగ ణనలోకి తీసుకోవడం జరగదని జిల్లా కలెక్టరు శ్రీమతి పి.ప్రశాంతి అన్నారు. ఈరోజు నిర్వహించిన స్పందన కార్యక్రమంలో 259 దరఖాస్తులు వచ్చాయి. వాటిలో కొన్ని పిర్యాదులు ఇలా ఉన్నాయి. ఏ పాలకోడేరు మండలం. కుముదవల్లి గ్రామం కట్టా దుర్గా పార్వతి. మూడు సంవత్సరాల నుంచి క్యాన్సర్ వ్యాధితో బాధపడుతూ హాస్పిటల్స్ కి చాలా డబ్బులు అయ్యాయి. నాకు ఆర్థిక సహాయం చేసి ఇంటి స్థలము మంజూరు చేయండి. ఏ పెంటపాడు మండలం.పడమర విప్పర్రు గ్రామం. భీమాల నాగేశ్వరరావు నాకు 88 సెంట్లు పంట భూమి ఉంది. నా భూమి వెబ్ ల్యాండు నందు చేర్చి న్యాయం చేయండి. ఏ భీమవరం మున్సిపాలిటీ. చిన్న రంగడిపాలెం నివాసి. జుత్తిగ పరమేశ్వర రావు. నా పొలం చుట్టూ ఆనుకుని రొయ్యల చెరువులు త్రవ్వుచున్నారు. నా పంట నాశనం అవుతుంది కనుక విచారణ చేసి న్యాయం చేయండి. ఏ చీకట్ల కృప కృష్ణ ప్రసాదు పాలకొల్లు మున్సిపాలిటీ. లాక్ పేట నివాసి నా భూమికి టైటిల్ డీడ్ , పాస్ బుక్ ఇప్పించి వలసినదిగా కోరుచున్నారు. ఏ నంబు సురేష్ బాబు పోడూరు మండలం. పోడూరు గ్రామం. ఆస్తి పంపకాలు, కుటుంబ తగాదాలు ఉన్నాయి. మాకు రక్షణ కల్పించి న్యాయం చేయగలరని కోరుచున్నారు. స్పందన కార్యక్రమంలో జిల్లా జాయింటు కలెక్టరు ఎస్.రామ్ సుందర్ రెడ్డి, డిఆర్ వో శ్రీమతి కె.కృష్ణ వేణి, జిల్లా పంచాయతీ శాఖ అధికారి జివికె మల్లి ఖార్జునరావు, జిఎస్ డబ్ల్యూఓ కెసిహెచ్ అప్పారావు, డియస్ పి.బి శ్రీనాథ్, ట్రైనీ డిప్యూటీ కలెక్టరు దేవరకొండ అఖిల పాల్గొని ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, వయో వృద్ధుల ట్రిబ్యునల్ మెంబరు మెళ్ళం దుర్గా ప్రసాదు, తదితరులు పాల్గొన్నారు.

# అమ్మ ఒడి పథకం ద్వారా 26 కోట్లు పంపిణీ

## - లింగన బోయిన చర్ల సభలో ప్రసాద్ రాజు







నరసాపురం రూరల్ ప్రభాతవార్త : అమ్మఒడి పేద విద్యార్థులకు బాసటగా నిలుస్తుందని రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు అన్నారు . సోమవారం నరసాపురం మండలం ఎల్ బి చర్ల గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగిన నాలుగో విడత అమ్మఒడి కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, నరసాపురం నియోజకవర్గంలో నాలుగో విడత అమ్మఒడి పథకం ద్వారా 18 వేల మంది తల్లుల ఖాతాల్లో 26 కోట్ల రూపాయలు జమ చేశామని వివరించారు. ప్రపంచస్థాయి పోటీని తట్టుకునేలా విద్యార్థులను తీర్చిదిద్దేందుకు సీఎం వైఎస్ జగన్ ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారు. ప్రభుత్వ విద్యార్థులకు టోఫెల్ పరీక్షల నిర్వహణకు సిద్ధమయ్యారని ఆయన తెలిపారు. విద్యారంగంలో విప్లవాత్మక సంస్కరణలు తీసుకురావడం వల్ల మట్టి నుంచి మాణిక్యాలు బయటకు వస్తున్నారని అన్నారు.గత ప్రభుత్వంలో పేద కుటుంబాలలో పిల్లలు చదువుకునే ప్రోత్సాహకాలు కల్పించకపోవడం వల్ల విద్యార్థులు తమ విద్యను ప్రాథమిక దశలోనే దూరమై 5000 పాఠశాలలు మూసివేసారని ఆయన అన్నారు. విద్యారంగంలో విప్లవాత్మక మార్పులను తీసుకువచ్చి ప్రభుత్వ పాఠశాలలు కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా పోటీ పడేలా మార్చి చూపించిన ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి కే దక్కిందని అన్నారు. ఇంతవరకు నియోజకవర్గంలో ఒక్క జూనియర్ కళాశాల కూడా మంజూరు చేయించని గత ప్రభుత్వం పాలకులు ఈ ప్రభుత్వం పై విమర్శలు చేయడం సబబు కాదన్నారు. ఈ ప్రభుత్వం వచ్చిన తర్వాత నరసాపురం నియోజకవర్గంలో నాలుగు జూనియర్ కళాశాలలు, ఆక్వా యూనివర్సిటీ, మెడికల్ కాలేజీ మన ప్రాంతంలోనే మంజూరు చేసుకున్నామని అన్నారు. త్వరలోనే ఒక డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయనున్నామన్నారు. ఎల్ బి చర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రభుత్వ జూనియర్ కళాశాల త్వరలోనే ప్రారంభం చేస్తామని ఆయన తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా 7 మెడికల్ కాలేజీలు దివంగత నేత వైయస్ రాజశేఖర్ రెడ్డి తీసుకువస్తే ఆయన తనయుడు రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి 17 మెడికల్ కాలేజీలు తీసుకువచ్చారని తెలిపారు. పేద రాష్ట్రంగా విడిపోయిన ఆంధ్రప్రదేశ్, ఈ నాలుగు సంవత్సరాల ప్రభుత్వ పాలనలో ధనిక రాష్ట్రాలతో దీటుగా పోటీ పడుతూ ఎదుగుతుందన్నారు. గోరుముద్ద పథకం ద్వారా పిల్లలకు పౌష్టిక ఆహారాన్ని ప్రభుత్వం కల్పిస్తుందని ఆయన అన్నారు. గతంలో తల్లితండ్రులు తమ పిల్లల్ని చదివించాలన్న తపన ఉన్న ఆర్థిక పరిస్థితుల వల్ల విద్యకు దూరం చేసి పనులకు పంపేవారు, రాష్ట్ర ముఖ్యమంత్రి అమ్మఒడి పథకాన్ని ప్రవేశపెట్టి తల్లుల ఖాతాలో 1500 రూపాయలు జమ చేసి పేద కుటుంబాలకు ప్రోత్సాహం అందించారు. అందువల్ల ఈ నాలుగు సంవత్సరాలలో ప్రతి విద్యార్థి పాటశాలకు వెళ్తున్నారని ఆయన అన్నారు. రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలలో చదివిన విద్యార్థులే స్టేట్ ర్యాంకులలో ప్రథమ స్థానంలో నిలుస్తున్నారని ఆయన అన్నారు. ఎంపీపీ చైర్మన్ పెంద్ర వీరన్న మాట్లాడుతూ ఒక కుటుంబం ఆర్థికంగా స్థిరపడాలంటే అది విద్యతోనే సాధ్యమవుతుందని భావించి రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి విద్యా రంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకువచ్చారని ఆయన అన్నారు. ప్రభుత్వ పాటశాలలో ఆంగ్ల మాధ్యమం విద్య బోధన ప్రవేశపెట్టి విద్యా రంగంలో మరో ముందడుగు వేసిన ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కే దక్కిందన్నారు. విద్యార్థిని, విద్యార్థులు మాట్లాడుతూ ప్రస్తుత పోటీ ప్రపంచంలో ఆంగ్ల మాధ్యమం చాలా ముఖ్యమని రాష్ట్ర ముఖ్యమంత్రి వై యస్ జగన్ మోహన్ రెడ్డి మామయ్య ప్రభుత్వ పాఠశాలల్లో ఆంగ్ల మాధ్యమంలో విద్యాబోధనకు అవకాశం కల్పించడం మా అదృష్టంగా భావిస్తున్నామని ఒక విద్యార్థిని, విద్యా రంగంలో వివిధ పథకాలకు నాంది పలికి విద్యకు చక్కని ప్రోత్సాహకం కల్పించారని మరో విద్యార్థిని, రాష్ట్ర ముఖ్యమంత్రి తీసుకువచ్చిన విద్యాసంస్కరణలు దేశానికే మన రాష్ట్ర ఆదర్శంగా నిలిచిందని ఒక విద్యార్థి, విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు బాటలు వేసిన ఘనత మా జగన్ మామయ్య కే దక్కుతుందని అని మరో విద్యార్థి తమ మనస్సు లోని మాటలను విద్యార్థిని విద్యార్థులు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ గుబ్బల రాధాకృష్ణ, జడ్పిటిసి బొక్క రాధాకృష్ణ, ఎంఈఓ పి పుష్పరాజ్యం, హెచ్ఎం పి సత్యనారాయణ, నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

## తణుకు 5 వ వార్డ్ లో మంత్రి కారుమూరి



తణుకు , అత్తిలి – ప్రభాత వార్త : తణుకు పట్టణంలో గతంలో ఎన్నడూ లేనివిధంగా పేదలకు ఇండ్ల స్థలాలు ఇచ్చిన ఘనత తమ ప్రభుత్వానిదే అని రాష్ట్ర పౌర సరఫరాల శాఖా మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు అన్నారు .గడప గడప కు మన ప్రభుత్వం కార్యక్రమం క్రింద తణుకు 5 వ వార్డులో మంత్రి పర్యటించారు . ఈ సందర్భంగా ప్రభుత్వం అందచేసిన సంక్షేమ పథకాలు ఏ మేరకు లబ్ది దారులకు అందినదీ తెలుసుకున్నారు .అమ్మవడి , రైతు భరోసా , విద్యా దీవెన తదితర పథకాలను తమ ప్రభుత్వం అందచేస్తోందన్నారు . వ్యవసాయానికి మీటర్లు బిగించాలని కేంద్రం ఆదేశిస్తే ప్రభుత్వ ఖర్చుతో మీటర్లు ఏర్పాటుచేస్తున్నట్లు మంత్రి తెలిపారు .ఏమి తెలియని లోకేష్ పీకండి అనటం తగదన్నారు .చట్టాన్ని తనచేతుల్లోకి తీసుకోవాలని భావిస్తే ప్రజలు ఉరుకోరన్నారు. వైసీపీ టౌన్ అధ్యక్షుడు మంగెన సూర్య , చిట్టూరి సుబ్బారావు మెహర్ అన్సారీ తదితరులు పాల్గొన్నారు.

## సాయినాధుని ఆశీస్సులు అందరిపై ఉండాలి
## గారపాటి చౌదరి





ప్రభాతవార్త–ఏలూరు : సాయినాధుని ఆశీస్సులు ప్రజలందరిపై మెండుగా ఉండి సంపూర్ణ ఆయురారోగ్యాలతో జీవించాలని తపన ఫౌండేషన్ వ్యవస్థాపకులు, బిజెపి ఏలూరు పార్లమెంట్ కన్వీనర్ గారపాటి సీతారామాంజనేయ చౌదరి ఆకాంక్షించారు. గురుపౌర్ణమి సందర్భంగా ఏలూరు రెండో డివిజన్ పరిధిలో శ్రీరామానగర్ ప్రాంతంలో ఉన్న ఏసుపాదపురంలో గల శ్రీ సాయి జగద్గురు ధ్యాన మందిరాన్ని సీతారామాంజనేయ చౌదరి, రేణుక దంపతులు దర్శించుకుని సాయిబాబాకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు గారపాటి చౌదరి దంపతులను ఘనంగా సత్కరించారు. అనంతరం ఆలయం వద్ద ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని గారపాటి చౌదరి చేతుల మీదుగా ప్రారంభించారు. పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చి స్వామివారి ప్రసాదాన్ని స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఏలూరు జనసేన నియోజకవర్గం ఇంచార్జ్ రెడ్డి అప్పలనాయుడు, మాజీ డిప్యూటీ మేయర్ శిరిపల్లి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## అర్హాత ఉన్న ప్రతి ఒక్కరికి లబ్ధి అందించడమే
## జగనన్న సురక్ష కార్యక్రమం లక్ష్యం జెసి లావణ్య



ప్రభాతవార్త–ఏలూరు : అర్హత ఉన్న ఏ ఒక్కరూ లబ్ది అందకుండా మిగిలిపోకూడదన్న ఉద్దేశ్యంతో ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్ రెడ్డి జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ప్రారంభించారని జిల్లా జాయింట్ కలెక్టర్ బి. లావణ్య వేణి తెలిపారు. సోమవారం పెదవేగి మండలం కవ్వగుంట గ్రామంలో ప్రజా ప్రతినిధులు, అధికారులతో కలిసి జగనన్న సురక్ష కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమం ద్వారా వార్డు సచివాలయం పరిధిలో ప్రజలకు అందిస్తున్న సేవలను పరిశీలించారు. జూన్ 24 నుండి జూన్ 30 వరకు వారం రోజులుగా వార్డు వాలంటీర్లు ఇంటింటా సర్వే నిర్వహించి ప్రభుత్వ సంక్షేమ పథకాలు, వివిధ రకాల సర్టిఫికెట్లకోసం ప్రజల నుండి ధరఖాస్తులు స్వీకరించారు. ఈ ధరఖాస్తులను జగనన్న సురక్ష ప్రత్యేక శిబిరం ద్వారా పరిష్కరిస్తున్న తీరును జిల్లా జాయింట్ కలెక్టర్ లావణ్య వేణి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో భాగంగా కొందరికి సర్టిఫికెట్లు అందజేశారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ జగనన్న సురక్ష పథకాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. జనన, మరణ, కుల, ఆదాయ, కుటుంబ, వివాహ ధృవీకరణ పత్రాలు, మ్యుటేషన్లు, ఆధార్ కు ఫోన్ కు అనుసంధానం, సిసిఆర్ సి కార్డులు, కొత్తరేషన్ కార్డు లేదా విభజన, కుటుంబ వివరాలులో మార్పువంటి సర్టిఫికెట్లు, జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా ఉచితంగా అందించడం జరుగుతుందన్నారు. కులం, మతం, వర్గం, పార్టీలతో సంబంధం లేకుండా నూరుశాతం సంతృప్తి స్థాయిలో అత్యంత పారదర్శకంగా సంక్షేమ పథకాలు, ప్రభుత్వ సేవలు అందించాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని ప్రవేశపెట్టినట్లు ఆమె పేర్కొన్నారు. అనంతరం జాయింట్ కలెక్టర్ మొక్కలు నాటే కార్యక్రమంలో పాల్గొన్నారు. పిమ్మట అదే గ్రామంలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్నం భోజన పథకాన్ని జాయింట్ కలెక్టర్ ప్రజా ప్రతినిధులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా వండిన పదార్థాలను స్వయంగా పరిశీలించి ఉపాధ్యాయులతో మాట్లాడుతూ ప్రభుత్వం విద్యాభివృద్ధికి ఎంతగానో కృషి చేస్తుందని దీనిని దృష్టిలో పెట్టుకొని ఉపాధ్యాయులు, విద్యార్ధులకు ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను అందించే విధంగా కృషిచేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, అధికారులు, సచివాలయం సిబ్బంది, వాలంటీర్లు, తదితరులు పాల్గొన్నారు.

# కిలో బీరకాయలు వంద రూపాయలు
## వర్షాభావంతో గడ్డు పరిస్థితి



నరసాపురం – ప్రభాతవార్త : తెలంగాణాలో రోజూ వర్షంపడుతోంది. కొన్ని ప్రాంతాల్లో కుంభవృష్టిగా కురుస్తోంది. అయితే కోస్తా తీరప్రాంతంలో మాత్రం వడగాల్పులు శాపంలాపట్టుకున్నాయి. సోమవారం కాసిన ఎండకు ప్రజలు ఠారెత్తిపోయారు. సాయంత్రానికి కొన్ని ప్రాంతాల్లో చల్లబడింది. జూలై నెల వచ్చినా వర్షాలుపడకపోవడంతో కాయగూరల ధరలు ఒక్కసారిగా ఆకాశానికి లేచాయి. ఇక ఆంధ్రాలోనూ అటు తెలంగాణాలోనూ కూడా కాయగూరలు దొరకడమే కష్టంగావుంది. బీరకాయలు కిలో వందరూపాయలున్నా మంచివి దొరకడంలేదు. పచ్చిమిర్చి అల్లం ధరలు గత రెండునెలల నుంచి ఆల్టైమ్ రికార్డులా అమ్ముడవుతున్నాయి. వంకాయలు, బెండకాయలు తదితర కాయగూరలు యాభైలుదాటాయి. కాయగూరల ధరలు అదుపులోకిరావాలంటే వర్షాలుపడకతప్పదని కూరలు పండించే రైతులు చెబుతున్నారు.





## మరమ్మత్తుల్లేక సార్వాకు తిలోదకాలు - దర్నాచేసిన దేశం నేతలు

పాలకొల్లు – ప్రభాతవార్త : పంటకాలువలు మురుగు కాలువలు స్లూయిజ్లు మరమ్మత్తులు చేయకపోవడంతో డెల్టాలో రైతులు సార్వాపంటకు దూరంగావుండే పరిస్థితి ఏర్పడిందని పాలకొల్లు ఎమ్మెల్యే నిమ్మల రామానాయుడు అన్నారు. సోమవారం స్థానిక సబ్కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించి సబ్కలెక్టర్ సూర్యతేజకు వినతిపత్రం ఇచ్చారు. ఈ ప్రాంత సమస్యలను ఆయనకు వివరించారు. గత సంవత్సరంలో వరుసగా వచ్చిన వరదల వల్ల ఇరిగేషన్ సిస్టమ్ పూర్తిగా దెబ్బతిన్నదని అప్పట్లో సీజన్లో పనులుచేస్తామని చెప్పిన నాయకులు అధికారులు ఈ ఏడాది ఏ పనులు చేపట్టలేదన్నారు. కనీసం లాకు తలుపులకు గ్రీజుపెట్టే దిక్కుకూడాలేదన్నారు. ప్రభుత్వ అసమర్థత వల్ల పంటభూములు గ్రామాలు ముంపునకు గురయ్యే పరిస్థితి ఏర్పడిందని ఆందోళన వ్యక్తంచేసారు. పంటపండిస్తే ధాన్యం కొసాల్సివస్తోందని ప్రభుత్వం పరోక్షంగా వ్యవసాయాన్ని నీటి ముంపునకు వదిలేసిందని ఎద్దేవాచేసారు. దీనివల్ల వ్యవసాయ కూలీలకు పనిలేక మరింత నిరుద్యోగం ఏర్పడుతుందన్నారు. ప్రస్తుతం కాలువల్లో 180 క్యూసిక్కుల నీరు ఉండవలసివుండగా కేవలం 80 క్యూసిక్కుల నీరు మాత్రమే ఉండడం దారుణమైన పరిస్థితికి అద్దంపడుతోందన్నారు. రాపాక, జున్నూరు,చించినాడ, దిగమర్రు కాలువలు నీరులేకపోవడంతో ఆకుమడులు వేసుకోలేని దుస్థితిలో రైతులున్నారన్నారు. ప్రభుత్వం తన విధానాన్ని రైతులకు బహిరంగంగా వెల్లడించాలని లేకపోతే పంట పెట్టుబడిపెట్టి అప్పులుపాలై రైతులు నష్టపోతారన్నారు. నరసాపురం నియోజకర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్



పొత్తూరి రామరాజు పాలకొల్లు, నరసాపురం ప్రాంత రైతులు ఈ ధరాన్నలో పాల్గొన్నారు. రైతుల సమస్యలను సబ్కలెక్టర్ పూర్తిగా విన్నారు.

## సుబ్బారాయుడి గుడి నూతన నిర్మాణానికి నిధులు మంజూరు..
### ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్



.భీమవరం జులై 3 ప్రభాతవార్త : రెండో పట్టణంలోని శ్రీ రామలింగేశ్వర స్వామి వారి ఆలయం (సుబ్బారాయుడి గుడి) నూతన నిర్మాణానికి సంబంధించి రు కోటి 50 నిధులను ప్రభుత్వం సిజిఎఫ్ నుండి మంజూరు చేసినది ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ తెలిపారు. ఆలయ నూతన నిర్మాణానికి నిధులు మంజూరు చేయించిన ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ ను ఆలయ పాలకవర్గం సోమవారం స్థానిక క్యాంపు కార్యాలయంలో కలిసి కృతజ్ఞతలు తెలిపింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయం శిథిలావస్థకు చేరుకుంటున్న నేపథ్యంలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి , దేవాదాయ శాఖ మంత్రి కొట్టు సత్యనారాయణల దృష్టికి ఈ విషయాన్ని తీసుకెళ్లగా వారు వెంటనే స్పందించి కోటి 50 లక్షల నిధులను మంజూరు చేయించడం జరిగిందని అన్నారు. త్వరలోనే నూతన ఆలయ నిర్మాణానికి సంబంధించిన పనులు ప్రారంభించే విధంగా చర్యలు తీసుకుంటామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో డి కృష్ణంరాజు, పాలకవర్గం కోరిశె లక్ష్మీనారాయణ,దాలా అప్పన్న, ఉయ్యూరి సత్యవతి, గుండు రమణ, సోమనాథం, నిమ్మల బాలసుబ్రమణ్యం , వేండ్ర లక్ష్మి, ధనాల లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## ముత్యాలపల్లిలో ఘనంగా మెకానిక్ డే



మొగల్తూరు జులై 3 ప్రభాతవార్త : మండలం లోని ముత్యాల పల్లి గ్రామంలో బండి నా ముత్యాలమ్మ మోటార్ సైకిల్ మెకానిక్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రపంచ మెకానిక్ డే ను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేకును కోసి ప్రజలకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గ్రామంలో ద్విచక్ర వాహనాలతో ప్రదర్శన చేశారు. అనంతరం నరసాపురం ఆర్టీవో కార్యాలయానికి ప్రదర్శనగా వెళ్లారు ఆయా కార్యక్రమాల్లో ఆ సంఘం మండల శాఖ అధ్యక్షుడు దొమ్మేటి రాంబాబు, కార్యదర్శి మారెళ్ళ ముత్యాలరావు,ఉపాధ్యక్షుడు షేక్ బాబీ, వీరవల్లి రమేష్, బొరుసు బ్రహ్మాజీ, వీర రాజేష్, ఎం విజయ్, కడలి గోపాలకృష్ణ, ఈవన నాగేశ్వరరావు, బళ్ళ సూరిబాబు పలువురు సభ్యులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయులకు సత్కారం



జంగారెడ్డిగూడెం-ప్రభాతవార్త : జంగారెడ్డిగూడెం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో సోమవారం గురుపూర్ణిమ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తమ సర్వీసులో ఉత్తమ సేవలందించిన రిటైర్డ్ ఉపాధ్యాయులు టీవీ.రామకృష్ణ, దివి విజయసారథి, సయ్యద్ జాన్, కేఎస్ఎస్.సుశీలావతిలను సత్కరించారు. అనంతరం జరిగినసభలో లయన్స్ క్లబ్ యూత్ క్యాంప్స్ జిల్లా చైర్మన్ పంతగాని వెంకన్న మాట్లాడుతూ తల్లిదండ్రులు తర్వాత ప్రతీ మనిషిజీవితంలో అంతటి విశిష్టత కలిగిన వ్యక్తి కేవలం గురువు మాత్రమేనని కొనియాడారు. భారతీయ సాంప్రదాయం ప్రకారం గురుపూర్ణిమ రోజున గురువులను సత్కరించుకోవడం ఆనంద దాయకమన్నారు. సమాజానికి ఉత్తమ పౌరులు అందించడంలో ఉపాధ్యాయులు కృషి అమోఘమన్నారు. లయన్స్ క్లబ్ అధ్యక్షుడు కన్నం హనుమంతరావు, సీనియర్ నాయకులు అట్లూరి సురేష్, మద్దిపాటి నాగేశ్వరరావు, డాక్టర్ కాకర్ల రామచంద్రబాబు, కార్యదర్శి కొండపల్లి పండు, మాజీ అధ్యక్షుడు బవిరిశెట్టి మురళీకృష్ణ, నంబూరి రామచంద్రరాజు,మారుమూడి మధు తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్ప స్వామి ఆలయంలో గురుపూర్ణిమ వేడుకలు




జంగారెడ్డిగూడెం-ప్రభాతవార్త: మండలంలోని గుర్వాయిగూడెంలో వేంచేసియున్న అయ్యప్ప స్వామివారి దేవస్థానం ఉపాలయమైన దత్తాత్రేయ స్వామివారి మూల విరాట్‌కు గురుపూర్ణిమ సందర్భంగా సోమవారం అర్చకులు గూడూరు వెంకటశివరామకృష్ణ ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాలు, అమ్మవారికి అభిషేకాలు నిర్వహించారు. కమిటి అధ్యక్షుడు తమ్మిన వెంకటేశ్వరరావు, నెక్కలపూడి సూర్యచంద్రరావు, గుంట్ల వెంకటేశ్వరరావు (ఏడుకొండలు), శ్రీనివాసరెడ్డి, రొక్కం కృష్ణారావు, ఆలయ అభివృద్ధి కమిటి చైర్మన్ చామర్తి శ్రీరాములు, మద్ది ఆలయ కార్యనిర్వహణ అధికారి ఆకుల కొండలరావు పాల్గొన్నారు.

## నాపై దాడి చేద్దామని చూస్తున్నారు



కొంతమందివ్యక్తులు నాపై దాడి చేద్దామని చూస్తున్నారని నాకు ప్రాణహాని ఉందని మండల బిజెపి పార్టీ అధ్యక్షులు కుర్ర వెంకట సుబ్రహ్మణ్యేశ్వర వరప్రసాద్.?......... లింగపాలెం ప్రభాతవార్త జూలై 3.... లింగపాలెం మండలం ధర్మాజీ గూడెం బస్టాండులో ఎండాకాలం వచ్చినా వర్షాకాలం వచ్చిన కూర్చోవడానికి నుంచోటానికి కూడా గుప్పెడి స్థలం లేక ప్రయాణికులు పలు ఇబ్బందులు పడుతున్నారని తాను చేస్తున్న కృషిని తట్టుకోలేక కొందరు వ్యక్తులు ఆక్రమణదారులు దాడి చేయించేందుకు సిద్ధపడుతున్నారని దీనివల్ల తనకు ప్రాణహాని ఉందని లింగపాలెం మండల బిజెపి పార్టీ అధ్యక్షులు కుర్ర వెంకట సుబ్రహ్మణ్యేశ్వర వరప్రసాద్ సోమవారం విలేకరులతో మాట్లాడుతూ లింగంపాలెం మండల బిజెపి పార్టీ అధ్యక్షులు కుర్ర వెంకట సుబ్రహ్మణ్యం వరప్రసాద్ (సుబ్బారావు) తాను బస్టాండ్ అక్రమ లను గురి అవ్వటం వల్ల ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారని స్పందించిన వీటిని తొలగించాలని కోరుతున్నారని అన్నారు ప్రతిరోజు చుట్టుపక్క గ్రామాల నుండి ధర్మాజీగూడెం ఏలూరు చింతలపూడి నూజివీడు వలసపల్లి సత్తుపల్లి వెళ్ళడానికి ప్రయాణికులు వస్తూ ఉంటారు బస్టాండ్లో మరుగుదొడ్లు లేక మహిళా ప్రయాణికులు ఇబ్బందులు చూసి గ్రామంలో విలువ గల భూములు అన్యాక్రాంతం అవుతుంటే అసెంఘిక కార్యక్రమాలు జరుగుతుంటే వీటిని కాపాడాలని కోరడం తప్ప అని ప్రశ్నించారు ఈ ఆక్రమణ వివాదంపై తమ పార్టీ అగ్ర నాయకులతో మాట్లాడి వివరిస్తానని అన్నారు ఆక్రమణదారుల్లో పేదలైన వారికి మరోచోట స్థలం కేటాయించి వారికి న్యాయం చేసి ఆక్రమణదారులను తొలగించాల్సిందేనని సుబ్బారావు కోరారు

## శ్రీహరి ప్రహ్లాదపురంలో గురుపూజోత్సవం



.అత్తిలి - ప్రభాత వార్త : గుమ్మంపాడు శివారు శ్రీహరి ప్రహ్లాదపురంలో గల సుబ్రహ్మణ్యేశ్వర గో మహాలక్ష్మి సమేత నారికేళ వరాహ లక్ష్మి నరసింహ స్వామి వారి ఆలయం లో ఆలయ వ్యవస్థాపక అధ్యక్షుడు స్వర్గీయ పూలవర్తి వెంకట సత్యనారాయణ గురువు విగ్రహం వద్ద గురుపూజోత్సవాన్ని నిర్వహించారు .ఆలయ నిర్వాహకులు పూలవర్తి గిరిజ , శ్రీహరి గోపాల్ , రవీంద్ర ఫణి గోపాల్ , విశ్వభారతి ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాలు జరిగాయి .వివిధ ప్రాంతాలనుండి పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు .అనంతరం ఆలయంలో గల అమ్మవారు గోమాహాలక్ష్మి ని శాఖంబరిగా ఆలంకరించారు .

## మాల్యాద్రి సహకారంతో 300 మంది విద్యార్థులకు నోట్ బుక్స్ పంపిణీ



కైకలూరు జులై 3 (ప్రభాతవార్త) మండలంలోని వరాహపట్నం, సీతనపల్లి,దొడ్డిపట్ల, రామవరం గ్రామాల్లోని 6 ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న 300 మంది విద్యార్థులకు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర వాణిజ్య విభాగం ప్రధాన కార్యదర్శి పి జె ఎస్ మాల్యాద్రి సహకారంతో మండల పార్టీ అధ్యక్షులు పి త్రినాధరాజు చేతుల మీదుగా నోట్ బుక్స్ మరియు పెన్నులు అందజెశారు. అనంతరం దాత మాల్యాద్రి మాట్లాడుతూ ప్రభుత్వ బడుల్లో విద్యను అభ్యసించే పేద విద్యార్థులను ఆదుకోవడంలో ఎంతో సంతృప్తి ఉంటుందని,సంపాదించిన దాంట్లో కొంత సమాజ సేవకు వినియోగించడం కనీస బాధ్యత అన్నారు. ఈకార్యక్రమంలో టిడిపి నేతలు రుద్రరాజు సత్యనారాయణ రాజు,ఆగోళ్ళు భలే స్వామి, పల్లెం తాతారావు, పళ్లెం అగస్టీన్ , గొరిపర్తి నాగేంద్ర,మంచి కంటి శ్రీనివాస్, గడిదేసి విజయ్, తదితరులు పాల్గొన్నారు

## మైనర్లతో డ్రైవింగ్ చేస్తే కఠిన చర్యలు

ఆగిరిపల్లి జులై 3 ప్రభాతవార్త.: మైనర్లు డ్రైవింగ్ చేస్తున్న వ్యక్తులను వారి తల్లిదండ్రులను సంరక్షకులను సోమవారం స్థానిక ఎస్సై ఎన్ చంటిబాబు కౌన్సిలింగ్ నిర్వహించారు. స్థానిక పెద్ద కొట్టాయం వద్ద వాహనాలను తనిఖీ నిర్వహించారు. స్థానికఎస్సై ఈ సందర్భంగా మాట్లాడుతూ రహదారి భద్రత ప్రమాణాలు పాటించాలని లైసెన్సు లేనిదే వాహనములు నడపరాదని అన్నారు. మైనర్లకు ద్విచక్ర వాహనములు ఇవ్వడం వలన వారికి డ్రైవింగ్ పై సరైన అవగాహన లేక రోడ్డు ప్రమాదాలు సంభవిస్తాయని హెచ్చరించారు. కౌన్సిలింగ్ అనంతరం వారికి ప్రథమ తప్పిదముగా జరిమానా విధించారు రెండవసారి ట్రాఫిక్ నియమాలు అతిక్రమించి మైనర్ డ్రైవింగ్ చేసిన వారిపై కేసులు నమోదు చేసి కోర్టుకి హాజరపరుస్తామని తెలిపారు.

## నేటి నుంచి జగనన్న సురక్ష క్యాంపులు



జంగారెడ్డిగూడెం-ప్రభాతవార్త : జంగారెడ్డిగూడెం పురపాలక సంఘ పరిధిలోని పది సచివాలయాల్లో ప్రభుత్వ ఉత్తర్వుల ననుసరించి జగనన్న సురక్ష క్యాంపులను ఈ నెల 4 నుంచి 27వ తేది వరకు ఉదయం 9 నుంచిసాయంత్రం 5 గంటల వరకు నిర్వహించనున్నట్టు మున్సిపల్ కమిషనర్ పి.భవానీప్రసాద్ తెలిపారు. నాల్గవ తేదిన ఒకటవ సచివాలయం బుట్టాయగూడెంలోని వారికి స్థానిక చంద్రశేఖర ఫంక్షన్ హాలులో, 6న రెండవ సచివాలయం పరిధిలో శ్రీసీతారామకాలక్షేమ కళ్యాణ మండపంలో, 11వ తేదిన 3వ సచివాలయం, 13న నాల్గవ వార్డు సచివాలయం, 15న వార్డు సచివాలయం, 18న ఆరవ వార్డు సచివాలయం, 20న ఏడవ వార్డు సచివాలయం, 22న ఎనిమిదవ సచివాలయం, 25న తొమ్మిదవ సచివాలయం, 27న 10వ సచివాలయం పరిధిలో జగనన్న సురక్ష క్యాంపులు నిర్వహిస్తామని కమిషనర్ భవానీప్రసాద్ వివరించారు.

## దత్త సుబ్బారావుకు అభినందించిన రోటరీ ప్రతిభ బృందం



జంగారెడ్డిగూడెం-ప్రభాతవార్త : విజయవాడ మొగల్రాజుపురం ఎ ప్లస్ కన్వెన్షన్ హాలుకు చెందిన ప్రముఖ వ్యాపారవేత్త రావూరి వెంకట సుబ్బారావు (దత్త) 2022-23 గవర్నర్ విశ్వనాథ భాస్కర రాం నుంచి ఆదివారం జరిగిన కార్యక్రమంలో బాధ్యతలు స్వీకరించారు. ఈస ందర్భంగా రోటరీ జంగారెడ్డిగూడెం అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన రొంగల దేవీప్రసాద్, కార్యదర్శి బవిరిశెట్టి హనుమాన్ తిలక్, ఉపాధ్యక్షులుగా ఊడా రాంగోపాల్ (గోపీ), జిల్లా కమ్యూనిటీ సర్వీస్ డైరెక్టర్ కేఎల్ఎన్.ధనకుమార్, ఫౌండేషన్ రీజనల్‌చైర్మన్ గణిత ఆనందప్రసాద్‌లతో కూడిన ప్రతినిధి బృ:దం విజయవాడ వెళ్ళి గవర్నర్ దత్తను దుశ్శాలువాతో సత్కరించి రొంగల ప్రసాద్‌కు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా రోటరీ అధ్యక్షుడు దేవీప్రసాద్ మాట్లాడుతూ 2023-24 కార్యాచరణ ప్రకటన గవర్నర్ దత్త నుంచి వెలువడిన నేపథ్యంలో సమాజానికి రోటరీ జంగారెడ్డిగూడెం ద్వారా మరింత సేవను సభ్యులు, దాతలు,శ్రేయోభిలాషులు, స్నేహితుల సహకారంతో అందించే రీతిలో కృషి సల్పుతానని తెలిపారు. గవర్నర్‌దత్తను అభినందించిన వారిలో అసిస్టెంట్ గవర్నర్ చోడిపిండి సుబ్రహ్మణ్యం, కొయ్యలగూడెం, నిడదవోలు సెక్రటరీ ప్రతినిధులు రొంగలతో పాటు ఉన్నారు.

## పేరుపాలెం సౌత్ గ్రామంలో జగనన్న సురక్ష తహశీల్దార్ అనిత



మొగల్తూరు జూలై 3 ప్రభాతవార్త : రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన జగనన్న సురక్ష కార్యక్రమాన్ని మొగల్తూరు మండలం పేరుపాలెం సౌత్ గ్రామ సచివాలయం లో సోమవారం మండల తహశీల్దార్ జి అనిత నిర్వహించారు ఈ కార్యక్రమానికి నరసాపురం మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ కొలబత్తుల రవికుమార్ గ్రామ సర్పంచ్ తిరుమాని విజయలక్ష్మి పాల్గొని మాట్లాడారు ఈ ప్రభుత్వం పేద ప్రజలకు విద్య వైద్యం ఉ పాధి అవకాశాలు తో పాటు ఎన్నో రకాల సంక్షేమ పథకాలు వాలంట్రీల ద్వారా అందిస్తునరంటే ఆఘనత వైయస్ జగన్మోహన్ రెడ్డికి దక్కుతుందన్నారు ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు ఎంపిటిసిలు, వివిధ గ్రామ సర్పంచ్ లు వివిధ శాఖ అధికారులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గోన్నారు

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో డయాలసిస్ యూనిట్

అత్తిలి -ప్రభాత వార్త : అత్తిలి లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో శాశ్విత ప్రాజెక్ట్ గా డయాలసిస్ యూనిట్ ఏర్పాటు చేయటానికి దాతలు ముందుకు వచ్చినట్లు క్లబ్ ప్రతినిధి యాతం రాంబాబు తెలిపారు .యూనిట్ ఏర్పాటుకు అవసరమైన స్థలాన్ని ఉరదళ్లపాలెం సర్పంచ్ సింగంశెట్టి శ్రీనివాస్ ఇవ్వటానికి ముందుకు వచ్చి ఆ మేరకు పంచాయతీ తీర్మానాన్ని అందచేశారన్నారు .భవన నిర్మాణానికి దాసం గోవిందరావు కుటుంబీకులు 6 లక్షలు, సన్నిధి సూర్యనారాయణ గుప్తా , నిమ్మల సూరిబాబు , దొడ్డిపట్ల కోటేశ్వరరావు, మద్దాల శ్రీనివాస్ కుటుంబీకులు 2 లక్షలు వంతున ఇవ్వటానికి ముందుకు వచ్చినట్లు తెలిపారు. రావూరి, బండి ,దుడే, తదితర స్నేహితులు 2 లక్షలు ఇవ్వటానికి ముందుకు వచ్చినట్లు తెలిపారు. .దాతలను క్లబ్ తరపున సన్మానించారు.

## శాఖంబరిగా విజయ చాముండేశ్వరి దేవి



అత్తిలి - ప్రభాత వార్త :అత్తిలి లో గల విజయ చాముండేశ్వరి అమ్మవారిని ఆషాడ మాసం సందర్భంగా శాఖంబరిగా అలంకరించారు . వివిధ రకాల కూరగాయలు , ఆకు కూరగాయలతో పాటు అందంగా అలంకరించారు. ఆషాఢ పౌర్ణమి సందర్భంగా ఆషాఢ కావడిని సమర్పించారు .ఆలయ కమిటీ చైర్మన్ కందుల సత్యనారాయణ ఆధ్వర్యంలో అన్న సమారాధన జరిపారు

## తెలంగాణ మాదిరిగానే సాగు రైతులకు కౌలు రైతులకు ఎకరాకు పదివేల రూపాయలు అందించాలి.



లింగపాలెం (చింతలపూడి) ప్రభాతవార్త జూలై 3.....తెలంగాణ ప్రభుత్వం మాదిరిగానే సాగు రైతులకు కౌలు రైతులకు ఎకరాకు పదివేల రూపాయలు అందించాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం పిలుపులో భాగంగా ఈరోజు చింతలపూడి మండల కమిటీ ఆధ్వర్యంలో తాసిల్దార్ కార్యాలయంలో వింత పత్రం అందజేశారు ఈ సందర్భంగా ఏపీ రైతు సంఘం మండల అధ్యక్ష కార్యదర్శులు ఎస్కే కాలేషా దంతా కృష్ణ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం తరహాలోనే సాగు సాయం ఎకరానికి 10000 ఇవ్వాలని స్వామినాథన్ కమీషన్ సిఫారసులు అమలు చేయాలని స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ తో సంబంధం లేకుండా రైతులకు కౌలు రైతులకు ప్రభుత్వం రుణాలు ఇవ్వాలని 50 సంవత్సరాలు దాటిన ప్రతి రైతుకు పదివేల రూపాయల పెన్షన్ అమలు చేయాలని ఈ సందర్భంగా వీరు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఇది ఎంత పత్రం ఇచ్చిన వారిలో తక్కిలపాటి ప్రసాద్ ఉల్లాస శీను చెన్నారావు అక్కినేని నాగేశ్వరావు తదితరులు ఉన్నారు

## మానవత నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం



నిడదవోలు జులై 3 (ప్రభాతవార్త) : మానవతా నిడదవోలు శాఖ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం స్థానిక ఏబీఎస్ టౌన్ హాల్లో ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న శాసనసభ్యులు జి శ్రీనివాస్ నాయుడు మాట్లాడుతూ మానవతా సేవలు అభినందనీయమని కొని అడుగుతూ తనవంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ అందిస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మున్సిపల్ చైర్మన్ భూపతి ఆదినారాయణ శాంతి ర్యాలీ చైర్మన్ గమిని రాంబాబు నూతన కార్యవర్గం అధ్యక్షులు కాజా గంగరాజు మరియు కార్యవర్గం చే ప్రమాణ స్వీకారం నిర్వహించారు .జిల్లా మానవతా నూతన ఎలక్ట్ ప్రెసిడెంట్ తాడేపల్లి మోహన్ రావు తాతిని వెంకటకృష్ణారావు పోలయ్య రామారావు కొమ్మిన వెంకటేశ్వరరావు చీమకుర్తి ఉదయభాస్కరరావు తన్నీడి బోసు గాంధీ మాస్టర్ వివిధ మండలాల మానవతా మిత్రులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా శాంతి రథం నిర్వహణ నిమిత్తం మునిపల్లె గ్రామానికి చెందిన డాక్టర్ సుంకవల్లి బోసు 25 వేల రూపాయలు చెక్కును మానవతా నూతన కమిటీకి అందజేశారు.

## తిరుమలాయపాలెం దళితులపై పెట్టిన అక్రమ కేసులు ఉపసంహరించాలి



నిడదవోలు జూలై 3 (ప్రభాతవార్త) : తిరుమలాయపాలెం దళితులపై పెట్టిన అక్రమ కేసులను ఉపసంహరించాలని వారికి రక్షణ కల్పించాలని డిమాండ్ చేస్తూ బీఎస్పీ తూర్పుగోదావరి జిల్లా కమిటీ పిలుపుమేరకు నిడదవోలులో బీఎస్పీ ఆధ్వర్యంలో తాసిల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించి అధికారులకు వినతిపత్రం అందజేశారు. గ్రామంలో దళితులు కోరుకున్నచోట ప్రభుత్వం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని దళితులకు రక్షణ కల్పించాలని వారు ఆ వినతి పత్రంలో కోరారు. ఈ కార్యక్రమంలో భయే మునేంద్ర అంబటి పుల్లారావు నల్లపు నాగరాజు మద్దాల శ్రీను రాజేష్ తదితరులు పాల్గొన్నారు

## గుర్వాయిగూడెంలో 148మందికి ధృవీకరణ పత్రాలు పంపిణీ




జంగారెడ్డిగూడెం-ప్రభాతవార్త : మండలంలోని గుర్వాయిగూడెం సచివాలయం పరిధిలో 468మందికి వివిధ రకాల సేవలందిస్తున్నామని, రెవెన్యూ శాఖ ద్వారా 147 మందికి కుల ధృవీకరణ పత్రాలు అందజేయడం జరిగిందని మండలప్రత్యేకాధికారి ఎ.రాము తెలిపారు. గుర్వాయిగూడెంలో సోమవారం సర్పంచ్ గుబ్బల సత్యవేణి అధ్యక్షతన జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథులుగా జెడ్పీటీసీ పోల్నాటి బాబ్జీ, ఎంపీపీ కొదమ జ్యోతి, స్పెషల్ ఆఫీసర్ రాము, తహసీల్దార్ స్లీవ జోజి, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ రీజనల్ కోఆర్డినేటర్ వందనపు సాయిబాలపద్మ హాజరయ్యారు. సర్పంచ్ సత్యవేణి మాట్లాడుతూ అర్హులైన వారందరికీ 11 రకాల సర్టిఫికెట్లు అందజేస్తున్నట్టు తెలిపారు. వైఎస్సార్ ఆరోగ్యశ్రీ కార్డులు, కౌలు రైతు కార్డులు అందజేశామన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ నరెడ్ల బజ్జిబాబు, గుర్వాయిగూడెం ఎమ్పీటీసీ కొయ్య రమారెడ్డి, వైసీపీ గ్రామ అధ్యక్షుడు వేముల బాల గురవయ్య, మండల సచివాలయాల కన్వీనర్ గురజాల పార్థసారథి, మండల పార్టీ అధ్యక్షుడు వామిశెట్టి హరిబాబు, పలువురు సర్పంచ్‌లు, ఎమ్పీటీసీలు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## జగనన్న సురక్ష కార్యక్రమాన్ని వినియోగించుకోవాలి

జంగారెడ్డిగూడెం-ప్రభాతవార్త : రాష్ట్రంలో సీఎం జగన్మోహన్‌రెడ్డి ప్రజాసంక్షేమం కోసం జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ప్రవేశపెట్టారని, దీన్ని ప్రజలందరూ వినియోగించుకోవాలని జెడ్పీటీసీ పోల్నాటి బాబ్జీ అన్నారు. మండలంలోని ఎ.పోలవరంలో సోమవారం జరిగిన జగనన్న సురక్ష కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. ఎంపీపీ కొదమ జ్యోతి, సర్పంచ్ బుద్దాల సీతారామరాజు, మండల ప్రత్యేకాధికారి రాము, మండల వైసీపీ అధ్యక్షుడు వామిశెట్టి హరిబాబు, సచివాలయ కార్యదర్శి కోరస పద్మశ్రీ,న మండల సచివాలయాల కన్వీనర్ గురజాల పార్థసారధి, అధికారులు, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు, గృహ సారథులు పాల్గొన్నారు.

## పౌర్ణమి సందర్భంగా పోలేరమ్మ ను కూరగాయలు తో అలంకరణ



పెనుమంట్ర, జులై-03, ప్రభాతవార్త: మండలంలోని మార్టేరు గ్రామ దేవత పోలేరమ్మ అమ్మవారిని పౌర్ణమి సందర్భంగా కూరగాయల తో శాకాంబరీ దేవి గా అలంకరణలో భక్తులకు దర్శనం ఇచ్చారు. అమ్మవారికి వివిధ సుగంధ ద్రవ్యములతో పసుపు నీళ్లతో అభిషేకం జరిపారు. పెద్ద ఎత్తున భక్తులు హాజరయ్యారు.అమ్మవారి అలంకారంణ కు భక్తులు అనేక రకాల కూరగాయలు సమర్పించారు. వెంకటేశ్వర స్వామి దేవస్థానం చైర్మన్ చిన బాబు, కమిటీ సభ్యులు దగ్గర నుండి ఏర్పాట్లను పర్యవేక్షించారు.

## బాలుడు అదృశ్యంపై కేసు నమోదు



బుట్టాయగూడెం, జూలై 3, ప్రభాతవార్త : బుట్టాయగూడెం మండలం దొరమామిడి గ్రామం దగ్గరలో ఉన్న ఆర్ అండ్ ఆర్ కాలనీ కొత్త సరుగుడు గ్రామంలో ఏడాది వయసున్న కొవ్వాసు సూర్య రవితేజ కనిపించడం లేదంటూ బాలుని తల్లిదండ్రులు వెంకటేష్, రామలక్ష్మి సోమవారం బుట్టాయగూడెం పోలీసులకు ఫిర్యాదు చేశారు. రాత్రి తన పక్కనే పడుకున్న రవితేజ తెల్లవారే సరికి కనిపించకుండా పోయాడని, బాలుని కోసం పరిసరాలు గాలించి, ఆచూకీ కానరాకపోవడంతో పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు తల్లిదండ్రులు తెలిపారు. బాలుని ఆచూకి తెలిసిన వారు ఫోన్ నెంబర్లు 9440796630, 949266444నెంబర్లకు సమాచారం అందించాలని బుట్టాయగూడెం పోలీసులు కోరారు.

## నూకాలమ్మ ఆలయంలో చండీహోమం

జంగారెడ్డిగూడెం-ప్రభాతవార్త : జంగారెడ్డిగూడెం పట్టణ ఇలవేల్పు నూకాలమ్మ వారి ఆలయంలో పౌర్ణమి సందర్భంగా సోమవారం చండీహెూరం నిర్వహించారు. ఈ సందర్భంగా కంచర్ల విష్ణుప్రసాద్ - వాసవిరత్నం, కడించర్ల రామకృష్ణ - శిరీష, రావిపాటి రామకృష్ణ - యశోద రాణి, తటవర్తి వెంకటసురేష్ - హేమజ, కాకొల్లు ద్వారకానగవెంకట మణికంఠ - దుర్గా స్నేహిత, వేగేశ్న సూర్యనారాయణరాజు - శ్రావణి, బుర్ల రత్నకుమారి - గాంధీ దంపతులు పీఠలపై కూర్చొని పూజా కార్యక్రమాలు జరిపారు. ఆధ్యాత్మికవేత్త కనుపర్తి లక్ష్మీనరసింహ ధనకుమార్ వ్యాసపౌర్ణమి, గురుపౌర్ణమి విశిష్టతను వివరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటి చైర్మన్ డాక్టర్ రాజాన సత్యనారాయణ (పండు), పీవీ.కృష్ణారావు, వంకధారి రామకృష్ణ, అబ్బిన కాశివిశ్వనాథ్, రొంగల నాగేశ్వరరావు, చింతకాయల అచ్చిరాజు, అప్పనప్రసాద్, పట్టణ ప్రముఖులు, మహిళలు పాల్గొన్నారు.

## వడలి లో బాబావారికి ప్రత్యేకపూజలు అభిషేకాలు ..



పెనుగొండ జులై 3 ప్రభాతవార్త :పెనుగొండ మండలం వడలి గ్రామంలో ఈరోజు గురుపౌర్ణమి సందర్భంగా బాబావారికి ఉదయం నుండి భక్తులు పోటెత్తారు ఆలయ అర్చకులు రాంబాబుగారు బాబావారికి విశేషపూజలు నిర్వహించి తులసి దళాలతో అలంకరించారు అనంతరం భక్తులందరికీ అన్నసమారాధన కార్యక్రమం నిర్వహించారు. ఆలయ కమిటీ సభ్యులు ఏర్పాట్లను పర్యవేక్షించారు.

## అత్యంత వైభవంగా గురు పూర్ణిమ మహోత్సవములు.




ఆగిరిపల్లి జులై 3 ప్రభాతవార్త. ఆగిరిపల్లి సింగన్న గూడెం బస్టాప్ వద్ద గల శ్రీ సర్వ కార్యసిద్ధి షిరిడి సాయిబాబా వారి ఆలయంలో సోమవారం గురు పౌర్ణమి సందర్భంగా ఉదయం కాకడ హారతి క్షీరాభిషేకములు విశేష అలంకరణలు సుమారు 3000 మందికి అన్న ప్రసాద వితరణ నిర్వహించారు. గురు పౌర్ణమి సందర్భంగా స్థానిక వైశ్య ప్రముఖులు స్వామివారికి బహుకరించిన లడ్డూను వేలం వెయ్యగా నూజివీడు కు చెందిన తిక్కిశెట్టి తాతబ్బాయి 26,600 కు పాడుకున్నారు. జి ఈ కార్యక్రమములు ఆలయ ప్రధాన అర్చకులు దేవులపల్లి నరసింహమూర్తి, ఆలయ కమిటీ సభ్యులు, సేవకులు భక్తుల సహకారంతో నిర్వహించబడింది.

## ఆశా డే సమీక్షా సమావేశం

తణుకు , అత్తిలి – ప్రభాత వార్త :తణుకు మునిసిపాలిటీ పరిధిలోని బ్యాంక్ కాలనీ,కొమ్మొయి చెర్వుగట్టు,ఎన్.జి.ఓ కాలనీ అర్బన్ హెల్త్ సెంటర్స్ లలో మెడికల్ ఆఫీసర్స్ డాక్టర్ డి.సుప్రియ,డాక్టర్ రాజా నాగ భూషణం,డాక్టర్ కె.పృధ్వీరాజ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఆశా డే రివ్యూ మీటింగ్ లో సబ్ యూనిట్ ఆఫీసర్ జి వెంకటేశ్వరరావు డెంగ్యూ నివారణ మాసోత్సవంపై ప్రజలు అవగాహన కల్పించవలసిన విధానంపై న,బ్రీడింగ్ సోర్సెస్ లో లార్వా గుర్తింపు తొలగింపు,డెంగ్యూ వ్యాధి లక్షణాలు,ఫీవర్ సర్వే అంశాలపై రీ ఓరియంటేషన్ క్లాస్ ద్వారా ఉద్బోధించారు.దోమ పుట్టకుండా చేయడానికి ఉద్దేశించిన ఫ్రైడే డ్రైడే కార్యక్రమాన్ని ప్రామాణికంగా నిర్వహించడంలో ఆశా కార్యకర్తలు కీలక పాత్ర పోషించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఆశానోడల్ ఆఫీసర్ సునీత, సబ్ యూనిట్ హెల్త్ అసిస్టెంట్స్ శ్రీనివాస్,తాతాజీ, వార్డ్ హెల్త్ సెక్రెటరీలు,ఆశా కార్యకర్తలు మరియు పి.హెచ్.సి.ల సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రైవేట్ ఉపాధ్యాయులకు కనీస వేతనాలు ఇవ్వాలి

తణుకు, అత్తిలి –ప్రభాత వార్త:కార్పొరేటర్,ప్రైవేట్ విద్యాసంస్థలలో పనిచేస్తున్న టీచర్స్, లెక్చరర్స్, సిబ్బందికి చట్ట ప్రకారం కనీస వేతనాలు, పిఎఫ్ , ఈ ఏస్ ఐ అమలు చేయని యాజమాన్యాలు పై చర్యలు తీసుకోవాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి పీవీ. ప్రతాప్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.సోమవారం స్థానిక తాసిల్దార్ కార్యాలయం వద్ద సీఐటీయూ ఆధ్వర్యంలో ధర్నా చేసి అనంతరం వినతి పత్రం అందజేశారు. సందర్భంగా ప్రతాప్ మాట్లాడుతూ కార్పొరేట్, ప్రై వేట్ విద్యాసంస్థలలో పనిచేస్తున్న టీచర్స్, లెక్చరర్స్, సిబ్బంది ఎన్నో చెప్పలేని సమస్యలు ఎదుర్కొంటున్నారని అన్నారు. సీఐటీయూ నిర్వహించిన సర్వే ఎన్నో చట్ట వ్యతిరేకమైన అంశాలు వచ్చాయిన్నారు.కార్పొరేట్, ప్రై వేట్ విద్యాసంస్థలలో కష్టం ఒకరిది, లాభం మరొకరిది అన్నట్టుగా ఉన్నదని అన్నారు. పెద్ద ఎత్తున చట్ట విరుద్ధంగా ఫీజులు వసూలు చేసిన, అందులో పని చేస్తున్న వారికీ చట్ట ప్రకారం కనీస ఇవ్వకపోయినా ప్రభుత్వం పట్టించుకోక పోవడం సిగ్గుచేటన్నారు.ప్రభుత్వం ఒక 1000కోట్లతో సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ నిబంధనలు, చట్టాలు అమలు చేయని వారి స్కూల్స్ గుర్తింపు రద్దు చేయాలని ప్రతాప్ డిమాండ్ చేశారు. తాసిల్దార్ పి ఎన్ డి ప్రసాద్ డిమాండ్స్ కూడిన వినతి పత్రం అందజేశారు. సీఐటీయూ జిల్లా నాయకులు అడ్డగర్ల అజయ కుమారి, పి. దక్షిణా మూర్తి, పట్టణ అధ్యక్షులు యన్. ఆదినారాయణ బాబు, గార రంగారావు, కడలి వీర రాజు, .కృష్ణ వంశీ తదితరులు పాల్గొన్నారు.

## అనివేటి మండపం నిర్మాణం వేగవంతం



కైకలూరు జూలై 3 ( ప్రభాతవార్త) మండలంలోని కొల్లేటికోట గ్రామంలో వేంచేసియున్న శ్రీ పెద్దింటి అమ్మవారి ఆలయం ముందు నిర్మితమవుతున్న అనివేటి మండపం నిర్మాణం చాలా వేగవంతంగా జరుగుతుందని ఎమ్మెల్యే డిఎన్నార్ అన్నారు. సోమవారం కొల్లేటి కోట ఆలయం వద్ద నిర్మాణం అవుతున్న అనివేటి మండపం ప్రధాన స్తంభాలకు జరుగుతున్న శిల్పపు పనులను శాసనసభ్యులు పరిశీలించారు. అనంతరం శ్రీ పెద్దింటి అమ్మవారిని దర్శించి ప్రత్యేక పూజలు చేశారు.

## కానుకొల్లులో చేపల చెరువులు తవ్వకాలు ఆపాలంటూ ధర్నా



మండవల్లి జులై 3 (ప్రభాతవార్త): అక్రమ ఆక్వా చెరువుల తవ్వకాలు ఆపాలని, మంచినీటి బావిని కాపాడాలని మండవల్లి మండలం కానుకొల్లు దళితులకు రక్షణ కల్పించాలంటూ సిపిఎం ఆధ్వర్యంలో కానుకొల్లు దళితపేట డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, బాబూ జగ్జీవన్ రామ్ విగ్రహాలకు వినతిపత్రాలు ఇచ్చి దళితులు సోమవారం ధర్నా నిర్వహించారు. అక్రమ ఆక్వా చెరువుల తవ్వకాలను సిపిఎం నాయకులు పరిశీలించారు. చెరువు తవ్వకాలు వద్ద నిరసన వ్యక్తం చేశారు. అనుమతులు లేని ఆక్వా చెరువుల త్రవ్వకాలు ఆపాలంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కె.శ్రీనివాస్, ఆక్వా చెరువులు తవ్వకాల వ్యతిరేక పోరాట కమిటీ నాయకులు యల్లమెల్లి మరియు రాజు మాట్లాడుతూ మండలంలోని కానుకొల్లు దళిత పేట కాలనీని అనుకుని ఉన్న పంటపొలాలను రొయ్యలు, చేపల చెరువులుగా ఏవిధమైన అనుమతులు లేకుండా త్రవ్వుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. అక్రమ ఆక్వా చెరువులు త్రవ్వకం వలన దళితపేట మంచినీటికి ఆధారంగా ఉన్న మంచినీటి బావి పాడైపోతే పేదలు, దళితులు తీవ్ర ఇబ్బందులు పడతారని చెప్పారు. మంచినీరు కలుషితం అయి పోవడమే కాకుండా పరిసరాలు కూడా కలుషితం అవుతున్నాయని అన్నారు. ఆక్వా చెరువులు తవ్వుతున్న పంట పొలాల మీదుగా గెయిల్ గ్యాస్ పైప్ లైన్ ఉన్నదని, గ్యాస్ పైప్ లైన్ పగిలి గ్యాస్ లీక్ అయితే పెద్ద ప్రమాదం జరుగుతుందన్నారు. రాజకీయ అండదండలతో విచ్చలవిడిగా ఆక్వా చెరువుల తవ్వకాలు జరుగుతున్నాయని చెప్పారు. మండవల్లి మండలం కానుకొల్లు గ్రామ దళితపేటను ఆనుకుని ఆ గ్రామ ఎంపీటీసీ భర్త త్రవ్వుతున్న అక్రమ ఆక్వా చెరువుల త్రవ్వకాలపై సమగ్ర విచాణ చేసి చెరువుల త్రవ్వకాలు ఆపి దళితులకు, పేదలకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. అక్రమ ఆక్వా చెరువు త్రవ్వకం ఆపకపోతే ఆందోళనలు తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు.

## ఘనంగా గురు పౌర్ణమి వేడుకలు



పెనుమంట్ర, జూలై–03, ప్రభాతవార్త: మండలంలోని మార్టేరు జడ్ వంతెన వద్ద అభయ ఆంజనేయ స్వామి ఆలయంలో ఉన్న సాయిబాబా ను సోమవారం గురు పౌర్ణమి సందర్భంగా ప్రత్యేక అలంకరణ చేశారు. పురోహితులు శ్రీనివాసులు విజయ గోపాలచార్యులు తెల్లవారు జాము నుండి స్వామి వారికి కాకడ హారతి, భక్తులు స్వయంగా తెచ్చుకొన్న ఆవు పాలతో అభిషేకం చేశారు. అనంతరం బాబా వారిని ప్రత్యేక అలంకరణ చేశారు. అనంతరం భక్తులు దర్శనము చేసుకొని ప్రసాదం స్వీకరించారు. భక్తులుచే సాయి పారాయణ, హనుమాన్ చాలీసా, లలిత సహస్ర నామము జరిపారు. సాయంత్రం బాబా వారిని పుర వీధుల్లో ఊరేగించారు. సాయంత్రం బాబాకు సంధ్య హారతి, అనంతరం పురోహితులు ను సన్మానించారు. వచ్చిన భక్తులు కు లక్కీ డ్రా తీసి దాతలు ద్వారా బహుమతులు ఇవ్వటం జరిగింది. అనంతరం భక్తులు కు అల్పాహారం తో ముగిసింది. ఈ కార్యక్రమాలు అన్ని కమిటీ సభ్యులు దగ్గర నుండి చుసుకొన్నారు.వచ్చిన భక్తులకు మధ్యాహ్నం అన్న ప్రసాదం, సాయంత్రం అల్పాహారం విజయ కేటరింగ్ సర్వీస్ కర్రి అచుత్య రామరెడ్డి దగ్గర నుండి పర్యవేక్షించారు.

## ప్రజలకు ప్రభుత్వ సేవలు అందించేందుకే జగనన్న సురక్ష కార్యక్రమం
## ఎమ్మెల్యే జి శ్రీనివాస్ నాయుడు

నిడదవోలు జూలై 3 (ప్రభాతవార్త) :ప్రజలకు పక్కాగా ప్రభుత్వ సేవలు, సంక్షేమ పథకాలు అందించే లక్ష్యంతో నిర్వహిస్తున్న లి"జగనన్న సురక్ష" క్యాంపులను సద్వివి చేసుకోవాలని ఎమ్మెల్యే జి శ్రీనివాస్ నాయుడు అన్నారు. పట్టణంలోని నెహ్రూ నగర్ టు వార్డు సచివాలయంలో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో ఎమ్మెల్యే జి శ్రీనివాస్ నాయుడు మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రజలందరికీ వంద శాతం ప్రభుత్వ సంక్షేమ పథకాలు, సేవలు అందించడమే లక్ష్యంగా సీఎం జగన్ ప్రభుత్వం ప్రతిష్టాత్మక జగనన్న సురక్ష కార్యక్రమాన్ని అమలు చేస్తుందన్నారు.. గత టీడీపీ పాలనలో నాయకులు సంక్షేమ పథకాలు కోసం ప్రజలను తమ ఇళ్ల చుట్టూ తిప్పించుకుని వారిని నానా ఇబ్బందులు పెట్టే వారిని ఆయన విమర్శించారు.. జన్మభూమి కమిటీల చుట్టూ తిరుగుతూ ప్రభుత్వ కార్యాలయాల మెట్లు ఎక్కి కాళ్లు అరిగేలా తిరిగేవారని ప్రస్తుత ప్రభుత్వంలో ఈ సమస్యల పరిష్కారానికి మున్సిపల్ మండల సాయి అధికారులు ఆధ్వర్యంలో ప్రతి సచివాలయంలో దశల వారీగా జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారని ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని ఆయన ప్రజలను కోరారు.. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్, భూపతి ఆదినారాయణ, వైస్ చైర్మన్లు, కౌన్సిలర్లు, పట్టణ వై.ఆర్.సి.పి నాయకులు, కార్యకర్తలు, మున్సిపల్ కమిషనర్, కెవి పద్మావతి వార్డు సచివాలయ ఉద్యోగులు గృహ సారథులు వాలంటీర్లు పాల్గొన్నారు.

## జగనన్న సురక్ష కార్యక్రమానికి ప్రజల నుండి అనూహ్య స్పందన

ప్రభాతవార్త–ఏలూరు : జిల్లాలో జగనన్న సురక్ష కార్యక్రమానికి ప్రజల నుండి పెద్ద ఎత్తున స్పందన లభిస్తోంది. సోమవారం జిల్లాలోని 21 మండలాల్లోని 24 గ్రామ సచివాలయాల పరిధిలలో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని అధికారులు నిర్వహించారు. జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించిన 24 నివాసిత ప్రాంతాలలో 23 వేల 179 కుటుంబాల వివరాలను 422 మంది వాలంటీర్లు సర్వే చేశారు. వీటిలో 10101 దరఖాస్తులు అందగా అధికారులు అక్కడికక్కడే 8678 పరిష్కరించారు. మిగిలిన 1423 దరఖాస్తులను వెంటనే పరిష్కరించేందుకు అధికారులు చర్యలు తీసుకుంటున్నారు.

# అక్రమ ఆక్వా చెరువులు తవ్వకాలు ఆపాలి
## -సిపిఎం ఆధ్వర్యంలో కానుకొల్లు దళితులు, పేదలు ధర్నా



కైకలూరు/మండవల్లి (కానుకొల్లు) జులై 3 ప్రభాతవార్త : అక్రమ ఆక్వా చెరువుల తవ్వకాలు ఆపాలని, మంచినీటి బావిని కాపాడాలని మండవల్లి మండలం కానుకొల్లు దళితులకు రక్షణ కల్పించాలంటూ సిపిఎం ఆధ్వర్యంలో కైకలూరు నియోజకవర్గంలోని మండవల్లి మండలంలో గల కానుకొల్లు గ్రామంలోని దళితపేట డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, బాబూ జగ్జీవన్ రామ్ విగ్రహాలకు వినతిపత్రాలు ఇచ్చి దళితులు సోమవారం ధర్నా నిర్వహించారు. అక్రమ ఆక్వా చెరువుల తవ్వకాలను సిపిఎం నాయకులు పరిశీలించారు. చెరువు తవ్వకాలు వద్ద నిరసన వ్యక్తం చేశారు. అనుమతులు లేని ఆక్వా చెరువుల త్రవ్వకాలు ఆపాలంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కె.శ్రీనివాస్, ఆక్వా చెరువులు తవ్వకాల వ్యతిరేక పోరాట కమిటీ నాయకులు యల్లమెల్లి మరియు రాజు మాట్లాడుతూ మండలంలోని కానుకొల్లు దళిత పేట కాలనీని అనుకుని ఉన్న పంటపొలాలను రొయ్యలు, చేపల చెరువులుగా ఏవిధమైన అనుమతులు లేకుండా త్రవ్వుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. అక్రమ ఆక్వా చెరువులు త్రవ్వకం వలన దళితపేట మంచినీటికి ఆధారంగా ఉన్న మంచినీటి బావి పాడైపోతే పేదలు, దళితులు తీవ్ర ఇబ్బందులు పడతారని చెప్పారు. మంచినీరు కలుషితం అయి పోవడమే కాకుండా పరిసరాలు కూడా కలుషితం అవుతున్నాయని అన్నారు. ఆక్వా చెరువులు తవ్వుతున్న పంట పొలాల మీదుగా గెయిల్ గ్యాస్ పైప్ లైన్ ఉన్నదని, గ్యాస్ పైప్ లైన్ పగిలి గ్యాస్ లీక్ అయితే పెద్ద ప్రమాదం జరుగుతుందన్నారు. ఆక్వా చెరువులు వలన ఇల్లు కూడా దెబ్బతింటున్నాయని అన్నారు. రాజకీయ అండదండలతో విచ్చలవిడిగా ఆక్వా చెరువుల తవ్వకాలు జరుగుతున్నాయని చెప్పారు. మండవల్లి మండలం కానుకొల్లు గ్రామ దళితపేటను ఆనుకుని ఆ గ్రామ ఎంపీటీసీ భర్త త్రవ్వుతున్న అక్రమ ఆక్వా చెరువుల త్రవ్వకాలపై సమగ్ర విచాణ చేసి చెరువుల త్రవ్వకాలు ఆపి దళితులకు, పేదలకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఆక్వా చెరువు చావటానికి వీలు లేదని సెక్షన్ 145 ప్రొసిడింగ్స్ ఇచ్చామని మండల తహసీల్దార్ చెబుతున్నా ప్రొక్లైన్ యంత్రాలు సంబంధిత పొలంలో ఉంచడం వలన అర్ధరాత్రులు చెరువు త్రవేయడం కోసం ప్రయత్నాలు చేస్తున్నారని కాబట్టి వెంటనే ఆ ప్రాంతం నుండి యంత్రాలను పంపించి వేయాలని కోరారు. యంత్రాలు పంపించి వేయకుండా గ్రామంలో ఘర్షణ వాతావరణానికి అధికారులే ఆజ్యం పోయడం తగదన్నారు. దళితులు నడిచే రోడ్డును త్రవివేసి చెరువుగట్టుగా రోడ్డు మట్టిని పోసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అక్రమ ఆక్వా చెరువు త్రవ్వకం ఆపకపోతే ఆందోళనలు తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు.

## కైకలూరు టిడిపి కోఆర్డినేటర్ గా అవకాశం కల్పించాలి - తాడినాడ బాబు



కైకలూరు జులై 3 (ప్రభాతవార్త) ఇటీవల కైకలూరు నియోజకవర్గ టీడీపీ ఇన్చార్జ్ పార్టీ వదిలి వెళ్ళినందున పార్టీ కార్యక్రమాలు నిర్వహించుటకు తనకు సమన్వయకర్త(కోఆర్డినేటర్) గా అవకాశం కల్పించాలని తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ని ఏలూరు జిల్లాలో జరిగిన తెలుగుదేశం పార్టీ జోన్ సమావేశంలో నంబూరి వెంకటరామరాజు (తాడినాడ బాబు) కోరినట్లు తెలిపారు. సోమవారం కలిదిండి మండలం తాడినాడ పార్టీ ఆఫీసులో ఆయన మీడియా సమావేశం ఏర్పాటు చేసి తన బయోడేటా అందజేశారు. ఈ సందర్భంగా తాడినాడ బాబు మాట్లాడుతూ నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ పార్టీ మారి సుమారు 4 నెలలు గడిచినప్పటికీ నియోజకవర్గ బాధ్యతలు ఎవరికి అప్పగించనందున నియోజకవర్గంలో పార్టీ ఆదేశించిన కార్యక్రమాలు పూర్తి స్థాయిలో జరగకపోవడంతో పార్టీకి తీవ్రమైన నష్టం జరుగుతుందన్నారు. ఈ పరిస్థితులలో తనకు నియోజకవర్గ బాధ్యతలు అప్పగించిన యెడల రాష్ట్ర పార్టీ ఆదేశించిన కార్యక్రమాలు నిర్వహించుచూ అందరినీ సమన్వయపరచుకొని 2024 ఎన్నికలలో పార్టీ అభ్యర్థి గెలుపుకు కృషి చేస్తానని,కావున పార్టీ శ్రేయస్సు దృష్ట్యా కైకలూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ సమన్వయకర్త (కోఆర్డినేటర్) గా తనకు అవకాశం కల్పించాలని కోరినట్లు తాడినాడ బాబు వివరించారు. 2024 ఎన్నికలలో అసెంబ్లీ అభ్యర్థిత్వం ఆశించటంలేదని, అభ్యర్థి ఎవ్వరైనా సరే గెలుపుకు కృషి చేస్తానని తెలిపారు.కావున ప్రస్తుతం ఇన్చార్జ్ లేనందున పార్టీ కార్యక్రమములు చేయుటకు మరియు అధికారపార్టీని ధీటుగా ఎదుర్కొనుటకు, నాయకులను సమన్వయపరచుటకు, కార్యకర్తలకు మనోధైర్యాన్ని కలిగించుటకు తనకు నియోజకవర్గ సమన్వయకర్త (కో–ఆర్డినేటర్)గా బాధ్యతలు అప్పగించాలని కోరినట్లు వెల్లడించారు.

## పట్టాలు ఇచ్చారు సరే ఇల్లు కట్టుకోవడానికి స్థలాలు ఎక్కడ
### కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కె.క్రాంతి బాబు




భీమవరం జులై 3 ప్రభాతవార్త : దళితులకు ఇచ్చిన ఇళ్ళ పట్టాలకు నేటికీ స్థలాలు చూపించకపోవడం దారుణమని కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కె.క్రాంతి బాబు అన్నారు. ఈ మేరకు సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జరిగిన స్పందన కార్యాలయంలో కెవిపిఎస్ ఆధ్వర్యంలో బాధితులతో కలిసి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కె.క్రాంతి బాబు మాట్లాడుతూ జిల్లాలో వీరవాసరం, పాలకోడేరు, భీమవరం మండలాల్లో దళితులకు రెండేళ్ల క్రితం ఇళ్ళ పట్టాలు ఇచ్చి నేటికీ స్థలాలు చూపించకపోవడం అన్యాయమన్నారు. కేవలం ప్రచరార్భాటాలకే ప్రభుత్వం పరిమితమయ్యారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేవలం ఖాళీ స్థలాల్లో ఫోటోలు తీయించి పట్టాలు ఇచ్చి గొప్పలు చెప్పుకోవడం సిగ్గుచేటన్నారు. పేదల బ్రతుకులతో ఆటలాడుతున్నరని మండిపడ్డారు. మండల తహశీల్దార్ లు కూడా దళితులను పట్టించుకోకపోవడం దారుణమన్నారు. వీరవాసరం మండలంలో తోకలపూడి గ్రామంలో దళితులకు చెందిన 11మంది మహిళలకు కేవలం పట్టాలు ఇచ్చి స్థలాలు ఇవ్వకుండా ఎక్కడ ఇల్లులు కట్టుకోవాలని ప్రశ్నించారు. దళిత విద్యార్థులకు స్కూలు నిర్మాణానికి సిద్దంగా ఉన్న స్థలాన్ని కేటాయిస్తామని మండల అధికారులు సిగ్గులేకుండా చెప్తున్నారని మండిపడ్డారు. రెండురోజుల్లో స్థలాలు చూపించకపోతే పెద్దఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ నాయకులు శివ మరియు బాధితులు పాల్గొన్నారు.

## సురక్ష క్యాంపులను సమర్ధవంతంగా అమలుచేయాలి



భీమవరం జూలై 3 ప్రభాతవార్త :జగనన్న సురక్ష కార్యక్రమం ప్రత్యేక క్యాంపులను మరింత సంవర్ధవంతంగా నిర్వహించాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టరు పి.ప్రశాంతి ఆదేశించారు. సోమవారం స్థానిక కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్ శ్రీమతి పి.ప్రశాంతి, జిల్లా జాయింటు కలెక్టరు ఎస్.రామ్ సుందర్ రెడ్డితో కలిసి జగనన్న సురక్ష, గృహనిర్మాణం, మనబడి – నాడు నేడు, జగనన్నకు చెబుదాం, జాతీయ ఉపాధి హామీ పనులు, జలకళ తదితర అంశాలపై మండల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు మాట్లాడుతూ జగనన్న సురక్ష ప్రత్యేక క్యాంపులలో ఎన్ని టోకెన్లు ఇచ్చారు, వాటి ప్రకారం ప్రజలకు వివిధ ధ్రువపత్రాలు అందజేశారా, వాటిని ఆన్లైన్ లో నమోదు చేశారా మండలాలు, మునిసిపాలిటీ వారీగా జిల్లా కలెక్టరు సమీక్షించారు. ప్రత్యేక క్యాంపులలో హెల్ప్ డెస్క్, వైద్య శిబిరం, చిన్నపిల్లలకు ఆధార్ నమోదు కేంద్రం తదితర మౌలిక సదుపాయాలను కల్పించి ఏ ఇబ్బందులు కలగకుండా నిర్వహించాలన్నారు. చిన్నపిల్లల అధారు నమోదు కేంద్రంలో రోజుకు ఎంతకు నమోదు చేశారు ఆ ధృవపత్రాలు త్వరితగతిన ఇచ్చేలా చర్యలు తీసుకుని ఎన్ని ఇచ్చారో కూడా ఆన్లైన్ లో నమోదు చేయాలన్నారు. జగనన్నకు చెబుదాంలో వచ్చిన ప్రతి పిర్యా దును అత్యంత బాధ్యతగా వ్యవహరించి పరిష్కారం చూపాలన్నారు. గత నెలలో జరిగిన లోటుపాట్లును అంచనా వేసుకుని ఈ నెలలో పగడ్బందీగా ఒక్క పొరపాటు జరగకుండా నిర్వహించి ప్రజలకు నాణ్యమైన పరిష్కారం చూపాలన్నారు. గృహనిర్మాణం, జాతీయ ఉపాధిహామీ పనులు, జలకళ, మనబడి నాడు –నేడు పనులను మండలాలు, పురపాలక సంఘాలు వారిగా, ప్రతి గ్రామం, ప్రతి వార్డు పనుల ప్రగతిని జిల్లా కలెక్టరు శ్రీమతి ప్రశాంతి సమీక్షించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా రెవిన్యూ అధికారి శ్రీమతి కె.కృష్ణ వేణి, సబ్ కలెక్టరు యం.సూర్య తేజ, డియల్డివో కె.సి.హెచ్ అప్పారావు, జిల్లాలోని వివిధ శాఖలు అధికారులు , తదితరులు పాల్గొన్నారు.

## నూతనంగా నిర్మించిన ప్రభుత్వ భవనాలు వెంటనే వినియోగంలోకి తీసుకురండి : కలెక్టర్ వెంకటేష్ వెల్లడి



ప్రభాతవార్త–ఏలూరు : జిల్లాలో నిర్మాణాలు పూర్తి ఐన గ్రామ సచివాలయం, ఆర్బీకే, వెల్నెస్ సెంటర్ భవనాలను వెంటనే వినియోగంలోకి తీసుకురావాలని జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్ ఇంజనీరింగ్ శాఖల అధికారులను ఆదేశించారు. స్థానిక కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో సోమవారం గ్రామ సచివాలయం, ఆర్బీకే, వెల్నెస్ సెంటర్,నాడు నేడు(హాస్పిటల్స్ ) భవనాల నిర్మాణ పనులపై సంబంధిత శాఖల అధికారులతో కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ మాట్లాడుతూ జిల్లాలో గ్రామ సచివాలయం, ఆర్బీకే, వెల్నెస్ సెంటర్ భవనాల నిర్మాణ పనులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలనీ, పూర్తి ఐన భవనాలను వెంటనే వినియోగంలోకి తీసుకువచ్చే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. జగనన్న సురక్ష కార్యక్రమంలో అధికారులు, ప్రజాప్రతినిధులు ప్రజల వద్దకు వెళ్లి సంక్షేమ కార్యక్రమాలు పేదలందరికీ నూరు శాతం అమలు జరిగేలా పరిశీలిస్తున్నారని, అదే సమయంలో నిర్మాణ పనులు పూర్తి భవనాలను ప్రారంభించేందుకు ప్రణాళిక రూపొందించుకుని, ప్రభుత్వ లక్ష్యం నెరవేర్చేలా చర్యలు తీసుకోవాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ప్రభుత్వ ఆసుపత్రులలో నాడు–నేడు పనులను మరింత వేగవంతం చేయాలన్నారు. జగనన్న సురక్ష కార్యక్రమంలో విధులు కేటాయించిన సిబ్బంది అందరూ తప్పనిసరిగా హాజరు కావాలని, అందిన దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ముఖ్యంగా జగనన్న సురక్ష కార్యక్రమంలో ధ్రువీకరణ పత్రాలను ఉచితంగా పొందవచ్చని విషయాన్నీ ప్రజలకు తెలియజేయాలన్నారు. సమావేశంలో పంచాయతీ రాజ్ ఆర్ అండ్ బి, ఆర్డబ్ల్యూఎస్, ఎస్ఈలు చంద్రభాస్కర్ రెడ్డి, జాన్ మోషే, సత్యనారాయణ, వివిధ శాఖల ఇంజనీరింగ్ సిబ్బంది, ప్రభృతులు పాల్గొన్నారు.

## నష్టపోయిన రైతులందరికీ పంటల బీమా పరిహారం అందించి ఆదుకోవాలి



ప్రభాతవార్త–ఏలూరు : రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన పంటల బీమా పరిహారం రైతుల అభ్యంతరాల కోసం దరఖాస్తులు గడువు పొడిగించాలని, 2022 ఖరీఫ్ లో పంటలు నష్టపోయిన రైతులందరికీ బీమా పరిహారం అందించి ఆదుకోవాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కమిటీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. స్థానిక పవర్ పేటలోని అన్నే భవనంలో పంటల బీమా పరిహారం మంజూరుపై ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు నిమ్మగడ్డ నర్సింహా, జిల్లా కార్యదర్శి కె.శ్రీనివాస్ మాట్లాడారు. నిబంధనల పేరుతో నష్టపోయిన రైతులకు బీమా పరిహారం అందించకుండా ప్రభుత్వం మోసగించిందని విమర్శించారు. పంట నష్టం అంచనాలను తక్కువగా చూపి రైతులకు బీమా పరిహారం అందించకపోవడం అన్యాయమన్నారు. 2022 ఖరీఫ్ లో వరి, ఇతర పంటలకు ప్రకృతి వైపరీత్యాల వలన తీవ్ర నష్టం జరిగిందని గుర్తు చేశారు. జిల్లాలోని కలిదిండి మండలంలో 154 మంది రైతులకు మాత్రమే వరి పంటకు బీమా పథకం వర్తింప చేసి ప్రభుత్వం చేతులు దులుపుకుందన్నారు. కొన్ని మండలాల్లో పత్తి రైతులకు బీమా పరిహారం అందించారని చెప్పారు. నిబంధనలు సడలించి నష్టపోయిన రైతులందరికీ బీమా పథకం వర్తింపజేసి పరిహారం అందించి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. బీమా పరిహారం కోసం దరఖాస్తుల గడువు పొడిగించాలని కోరారు.

# మేకప్ కోసం సరైనవి ఎంచుకుంటే..



వేడుకల్లో తాజాగా కనిపించాలని రకరకాల మేకప్‌లు, క్రీములు రాసుకుంటాం. వేడి చెమట, అవన్నీ సరైన పద్ధతిలో వాడుతున్నారా చూసుకోమంటున్నారు నిపుణులు. అందంగా తీర్చిదిద్దేందుకు చాలా రకాల ఉత్పత్తులే ఉన్నాయి. వాటిలో సరైనవి ఎంచుకుంటే ఎన్ని గంటలైనా తాజాగా మెరిసిపోవచ్చు.

- బిబి క్రీమ్ ఎంచుకుంటే మంచిది. పగలు ఫౌండేషన్ వాడటం వల్ల చర్మంపై ప్యాచ్‌లుగా మరకలు కనిపిస్తాయి. ఒకవేళ ఫౌండేషన్ తప్పక వాడాల్సొస్తే ఎస్‌పిఎఫ్ లేనిదైతే మంచిది.
- కళ్లకు వాటర్‌ప్రూఫ్ ఐలైనర్, కాటుక ఎంచుకుంటే మేలు. చెమట పట్టినప్పుడు కళ్లనుంచి అది ముఖమంతా వ్యాపించకుండా ఉంటుంది. ఎక్కువ సమయం తీసుకున్నా నిదానంగా రాసుకోండి. ఎందుకంటే వాటర్ ప్రూఫ్ ఉత్పత్తులు ముఖంపై ఎక్కడైనా అంటుకుంటే మేకప్‌పాడవుతుంది.
- క్లెన్సర్‌తో ముఖాన్ని శుభ్రం చేశాక ఐస్‌క్యూబ్‌తో రుద్దిలి. జిడ్డు చర్మం ఉన్న వారు గంటముందు సన్‌స్క్రీన్ లోషన్‌ని రాసుకోవాలి. సన్‌స్క్రీన్ లోషన్‌ని బయటకు వెళ్లినప్పుడు కూడా తీసుకెళ్లడం చాలా మంచిది. తర్వాత అలోవెరా జెల్‌ని రాయాలి. దీని వల్ల చర్మంపై మేకప్ ఎంత సేపు ఉన్నా హాని కలగదు.
- వేసవిలోను, వాతావరణం వేడిగా ఉన్నప్పుడూ లిఫ్‌స్టిక్‌ని వాడక పోవడమే నయం. తప్పనిసరైతే తేలిక రంగులు ఎంచుకోవాలి.
- పౌడర్ వాడాలనుకున్నప్పుడు కాంపాక్ట్ కంటే పౌడర్ ఎంపికే మంచిది. కాంపాక్ట్ పౌడర్ ముఖాన్ని కొద్ది సేపటికే జిడ్డుగా కనిపించేలా చేస్తుంది. లూజు పౌడర్‌తో ఆ సమస్య ఉండదు. ❑

# ఎన్నో కుటుంబాలకు జీవనోపాధి కల్పిస్తూ..



**పదహారేళ్లప్పుడు తండ్రి చనిపోతే తల్లి అండతో చదువుకున్నారు. వ్యాపారం ప్రారంభించిన ఆరునెల్లలకే భర్త దూరమైతే స్వశక్తినే నమ్ముకొని మరో ఇరవై కుటుంబానికి అండగా నిలిచారు. చీరలపై ప్రింటింగ్ చేస్తూ ఆ రంగంలో ఎంతోమందికి స్ఫూర్తిగా నిలుస్తున్నారు 57 ఏళ్ల మంజులారాణి.**

మాది గుంటూరు జిల్లా కొండపాటూరులోని వ్యవసాయ కుటుంబం. నాన్న పమిడి వెంకట్రావు. అమ్మ అరుణాదేవి. మేం ఐదుగురు సంతానం. ఓ రోజు హఠాత్తుగా గుండెపోటుతో నాన్న చనిపోయారు. అప్పటికి నాకు పదహారేళ్ల. అమ్మే కష్టపడి.. మా అయిదుగుర్నీ డిగ్రీ వరకూ చదివించింది. నేను బిఎల్, ఎమ్మే పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ చదివాక పెదగొట్టిపాడుకు చెందిన గుంటుపల్లి వీరయ్య చౌదరితో వివాహమైంది. వాళ్లది విద్యావేత్తల కుటుంబం. అందరికీ మంచి విద్యను అందించాలని మావారు. అత్తగారి పేరిట పుష్ప పబ్లిక్ స్కూలు నడిపేవారు. నాలుగేళ్ల నడిపాక కొన్ని కారణాల వల్ల విద్యా సంస్థకు మూసేసి 1992లో హైదరాబాద్ వచ్చాం. అక్కడ మావారు ఇన్సూరెన్స్ సర్వేయర్‌గా పని చేసేవారు. నేను స్థానిక పాఠశాలలో టీచరుగా చేసేదాన్ని. నాకు స్క్రీన్, బ్లాక్, బాతిక్, కలంకారీ ప్రింట్ చేసిన నేత చీరలంటే ఇష్టం. కాటన్ చీరలపై ఎంబ్రాయిడరీ, జర్దోసీ పనులు, మిర్రర్, థ్రెడ్ వర్క్‌లను ఇష్టంగా చేయించుకునేదాన్ని. అవిచూసి తోటి ఉపాధ్యాయినులంతా ముచ్చటపడేవారు. మాకూ అలాంటి చీరలు కొనుక్కురమ్మనేవారు. దాంతో భారతీయత ఉట్టిపడే సంప్రదాయ కళాత్మక చీరలు తయారు చేయించాలనే కోరిక కలిగింది. మావారితో అంటే ఇంత చదువుకుని చీరల వ్యాపారమా?' అన్నారు. ఆయన ఉత్సాహం చూపించలేదు. కానీ నా ఆసక్తిని కాదనలేకపోయారు.

**రూ.30 వేల పెట్టుబడితో...** 'ఎంప్రెస్' పేరుతో ఈసిఐఎల్‌లో 2002లో బొటిక్ తెరిచా. రూ.30వేల పెట్టుబడి సూరత్, కోల్‌కతా, కోయంబత్తూరు, చీరాల నుంచి ముడిసరకు తెప్పించి స్థానిక కళాకారులతో జర్దోసీ పని చేయించేదాన్ని, టైలర్లను కూడా నియమించుకుని వినియోగదారులకు నచ్చినట్టుగా కుట్టించడంతో మంచి పేరొచ్చింది. దుకాణం ప్రారంభించిన ఆర్నెల్లలకే వ్యాపారం పుంజుకుంటే చాలా సంతోషించా. అది కాస్తా.. మావారు హఠాత్తుగా కామెర్లతో చనిపోవడంతో ఆవిరైపోయింది. అప్పటికి బాబుకి పదకొండేళ్లు. బాధను గుండెల్లో దాచుకుని బొటిక్ కొనసాగించా. పెళ్లి, శుభకార్యాలకు పెద్దఎత్తున ఆర్డర్లు వచ్చేవి. ఆ సమయంలో తీరిక ఉండేది కాదు. 2011లో డైయింగ్, ప్రింటింగ్ యూనిట్‌ను అమ్ముతామంటూ ఒకరు సంప్రదించారు. అందులో శిక్షణ ఇస్తానంటే కొంటానని షరతు పెట్టి కొనుగోలు చేశా. అలా 'సాయి ముద్రిక డిజైనర్స్' ప్రారంభించా. వాళ్లు పది రోజులు ట్రైనింగిచ్చి వెళ్లి పోయారు. దాంతో మరింత నైపుణ్యం కోసం చేనేత భవన్‌లో సంప్రదించి ట్రైనర్‌ను తీసుకొచ్చి మా సిబ్బందికి మళ్లీ శిక్షణ ఇచ్చా. కానీ రంగుల వల్ల ఇళ్లు అద్దెకిచ్చిన వాళ్లు పదేపదే ఖాళీ చేయించేవాళ్లు. ప్రస్తుతం చౌటుప్పల్ మండలం మల్కాపురంలోని టెక్స్‌టైల్ పార్కులో ఓ షెడ్డు అద్దెకు తీసుకుని యూనిట్‌ని కొనసాగిస్తున్నా. ప్రస్తుతం మా సంస్థలో 20 మంది ఉపాధి పొందుతున్నారు. ఇక్కడ స్క్రీన్, బ్లాక్, బాతిక్ ప్రింట్, టై అండ్ డైలతో చీరలు, డ్రెస్ మెటీరియల్ తయారు చేస్తున్నాం. మధ్యలో వెన్నునొప్పి బాధిస్తే శస్త్రచికిత్స చేయించుకున్నా. కొవిడ్ సమయంలోనూ నష్టాల బారిన పడ్డా. అవన్నీ దాటుకుని ప్రస్తుతం రోజుకి 150 వరకూ చీరలు తయారు చేస్తున్నాం. వీటిని హోల్‌సేల్ వ్యాపారులు, ఇళ్లలో చీరలు అమ్ముకొనే వారు వచ్చి కొనుక్కువెళ్తుంటారు. ఆన్‌లైన్‌లోనూ అమ్ముతున్నాం. మా అబ్బాయ ఎంబియే చదివి తోడుగా ఉంటున్నాడు. గత సంవత్సరం రూ. కోటి పైగా టర్నోవర్ జరిగింది. వ్యాపారంలో లాభాల కన్నా ఇరవై కుటుంబాలు జీవనోపాధి కల్పిస్తున్నానేదే ఎక్కువ సంతృప్తినిస్తూ ఉంటుంది. సహజరంగులు అద్దిన వస్త్రాలను విదేశాలకు ఎగుమతి చేయాలనే ప్రణాళికతో ఉన్నాం. ❑



# 'లెక్కల'తో తినండి

తక్కువ కెలొరీలు.. చక్కెరకు పూర్తిగా దూరం. బరువు తగ్గడం, ఫిట్‌నెస్, ఆరోగ్యకరమైన జీవనశైలి. కారణమేదైతేనేం ఇలా లెక్కలేసుకొని తినే అమ్మాయిలెందరో! ఇదీ ఒకరకమైన ఒత్తిడే? ఇలాంటప్పుడే చీట్ చేయమంటున్నారు నిపుణులు.

- వారంలో ఒకరోజు.. గంటలకొద్దీ పనిచేశాక కొద్దిసేపు విరామం తీసుకుంటాం కదా! డైట్‌కీ ఈ సూత్రం వర్తిస్తుంది. చేసేది ఆరోగ్యం కోసమే అయినా మనసును బలవంతంగా కట్టడి చేయడమూ అంత మంచిది కాదు. దేనిమీదా దృష్టిపెట్టేం. కాబట్టి 'చీటింగ్ డే' ని పెట్టేసుకోండి.
- ఇన్ని రోజులు వీటినే తినాలి అని ప్లాన్ చేసుకుని. ఏదోక రోజు నాలుకను నియంత్రించుకోలేక తినేస్తుంటాం. తీరా తినేశాక 'అయ్యో' అనుకుంటాం. ఆ భారం తప్పాలన్నా ఈ చీటింగ్ నియమం మంచిదే. అయితే దీన్నో నియమంలా పెట్టుకోవాలి. అంటే వారానికోసారి నెలలో రెండుసార్లు.. ఇలా గన్న మాట. అయితే దాన్ని మాత్రం తప్పకూడదు.
- చీటింగ్ డే రోజు నచ్చినవి తినొచ్చు. అలాగని ఇన్ని రోజులూ నోరు కట్టుకొని ఆరోజు మాత్రం పూర్తిగా వాటినే తినేయమని కాదు. పోషకాలకు ప్రాధాన్యమిస్తూనే వీటినీ రుచి చూడండి. అంటే ఆరోగ్యకరమైన ఆహారం 80 శాతం తీసుకుంటే జంక్‌ఫుడ్ 20 శాతం. అలా ప్లాన్ చేసుకోవాలి. దీంతో డైటింగూ పక్కకు వెళ్లదు. నోరు కట్టేసుకున్నామన్న భావనా ఉండదు. ❑



## చెలి చిట్కా

దుస్తులపై కుంకుమ మరకలు పడితే.. ఆ ప్రాంతాన్ని ముందుగా చల్లని నీటితో తడపండి. తర్వాత మొక్కజొన్న పిండితో రుద్ది కాసేపయ్యాక ఉతికేయండి. ❑

# పాలక్ దోసె



**కావలసినవి :** పాలకూర పేస్ట్- అరకప్పు, మినపప్పు- పావు కప్పు, మెంతులు- అరటీస్పూన్, గోధుమపిండి- కప్పు, ఉప్పు-పావు టీస్పూన్ లేదా రుచికి తగినంత, నూనె-2 టీ స్పూన్‌లు.

**తయారీ :** మినపప్పు, మెంతులను కడిగి నిండుగా నీటిని పోసి మూడు లేదా నాలుగు గంటల సేపు నానబెట్టాలి. ఆ తర్వాత తగినంత నీటిని కలుపుకుంటూ మెత్తగా రుబ్బాలి. ఈ పిండిలో పాలకూర పేస్ట్, గోధుమపిండి, ఉప్పువేసి అవసరమైతే మరికొన్ని నీటిని పోసి గరిటె జారుడుగా కలిపి పది నిమిషాల సేపు పక్కన ఉంచాలి.ఆ తర్వాత పెనం వేడి చేసి దోసె పోసుకోవాలి. దోసె మీద నూనె వేసుకోవడం ఇష్టం లేకపోతే నెయ్యి లేదా వెన్నవేసుకోవచ్చు. ❑

# ఈ పెన్నుతో ఫోన్ చేయొచ్చు !

పెన్ను అంటే కేవలం రాసుకోవడానికే అన్నమాట ఎప్పుడో పోయింది. తర్వాతర్వాత దీంట్లోనే స్కేలూ, రబ్బరూ, షార్ప్‌నరూ లాంటి రకరకాల వస్తువుల్ని జత చేసుకుని వచ్చింది. లాంటి రకరకాల వస్తువుల్ని జత చేసుకుని వచ్చింది. ఇప్పుడైతే ఏకంగా ఫోన్‌తో కలిపీ తయారైపోయింది ఓ కొత్తరకం స్మార్ట్ పెన్. పెన్ మినీ బ్లూటూత్ ఫోన్ పేరుతో దొరుకు తున్న ఈ పెన్నులో.. బ్యాటరీ, మెమరీ స్టోరేజ్ కార్డు ఉంటాయి. దీంట్లోనే సిమ్ కార్డులు పెట్టుకునే వీలు కూడా ఉంటుంది. పెన్ను మీద చిన్న స్క్రీనూ, కింద అంకెలూ ఉంటాయి. ఎంచక్కా వాటి సాయంతో ఇతరులకు ఫోన్ చేసుకోవచ్చు. రేడియో పెట్టుకుని పాటలూ వినొచ్చు. దీంట్లో ఉన్న చిన్న కెమెరాతో ఫొటోలూ తీసుకోవచ్చు. ఫోన్‌లాగ్ దీనికీ ఛార్జింగ్ పెట్టుకుంటే సరి. ఇటు రాసుకోవడానికి పెన్నులా ఉపయోగపడుతూనే ఫోనులానూ పనిచేస్తుంది. ఈ ఫోన్ పెన్నులు రకరకాల రంగుల్లో ఆన్‌లైన్లో అందుబాటులో ఉన్నాయి. కాస్త పెద్ద పిల్లలకు అత్యవసరంగా ఫోన్ చేయడానికి వీలుగా స్మార్ట్ వాచీల్లాంటివి కొనిస్తున్నట్టే దీన్నీ ఇవ్వొచ్చు. ❑




# గోడలే కాన్వాసులైతే..

సాధారణంగా పిల్లలున్న ఇంటిని తేలికగా గుర్తుపట్టొచ్చు. గది గోడలన్నీ గీతలతో నిండిపోయి ఉంటాయి. కొందరు తల్లిదండ్రులు పిల్లలకు ఇందులో స్వేచ్ఛనిస్తే, మరికొందరు మాత్రం క్రమశిక్షణంటూ గోడ దరిదాపులకు వెళ్లనివ్వరు. అయితే ఇలా కనపించిన చోటల్లా గీతలు గీయడం, బొమ్మలేయడం వంటివి పిల్లల మానసిక ఎదుగుదలను సూచించేవే అంటున్నారు నిపుణులు. మెదడులో కలిగే ఆలోచనలు, ఊహలను చిన్నారులు అలా గోడలపై గీస్తూ ప్రదిర్శస్తారు. పెద్దవాళ్లేళ్ల పిచ్చి గీతలని పిలిచే అవన్నీ తమ ఎదురుగా కనిపించే వస్తువులు, దృశ్యాలకు పిల్లలు గీసే ప్రతిరూపాలే. అలా చేయొద్దని నిరోధిస్తే ఆ చిట్టి మెదడులో కలిగే ఆలోచనలకు తల్లిదండ్రులు అనకట్ట వేసినట్లే. మరో మార్గం.. మనసులో తోచినదానికి రూపాన్నివ్వాలనుకున్నప్పుడు కంటికెదురుగా కనిపించే గోడే పిల్లలకు కాన్వాస్ అవుతుంది. అందినంత మేరకు సునాయసంగా గీతలు గీస్తారు. ఎదుగుతున్న కొద్దీ కంటికి కనిపించినవాటన్నింటినీ గోడపై బొమ్మల్లా వేస్తారు. వారి మెదడులోని ఆలోచనలను నిరోధించ కుండా ప్రోత్సహిం చడం పెద్దవాళ్ల బాధ్యత. బొమ్మలు గీయడానికి చిన్నారులకు మరో మార్గానివ్వాలి. చిన్న బ్లాక్ బోర్డు లేదా వైట్ బోర్డు సౌకర్యాన్ని కల్పిం చాలి. దానిపై మార్కర్, చాక్‌పీస్‌తో గీయడం నేర్పించాలి. వారిని ప్రోత్సహించి సృజనాత్మకతను వెలికి తీయాలి. రెండేళ్ల వయసుకు డ్రాయింగ్ పుస్తకంలో క్రేయాన్స్‌తో రంగులు నింపడ మెలాగో చెప్పాలి. అమ్మానాన్నా ఇచ్చే ప్రోత్సాహమే పిల్లల్లో చిత్రకారు డిని బయటకు తెస్తుంది. అయిదేళ్లు నిండేసరికి వారికి తెలియ కుండానే ఇదొక అభిరుచిగా మారే అవకాశం ఉంది. ❑



# ఏం చెబుతున్నారో వినాలి..

**కోపంలో చటుక్కున** ఏదో ఒక మాటతో అవతలి వారిని బాధపెట్టడం చాలామందికి అలవాటు. దంపతుల్లోనూ ఇది ఉంటుంది. భేదాభిప్రాయం వచ్చినప్పుడు చర్చించుకోవాలి. అయితే అప్పుడు అవతలివారికి మాట్లాడే అవకాశమివ్వాలి. వాళ్లు చెప్పేది పూర్తిగా వినాలి. కానీ చాలామంది భార్యాభర్తల వాదన ఒకే వైపున సాగుతుంది. అటువంటప్పుడు అపార్థాలు కొనసాగే ప్రమాదం ఉంది. దీన్ని నివారించాలంటే అవతలివారి అభిప్రాయాన్ని సానుకూలంగా వినే సహనం ఉండాలి. అప్పుడే వారిని అర్థం చేసుకోవచ్చు. దాంతో మీ ప్రతికూల అభిప్రాయాన్ని



మార్చుకోవచ్చు. కోపం, దాంతో పాటు మీ మధ్య దూరమూ తగ్గుతుంది.

వినడంతో... ఎదుటివారు చెప్పేది పూర్తిగా వినడం ఒక కళ.. ఇది భార్యాభర్తల్లో ఉన్నప్పుడు ఆ దాంపత్యంలో సాన్నిహిత్యం పెరుగుతుంది. అవతలివారు చెప్పేది వినాలనుకోవడతో అహం దూరమవుతుంది. ఎదుటివారికి ఏమీ తెలియదని తక్కువ అంచనా వేస్తూ, వారు చెప్పేది వినడమేంటనే ఆలోచన ఆ ఇరువురి బంధాన్ని బలహీన పరుస్తుంది. అలాకాకుండా తాము చెప్పేది వినే భాగస్వామిపై గౌరవ మర్యాదలను పెంచుతుంది. తమ అభిప్రాయాన్ని విని అర్థం చేసుకున్నందుకు ప్రేమ పెరుగుతుంది. అప్పుడు పరిష్కారం దానంతటదే వస్తుంది. అలాగే అవతలివారి అభిప్రాయాన్ని బలహీన పరుస్తుంది. అలాకాకుండా తాము చెప్పేది వినే భాగస్వామిపై గౌరవ మర్యాదలను పెంచుతుంది. తమ అభిప్రాయాన్ని విని అర్థం చేసుకున్నందుకు ప్రేమ పెరుగుతుంది. అప్పుడు పరిష్కారం దానంతటదే వస్తుంది. అలాగే అవతలివారి అభిప్రాయాన్ని మొక్కుబడిగా అడిగి, దాన్ని పట్టించుకోనట్లు ఉండకుండా, వారు చెప్పేది పూర్తిగా విని సమస్యను పరిష్కరించడానికి ఉపయోగిస్తే ఆ సంసారంలో ఎలాంటి కష్టమైనా దూదిపింజలా ఎగిరిపోతుంది. ఆ దాంపత్యం కలకాలం సంతోషంగా సాగుతుంది. ❑

# స్నేహ మాధుర్యం



స్నేహం అనేది కల్మషం లేనిదిగా ఉండాలి. మనసు విప్పి మాట్లాడుకునేది ఒక్క స్నేహితులతోనే ఆడ, మగ ఎవరైనా స్నేహితులతోనే అన్నీ పంచుకుంటారు. వారితో చెబితేనె సగం బరువు తగ్గినట్లు ఉంటుంది. స్నేహం అంటే దుర్యోధన, కర్ణ స్నేహమే చెప్పుకోవాలి. యుద్ధంలో ఓటమి తప్పదు అని తెలుసుకున్న సుయోధనున్ని వీడలేదు కర్ణుడు, కౌరవులను వదలి పాండవుల పక్షాన చేరుఅని విన్నపాలు వచ్చినా, ఎవరూ ఎంత వత్తిడి చేసినా కర్ణుడు తన మిత్రుని వీడలేదు. అసలు సిసలు స్నేహం వీరిదే. రామునికి, గుహునికి స్నేహం ఉన్నా అది వీరి స్నేహంతో పోల్చదగ్గది కాదు. అలాగే సుగ్రీవ, రాముని స్నేహం కూడా. కష్టకాలంలో నాకు తోడ్పాటు ఇచ్చింది. నన్ను గౌరవించింది రారాజు మాత్రమే. నాబొందిలో ప్రాణం ఉన్నంత వరకు దుర్యోధనున్ని వీడేది లేద అని ఖరాఖండిగా శ్రీకృష్ణునికి చెప్పిన వ్యక్తి కర్ణుడు. భారతంలో ఎక్కడా దుర్యోధనున్ని, కర్ణుడు మందలించిన సందర్భం లేదు. కురుక్షేత్ర సమరంలో తాత భీష్ముడుని సుయోధనుడు నమ్మలేదు. ఆశలన్నీ కర్ణుడి పైనే పెట్టుకున్నాడు. కర్ణుడు కూడా శక్తి వంచన లేకుండా పోరాడాడు. కొన్ని కట్టుబాట్లకు లోనైనాడు. ఆశించిన విజయం లభించలేదు. నాగాస్త్రం చెప్పకుండ సంధించి ఉంటే అర్జునుని ప్రాణాలు పోయి ఉండేవి. అక్కడ కృష్ణుడు, అర్జునుడి ప్రాణాలు కాపాడాడు. మరోసారి ప్రయోగించమని నాగస్త్రం కర్ణునికి తెలియజేసిన, కర్ణుడు చిరునవ్వుతో వీరులు ఒకసారి వదిలిన అస్త్రం మరోసారి వదలరు అని నిక్కచ్చిగా చెప్పాడు. అదే కర్ణుడు చేసిన తప్పు. నమ్ముకున్న ప్రాణ మిత్రులకు విజయం అందించలేకపోయాడు. కర్ణుని మరణంతో దుర్యోధనుని సగం బలం పోయినట్లు అయింది. ఆ చింతతోనే దుర్యోధనుడు పరాజయం పాలయినాడు. భీముని చేతిలో మరణం పొంది తన మిత్రుడు కర్ణుని దగ్గరకు చేరుకున్నారు. సృష్టిలో కర్ణ, సుయోధనుల స్నేహం అజరామరమైంది. వీరి స్నేహం ఒక మాధుర్యం వంటిది. సువర్ణక్షరాలతో లిఖించదగ్గది.

**- కనుమ ఎల్లారెడ్డి**

ఆధ్యాత్మికం

# బాధ్యతల భారాన్ని తగ్గించుకోవాలంటే..

**జీవితం ఎప్పుడూ ఒకేలా ఉండదు. పెళ్లికి ముందు భారం, బాధ్యతల గురించి తెలియక పోయినా.. తర్వాత వాటిని తలకెత్తుకోక తప్పదు. ఇలాంటప్పుడు ప్రతికూలతలు మీ దరికి చేరకుండా ఉండాలంటే ఎప్పటికప్పుడు మిమ్మల్ని మీరు రీఛార్జ్ చేసుకోవాలి. అదెలాగంటే...**

- ఏ కాస్త ఒత్తిడిగా అనిపించినా.. పదే పదే అవే ఆలోచనలతో సతమతమయిపోవద్దు. వాటి నుంచి బయటపడటానికి కాసేపైనా ప్రకృతిలో సేదతీరే ప్రయత్నం చేయండి. ఏ కాస్త ఖాళీ దొరికినా ఉద్యానవనాలు, పొలాలు, తోటలు ఏదైనా ప్రకృతి ఒడిలో ఓ రోజంతా గడిపితే ఒత్తిడి తగ్గ, పనిలో చురుకుదనం పెరుగుతుంది.
- కుటుంబ బాధ్యతలన్నీ మీదున్నాయని సంతోషాల్ని దూరం చేసుకుంటే ఎలా? ఒంటరితనం సమస్యల్ని మరింత కఠినంగా మార్చేస్తుంది. వీలైతే మీ స్నేహితులూ, బంధువుల్లో మీ మనసుకి నచ్చిన వారుంటే వారితో కాసేపు గడపడానికి ప్రయత్నించండి. మనసు విప్పి మాట్లాడండి. ఇది మీకు కొత్త శక్తిని ఇవ్వొచ్చు.
- బాధను, ఒత్తిడినీ జయించాలంటే..కాస్తంతైనా సేదతీరే సమయంమీకు చిక్కాలి. ఇందు కోసం మీ కోసం కొంత సమయాన్ని కేటాయించుకోండి. కామెడీ సినిమాలు చూడండి. పుస్తకాలు చదవండి. హాయిగా ఓ గంట నిద్రపోండి. అదీ లేదంటే పాదాలకూ, మెదడుకూ ఉపశమనాన్నిచ్చేలా స్పాచేయించుకోండి. ఇవన్నీ మీ శరీరంతో పాటు మెదడునీ తేలికపరుస్తాయి.
- ఈ ఉరుకుల పరుగుల జీవితంలో మీతో మీరు ఎప్పుడైనా మాట్లాడుకున్నారా? అదేంటి అని ఆశ్చర్యపోకండి? మీరేంటో? మీలో ఎంత శక్తి ఉందో మీకు మాత్రమే తెలుస్తుంది. ఒక్కసారి ఏకాంతంగా కూర్చుని మాట్లాడుకోండి. మీ బలాలు, బలహీనతలు చర్చించుకోండి. దీనివల్ల ఏదైనా సమస్య ఎదురైనపుడు మీవల్ల అవుతుందో లేదో తెలిసిపోతుంది. ❑





# వాష్‌బేసిన్‌కు అద్దాల సోకు

ఈ రోజుల్లో ఇంటికి ఆధునిక లుక్‌ను తెచ్చేందుకు గదుల్లోని అరల్లేన కాదు. తలుపులూ, కిటికీలూ.. ఇలా ప్రతిదాన్నీ వీలైనంత ప్రత్యేకంగా కనిపించేలా చేసేందుకు ఎన్నో జాగ్రత్తలు తీసుకుంటున్నారు చాలామంది. మరి వాటన్నింటినీ ఆచితూచి ఎంచు కున్నా వాష్‌బేసిన్, సింక్ లాంటివాటిని వదిలేయడ ఎందుకు అనుకునేవారికి.. ఇప్పుడు స్టెయిన్డ్‌గ్లాస్ మెరుపుల్ని అద్దుకున్న వాష్‌బేసిన్‌లు ప్రత్యేకంగా దొరుకుతున్నాయి. ప్రకృతి అందాలు, అబ్‌స్ట్రాక్ట్ డిజైన్లతో ఆకట్టుకుంటున్న ఈ స్టెయిన్డ్‌గ్లాస్ వాష్‌బెసిన్‌లపైన ఎపోక్సీ రెజిన్‌తో ప్రత్యేక కోటింగ్ కూడా వేయడంతో ఇవి ఎన్నేళ్లయినా మెరుపును కోల్పోవట. ❑

# ద్వైపాక్షిక సిరీస్ మ్యాచ్‌లు వదులుకోండి

## రాష్ట్ర సంఘాలకు బిసిసిఐ జైషా లేఖలు



**న్యూఢిల్లీ:** వన్డే ప్రపంచకప్ మ్యాచ్‌ల ఆతిథ్యం దక్కకపోవడంతో నిరాశలో ఉన్న రాష్ట్ర క్రికెట్‌సంఘాల్ని బిసిసిఐ ఓదార్చే పనిలో పడింది. సొంతగడ్డపై టీమిండియా పాల్గొనే ద్వైపాక్షిక సిరీస్‌ల మ్యాచ్‌లను వదులుకోవాలని ప్రపంచకప్‌కు ఆతిథ్యమిస్తున్న పది రాష్ట్ర సంఘాలకు సూచించింది. 2023 ప్రపంచకప్ మ్యాచ్‌ల న్యాయబద్ధమైన కేటాయింపులకోసం బోర్డు సమావేశంలో ఒకపరిష్కారాన్ని సూచించా. వార్మప్ మ్యాచ్‌లకు ఆతిత్యం ఇస్తున్న అస్సాం కేరళలను కాకుండా మిగిలిన పది ప్రధాన వేదికలుప్రస్తుత సిజన్‌లో టీమిండియా ఆడే వన్డేలకు స్వచ్ఛందంగా వదులుకోవాలి. ప్రపపంచ కప్ ఆతిథ్యానికి దూరమైన రాష్ట్ర సంఘాలకు అవకాశాలు కల్పించాలన్న ఉద్దేశ్యంతో ఈప్రతిపాదనచేస్తున్నామని, దీనికి ఏకగ్రీవ అంగీకారం మద్దతు లభించాయని రాష్ట్ర సంఘాలకు రాసిన లేఖలో బిసిసిఐ కార్యదర్శి జైషా పేర్కొన్నారు.

# చాహెల్‌పై ఓ కన్నేయండి!

## సెలక్టర్లకు గంగూలీ సూచనలు



**న్యూఢిల్లీ:** భారత్ వేదికగా జరిగే వన్డే వరల్డ్‌కప్‌కోసం సీనియర్ స్పిన్నర్‌యుజ్వేంద్రచాహల్ కీలకంగా మారతాడని బిసిసిఐ మాజీ చీఫ్ సౌరభ్ గంగూలీ పేర్కొన్నాడు. మణికట్టు స్పిన్నర్లు రవి బిష్ణోయ్, కుల్‌దీప్ యాదవ్‌లు ఉన్నారని, చాహల్ ఇటీవలి టోర్నమెంట్లలో ఆడటంలేదు. కానీ టి20 ఫార్మాట్ అయినా, వన్డేలైనా ఆతడి నుంచి మంచి నిలకడైన ప్రదర్శన ఉంటుందని, అందువల్లప్రపంచకప్ టోర్నీకి ఆతడిపైనా దృష్టిసారించాలని గంగూలీ పేర్కొన్నాడు. స్వదేశంలో టోర్నీ జరుగుతున్నందున సేనా దేశాలు మణికట్టు స్పిన్నర్లను ఎదుర్కొనడంలో ఇబ్బందిపడతాయని దాదా అన్నారు. ఆస్ట్రేలియా, ఇంగ్లండ్, దక్షిణాఫ్రికాలతో ఇలాంటిపరిస్థితుల్లో ఆడేటపుడు మణికట్టు స్పిన్నర్లు బాగా రాణిస్తారని, 2011లో పియూష్ చావ్లా బాగా బౌలింగ్‌చేసాడని గంగూలీ గుర్తుచేసాడు. ఇక స్పిన్నర్లు చెలరేగిన సమయాల్లో భారత్ ఎక్కువ విజయాలను నమోదుచేసిందని దాదా విశ్లేషించాడు.

2007లో దక్షిణాఫ్రికాకువెళ్లినపుడు ఫాస్ట్‌బౌలర్లతోపాటు మణికట్టు స్పిన్నర్లు బాగారాణించారని, భారత్‌లోనిపరిస్థితులనుచూస్తే మణికట్టు స్పిన్నర్ జట్టులో ఉండటం ఎంతోకీలకమని అన్నాడు. ఇప్పటికేఐసిసి షెడ్యూలు విడుదలచేసింది. చెన్నైలో టీమిండియా అక్టోబరు 8వ తేదీ ఆస్ట్రేలియాతోమ్యాచ్‌తో తన ప్రపంచకప్ పోరును ప్రారంభించనున్నది.





# యాషెస్‌లో ఆసీస్‌కు నాథన్ షాక్!

**లండన్:** యాషెస్ రెండోటెస్టులో పీల్డింగ్‌చేస్తూ గాయపడిన ఆస్ట్రేలియా ప్రధాన స్పిన్నర్ నాథన్ లియాన్ గాయం కారణంగా సిరీస్ మొత్తానికి దూరం అయ్యాడు. లార్డ్స్ వేదికగా జరిగిన రెండోటెస్టు రెండోరోజు పీల్డింగ్‌చేస్తూ గాయపడ్డాడు. బంతిని ఆపేక్రమంలో ఆతని కాలి పిక్క కండరాలు పట్టేశాయి.అప్పుడు ఫిజియోల సాయంతో మైదానాన్ని వీడిన లియాన్‌మరుసటిరోజు స్టాండ్స్ సాయంతో నడుస్తూకని పించాడు. కానీ ఆస్ట్రేలియా రెండో ఇన్నింగ్స్‌లో బ్యాటింగ్‌లో కుంటుతూనే వచ్చాడు. బ్రాడ్ బౌలింగ్‌లో ఒక ఫోర్ కొట్టాడు. అనంతరం అదే స్కోరు వద్ద ఔట్ అయ్యాడు. తీవ్ర గాయంతో బ్యాటింగ్‌చేసి ప్రశంసలు కూడా అందుకున్నాడు. గాయంతీవ్రత వల్ల యాషెస్ సిరీస్‌లోని చివరి మూడు టెస్టులు ఆడటంలేదని ఆసీస్ కెప్టెన్ ప్యాట్‌కమిన్స్ తెలిపాడు. గాయం నుంచి కోలుకునేందుకు కనీసం రెండునెలలు సమయం పడుతుందని వైద్యులు చెప్పడంతో క్రికెట్ ఆస్ట్రేలియా ఆతడికి రెస్ట్ ఇచ్చింది. పేస్‌కు అనుకూలంగా ఉండే పిచ్‌లపై కూడా ప్రభావవంతంగా బౌలింగ్‌చేయడం లైయాన్‌ప్రత్యేకత. అందుకే ఆస్ట్రేలియా 2013నుంచి ఆడిన ప్రతి టెస్టులోనూ లైయాన్ ఆడాడు. యాషెస్ రెండో టెస్టులో బరిలోకి దిగడంద్వారా టెస్టుల్లో వరుసగా 100 టెస్టులు ఆడిన ఆటగాడిగా రికార్డుసాధించాడు. ఇప్పటికే ఐదుగురు ఇలా వంద టెస్టులు ఆడగా లైయాన్ ఆరో ఆటగాడిగానిలిచాడు. అంతా బ్యాటర్లే అయినా లైయాన్ ఒక్కడే బౌలర్. బౌలింగ్‌తోనేకాకుండా బ్యాటర్‌గా కూడా కీలకపాత్ర పోషించాడు. యాషెస్ తొలిటెస్టులో నాలుగు వికెట్లు తీసి కమిన్స్‌తో కలిసి 55 పరుగులు జోడించి జట్టు విజయానికి కీలకం అయ్యాడు. ఇప్పటికే యాషెస్‌లో ఆస్ట్రేలియా రెండుటెస్టుల్లో గెలిచింది. 2-0 ఆధిక్యంలో కొనసాగుతోంది. జులై ఆరవ తేదీనుంచి లీడ్స్‌లోని హెడింగ్లే వేదికగా మూడో టెస్టుప్రారంభం కానుంది.



# ఐసిసి ఆపోస్టు తొలగించాలి!

## యూనివర్సల్ బాస్ క్రిస్‌గేల్ డిమాండ్

**న్యూఢిల్లీ:** రెండుసార్లు ఛాంపియన్ ఆటతోక్రికెట్‌ప్రపంచాన్ని శాసించిన వెస్టిండీస్ టీమ్‌ప్రస్తుతం ప్రపంచకప్‌కు అర్హత సాధించలేదు. సరికదా పసికూన చేతిలో ఓడి ఇంటికి పోయింది. ఈ టోర్నీలో వెస్టిండీస్ లేకపోవడంపై అనేకమంది అభిమానులు ఆవేదన వ్యక్తంచేసారు. ఐసిసి కూడా వెస్టిండీస్ టీమ్ ఆటగాళ్ల ఆవేదనను తెలుపుతూ ఇన్‌స్టాలో ఓరీల్‌షేర్‌చేసింది. వెస్టిండీస్ టీమ్ ప్లేయర్లు, మాజీ ప్లేయర్లు తీవ్రబాధను వ్యక్తంచేస్తూ భావోద్వేగానికి గురయ్యారు. ఈ విడియోపై స్పందించిన వెస్టిండీస్ దిగ్గజ ప్లేయర్ క్రిస్‌గేల్ ఈపోస్టును తొలగించాలని ఐసిసిని కోరాడు. వెస్టిండీస్‌పతనానికి ఆర్థిక సంక్షోభం కూడా కారణమని జట్టు దిగ్గజ క్రికెటర్ ఇయాన్‌బిషప్ అన్నాడు. ఆజట్టులోని ఆటగాళ్లు క్రికెట్‌లోకి రాకముందే పతనం ప్రారంభం అయిందన్నాడు. ప్రస్తుత జట్టుక్రికెట్‌ఆరంభించకముందే వెస్టిండీస్ పతనం మొదలైంది. దాదాపుపదేళ్లుగా మాజట్టు వన్డేల్లో పెద్దజట్లపై సరైన ప్రదర్శన చేయలేదని అన్నాడు. టి20ల్లో మాత్రమే రెండుసార్లుప్రపంచ ఛాంపియన్లు అయాం. తర్వాత ఇంకా మెరుపులు లేవు. పతనం వేగంగా సాగింది. ప్రస్తుత విండీస్‌కు ఇంతకుమించి ప్రదర్శనచేసే సత్తా ఉందని నమ్ముతున్నా. కోచ్‌లు, కెప్టెన్‌లు మారారు. వారికి కుదురుకునే సమయం ఇవ్వాలి. తక్కువ వనరులతోనే జింబాబ్వే అదరగొడుతుంటే వెస్టిండీస్‌ఎందుకు మెరుగవ్వదు అని బిషప్‌ప్రశ్నించాడు.

# కొత్తరూపంలో హాకీ ఇండియా లీగ్

**న్యూఢిల్లీ:** హాకీ ఇండియా లీగ్‌ను తిరిగి కొత్తరూపంలో తీసుకొచ్చేందుకు హాకీ ఇండియా కృషిచేస్తోంది. ఈసారి పురుషులతోపాటు మహిళలకు కూడా మ్యాచ్‌లునిర్వహించేందుకు సిద్ధం అవుతోంది. 2024 చివరిలో లేదా 2025 ఆరంభంలో ఈలీగ్‌ను ప్రారంబించే అవకాశం ఉంది. ఆర్థిక సమసనయలు, ఫ్రాంచైజీ యజమానులనుంచి సహకారం లేకపోవడంతో 2017లో హెచ్‌ఐఎల్‌ను ఆపేసారు. ఇపడు దిలీప్ టిర్కీ సారథ్యంలోని హాకీ ఇండియా ద్వారాయువ ఆటగాళ్లకుప్రోత్సాహాన్ని అందించి దేశంలో హాకీ పునరుజ్జీవం దిశగా ప్రణాళికలు రూపొందిస్తోంది. ఈక్రమంలోనే హాకి ఇండియా లీగ్‌నిర్వహించేందుకు వచ్చే ఏడాది కొంతసమయం కేటాయించాలని అంతర్జాతీయ హాకీ సమఖ్యను హెచ్ఐ కోరింది. హెచ్‌ఐఎల్‌నిర్వహణకోసం వచ్చే ఏడాది ఒలింపిక్స్ తర్వాత లేదా 2025 జనవరిలో కొంత కాలవ్యవధినివ్వాలని కోరామని దీనిపై ఫెడరేషన్ ఆఫ్ ఇంటర్నేషనల్ హాకీనుంచి అధికారిక వివరణకోసం చూస్తున్నట్లు దిలీప్ అన్నాడు. పురుషులతోపాటు మహిళలకు కూడా లీగ్‌నిర్వహించాలనుకుంటున్నట్లు పురుషుల్లో ఎనిమిది, మహిలల్లో నాలుగు జట్లు ఉంటాయని, దేశంలోని యువ హాకీ ప్లేయర్లకు కావాల్సిన ప్రోత్సాహాన్ని ఈ లీగ్‌అందిస్తుందని అన్నాడు. ప్రపంచంలోని అగ్రశ్రేణి ఆటగాళ్లు అందరూ ఈ లీగ్‌లో ఆడే అవకాశం ఉంది. 2013లో జరిగిన హాకీ ఇండియా లీగ్‌లో ఆరుజట్లు పోటీకి దిగాయి.



# ఆసీస్‌క్రికెటర్లకు లార్డ్స్‌ఎంసిసి క్షమాపణ

**లండన్:** లార్డ్స్ వేదికగా ఇంగ్లండ్‌ఆసీస్‌లమధ్య జరిగిన రెండో టెస్టులో విజయం కన్నా బెయిర్‌స్టో ఔట్ వివాదం ఎక్కువ హైలైట్ అయింది. ఆసీస్‌జట్టుకు నేరుగా గెలవడం చేతకాక ఇలా చీటింగ్‌చేసి గెలవాలని చూసిందంటూ ఇంగ్లండ్ ఫ్యాన్స్ మండిపడుతున్నారు. నిజానికి బెయిర్‌స్టో ఔట్ సరైనదే. బంతి డెడ్‌కాకముందే క్రీజులోనుంచి బయటికి వెళ్లి మాట్లాడటం తప్పు ఇదే అదనుగా భావించినఅలెక్స్ క్యారీ వికెట్లవైపు బంతిని వేసి తన కర్తవ్యాన్ని పూర్తిచేసారు. దీన్ని క్రీడా స్పూర్తికి విరుద్ధమని ఆసీస్‌టీమ్‌పై ఎంసిసి సభ్యులుకూడా ఆసీస్ ప్లేయర్లను బూతులు తిట్టారు. వీరితో ఉస్మాన్‌ఖవాజా, డేవిడ్ వార్నర్ వాగ్వాదానికి దిగారు. సాధారణంగా ఇతర వేదికలకంటే లార్డ్స్‌లో లాంగ్‌రూమ్‌పేరుతో ఎంసిసి సభ్యులకోసం ఒక లాంగ్‌రూమ్ ఉంటుంది. ఇందులో మెర్లిబోన్‌క్రికెట్‌క్లబ్, మిడిల్‌సెక్స్ కౌంటీక్రికెట్‌క్లబ్ సభ్యులకు మాత్రమే ఎంట్రీ ఉంటుంది. వీళ్ల వివిఐపిల హోదాల లాంగ్‌రూమ్‌లో కూర్చుని మ్యాచ్ చూస్తారు. రెండుజట్లు సభ్యులు వీరిమీదుగానే డ్రెస్సింగ్‌రూమ్‌కు వెళ్లాలి. అక్కడే ఉన్న కొందరు ఉస్మాన్ ఖవాజాతో గొడవపడ్డారు. అక్కడే ఉన్న సెక్యూరిటీ ప్రతినిధులను వారించాల్సిదిపోయి ఉస్మాన్‌ఖవాజాను బలవంతంగాతోసేసారు. తర్వాత వార్నర్‌ను కూడా టార్గెట్‌చేయడంతో ఆతడుసైతం తగ్గకుండా వాదించాడు. దీనితో సెక్యూరిటీ వార్నర్‌ను కూడా బలవంతంగా అక్కడినుంచి పంపించేశాడు. ఈసంఘటనను సీరియస్‌గా తీసుకున్న ఎంసిసి ఆస్ట్రేలియా జట్టుకు క్షమాపణలు కోరుతూ బహిరంగ లేఖ విడుదలచేసింది. ఆస్ట్రేలియా క్రికెట్‌కు ఉస్మాన్‌కవాజా, వార్నర్‌లకు క్షమాపణలు అమర్యాదగా ప్రవర్తించిన సభ్యుల పై చర్యలు తీసుకుంటాం. ఇప్పటికే దురుసుగా ప్రవర్తించిన ముగ్గురిపై సస్పెన్షన్‌వేటు వేసామని, గ్రౌండ్‌లో జరిగిన అంశాన్ని నిలదీసే అధికారం బయటివారికి లేదని, అది వారికి సంబంధంలేని అంశమని లార్డ్స్ ఎంసిసి ప్రకటన విడుదలచేయడంతో వివాదం సద్దుమణిగింది.

# మళ్లీ ధరలు పెంచిన టాటా మోటార్స్

**ముంబై, జులై 3:** కార్ల దిగ్గజం టాటామోటార్స్ మరోసారి కస్టమర్లకు షాకిచ్చింది. ఇప్పటికే పలుమార్లు తన వాహనాల ధరలను పెంచిన సంస్థ తాజాగా మరోసారి ధరల పెంపును ప్రకటించింది. అన్ని మోడళ్ల కార్ల ధరలను పెంచుతున్నట్లు సోమవారం ప్రకటించింది. అన్నిమోడళ్ల, వేరియంట్లపై సగటు 0.6 శాతం ధరల భారం ఉంటుందని టాటా మోటార్స్ వెల్లడించింది. దీంతో పాటు ఎలక్ట్రిక్ వాహనాల ధరలు కూడా పెరగనున్నాయి. ఇన్‌పుట్ ఖర్చుల కారణంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొంది. అన్ని కార్లు, ఎస్‌యువిల ధరలు జులై 17 నుంచి వాహనాల ధరలను పెంచుతున్నట్లు వెల్లడించింది. ధరల భారం లేకుండా ఉండాలంటే ఈ తేదీలోపు కొనుగోలు చేయవచ్చు. అలాగే జులై 16 లోపు చేసుకును బుకింగ్స్‌పై, 2023 జులై 31 వరకు అయ్యే డెలివరీలపై ధరల పెంపు భారం ఉండదని కూడా కంపెనీ స్పష్టం చేసింది. టాటా నెక్సాన్, టాటా పంచ్, టాటా హారియర్, టాటా సఫారీ, టాటా ఆల్ట్రోజ్ వంటి మోడల్స్ పాపులర్ మోడల్స్‌గా ఉన్నాయి. నెక్సాన్ ఈవీ, టియాగో ఈవీ, టిగోర్ ఈవీ అమ్మకాలతో ఈవీ సెగ్మెంట్‌లో టాప్‌లో ఉన్న విషయం విదితమే. కాగా 2022-23 మొదటి త్రైమాసికంలో టాటామోటార్స్ 2,31,248 యూనిట్లతో పోలిస్తే 2023-24 తొలి త్రైమాసికంలో 2,26,245 వాహన విక్రయాలను నమోదు చేసింది. జూన్ 2023 నెల దేశీయ అమ్మకాలపరంగా, టాటా మోటార్స్ 80,383 యూనిట్లను విక్రయించింది. ఇది గత యేడాది జూన్ అమ్మకాల కంటే 79,606 వద్ద స్వల్పంగా ఎక్కువ. దేశీయ విపణిలో పివిల పరంగా మొత్తం విక్రయాలపరంగా, జూన్ 2022లో 45,197 యూనిట్లతో పోలిస్తే జూన్ 2023లో టాటా మోటార్స్ 47,235 యూనిట్లను విక్రయించింది.



# పాక్‌లో జాక్‌మా ఆకస్మిక పర్యటన..

**ఇస్లామాబాద్,జులై 3:** చైనా పాలక వర్గాన్ని విమర్శించి ప్రభుత్వ ఆగ్రహానికి గురైన అలీబాబా సంస్థల వ్యవస్థాపకుడు జాక్ మా పలు దేశాల్లో ఆకస్మిక పర్యటనలు చేస్తున్నారు. తాజాగా ఆయన పాకిస్థాన్‌లో ప్రత్యక్షమయ్యారు. ఈ మేరకు పాక్ కథనం వెల్లడించింది. అయితే పర్యటన వివరాలు గోప్యంగా ఉండడంతో అనేక ఊహాగానాలు వస్తున్నాయి. బోర్డ్ ఆఫ్ ఇన్వెస్ట్‌మెంట్ మాజీ చైర్మన్ మహమ్మద్ అజ్ఫర్ అహ్సన్ ఈ పర్యటనను ధ్రువీకరించినట్లు కూడా వెల్లడించాయి. జూన్ 29న జాక్‌మా లాహోర్ వచ్చారని, 23గంటల పాటు అక్కడ ఉన్నారని చెప్పారు. ఆ సమయంలో ఆయన ప్రభుత్వ అధికారులు, మీడియాతో ఎటువంటి సంభాషణ జరపలేదు. ఒక ప్రైవేట్ ప్రాంతంలో బస చేసిన ఆయన, జూన్ 30న తిరిగి వెళ్లిపోయారు. ఆ పర్యటన వేళ జాక్ మా వెంట ఏడుగురు వ్యాపారవేత్తలు ఉన్నట్లు సమాచారం. ఆయన నేపాల్ నుంచి పాకిస్థాన్ చేరుకున్నారని సమాచారం. ఈ పర్యటనతో పలు ఊహాగానాలు మొదలయ్యాయి. వారు పాక్‌లో వ్యాపార అవకాశాలను అన్వేషించినట్లు తెలుస్తోంది. అలాగే ట్రేడ్‌సెంటర్‌లో సందర్శన, ప్రముఖ వ్యాపారవేత్తలో సమావేశాలు నిర్వహించారు. అయితే ఏమైనా ఒప్పందాలు జరిగాయా? అనే విషయం మాత్రం బయటకు రాలేదు. ఈ ఆకస్మిక రాక వివరాలు గోప్యంగా ఉన్నప్పటికీ, రానున్న రోజుల్లో పాకిస్థాన్‌కు ఇది సానుకూల ఫలితాలను ఇస్తుందని అహ్సన్ ఆశాభావం వ్యక్తం చేశారు. ఇది పూర్తిగా వ్యక్తిగత పర్యటన అని, దీని గురించి చైనా దౌత్యకార్యాలయానికి కూడా సమాచారం లేనట్లు తెలుస్తోంది. పాకిస్థాన్ ప్రభుత్వం జాక్‌మాతో సమావేశాలు జరిపి, ఆయనకున్న అనుభవాన్ని దేశ ప్రగతి కోసం ఉపయోగించుకోవాలనే అభిప్రాయాలు వ్యక్తంఅయ్యాయి. అలీబాబాగ్రూప్‌ను స్థాపించి అపరకుబేరుడిగా ఎదిగినజాక్‌మా, 2020లో అక్కడి ప్రభుత్వాన్ని బహిరంగంగా విమర్శించి చిక్కుల్లోపడ్డారు. తర్వాత ప్రభుత్వం యాంట్‌గ్రూప్‌పై చర్యలు చేపట్టింది. కొన్ని నెలల పాటు బాహ్య ప్రపంచానికి ఆయన కనిపించలేదు. దీంతో 2021 చివర్లో ఆయన చైనాకువీడారు. ఆతర్వాత జాక్‌మా బహిరంగంగా కనిపించిన సందర్భాలు అరుదు. జపాన్, ఆస్ట్రేలియా,థాయ్‌లాండ్ వంటి దేశాల్లో ఉన్నట్లు ఫోటోలు మాత్రం దర్శనమిచ్చాయి. దాదాపు ఏడాదిన్న తర్వాత మార్చిలో జాక్‌మా గతనెలలో చైనాకు తిరిగి వచ్చారు.



# తయారీ రంగం మందగమనం!



**న్యూఢిల్లీ, జులై 3:** భారత తయారీ పరిశ్రమ ఈ యేడాది జూన్‌లో రెండో అత్యధిక వృద్ధి రేటును నమోదుచేసింది. అయితే అంతకుముందు మే నెల కంటే కొంచెం నెమ్మదించిందని ఎస్‌అండ్‌పి గ్లోబల్ ఇండియా మాన్యుఫ్యాక్చరింగ్ పర్చేజింగ్ మేనేజర్స్ సూచి (పిఎంఐ) తెలిపింది. గత నెల గ్లోబల్ మార్కెట్లలో అధిక ద్రవ్యోల్బణ ఒత్తిళ్లు ఉండడంతో పిఎంఐ సూచి 58.7 పాయింట్లకు పడిపోయింది. అయితే దేశీయ వస్తువులకు ఉన్న బలమైన డిమాండ్ కారణంగా పిఎంఐ సూచి అధికంగా ఉందని ఎస్‌అండ్‌పి గ్లోబల్ వెల్లడించింది. దాంతో వరుస 24 నెలల నుంచి పిఎంఐ సూచి 50 పాయింట్ల కంటే ఎగువన నమోదవుతూ వచ్చింది. పిఎంఐ సూచి 50 పాయింట్ల ఎగువన ఉంటే ఆ రంగంలో వృద్ధి గానూ దానికి దిగువన ఉంటే వృద్ధి క్షీణతగానూ పరిగణిస్తారు. జూన్‌లో పెరిగిన అమ్మకాలకు తగినట్లుగా కంపెనీలు ఉత్పత్తిని పెంచాయి. సరఫరా కూడా మెరుగ్గా ఉంది. దానివల్లే గత యేడాదిన్నర కాలంలో అత్యంత వేగవంతమైన వృద్ధిగా జూన్ నెల పిఎంఐ సూచి నమోదైందని ఎస్‌అండ్‌పి గ్లోబల్ ఇండియా ఎకనమిక్ అసోసియేట్ డైరెక్టర్ పొలియాన డి లిమా అన్నారు. సమీక్షించిన నెలలో కొత్త ఆర్డర్లు, ఉత్పత్తి బాగా పెరిగింది. అంతేకాకుండా వరుసగా 15వ నెలలో విదేశీ డిమాండ్ పుంజుకుందని పొలియాన డి లిమా పేర్కొన్నారు.

# టాప్‌గేర్‌లో విద్యుత్ వాహన రంగం

**న్యూఢిల్లీ, జులై 3:** రానున్న సంవత్సరాల్లో దేశంలో ఎలక్ట్రిక్ వాహనాల వినియోగం అత్యంత వేగవంతంగా పెరుగుతుందని ఒక నివేదిక నివేదించింది. ప్రభుత్వం నుంచి లభిస్తున్న మద్దతుతో పాటు మెరుగైన ఛార్జింగ్ సదుపాయాలు, క్లీన్ అండ్ సస్టైనబుల్ మొబిలిటీ పరిష్కారాలకు మారడానికి వినియోగదారులు సానుకూలంగా ఉండడం ద్వారా ఈవీల వృద్ధి గణనీయంగా ఉంటుందని ప్రముఖ ఆటో పరికరాల తయారీ సంస్థ రానె బ్రేక్ లైనింగ్ ఓ ప్రకటనలో వెల్లడించింది. అంతేకాకుండా ఇటీవల కేంద్రం తీసుకొచ్చిన పాత వాహనాల స్క్రాప్ చేసే కార్యక్రమం మొత్తం వాహన పరిశ్రమ వృద్ధికి సహాయపడనుంది. ఇదే సమయంలో దిగుమతి చేసుకున్న పరికరాలపై ఆధారపడడాన్ని తగ్గించడం, దేశీయ సరఫరాను పటిష్టం చేయడంపై పరిశ్రమ దృష్టిసారించగలిగితే వృద్ధి ఊపందుకుంటుందని కంపెనీ అభిప్రాయపడింది. అలాగే భారత్‌ను గ్లోబల్ ఆటో కాంపోనెంట్ తయారీ హబ్‌గా మార్చేందుకు టెక్నాలజీపై పెట్టుబడులు పెట్టడం, తయారీ, తయారీయేతర కార్యకలాపాలను పూర్తిగా డిజిటలైజ్ చేసేందుకు కృషి చేయాలని కంపెనీ వివరించింది. ఇక ఇటీవల అమల్లోకి వచ్చిన బిఎస్6 ఉద్గార నిబంధనల రెండవ దశ వల్ల వాహనాల ధరలు పెరిగాయి. ప్రపంచ మాంద్యం, భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతల మధ్య పరిశ్రమపై ఈ పరిణామం కొత్త ఒత్తిడిని కలిగించినప్పటికీ, వృద్ధి కొనసాగుతుందని కూడా రానె బ్రేక్ లైనింగ్ పేర్కొంది.



# రష్యా క్రూడ్ దిగుమతులు ఆల్‌టైమ్ రికార్డు

**న్యూఢిల్లీ, జులై 3:** దేశంలోకి రష్యా ముడి చమురు దిగుమతులు రికార్డు స్థాయికి చేరాయి. గడచిన కొన్ని నెలలుగా దిగుమతులను అంతకంతకూ పెంచుకుంటూ వస్తున్న భారత్ జూన్‌లోనూ ఆ ఒరవడిని కొనసాగించింది. ఏకంగా రోజుకు 2.2మిలియన్ బ్యారెళ్ల చమురును భారత్ దిగుమతి చేసుకున్నట్లు ఓ నివేదిక వెల్లడించింది. యేళ్లుగా మధ్యప్రాచ్య దేశాల నుంచే భారత్ ఎక్కువగా చమురును దిగుమతి చేసుకునేది. ఉక్రెయిన్‌పై యుద్ధం అనంతరం చౌక ధరకే చమురును విక్రయించడం మొదలుపెట్టాక రష్యా నుంచి భారత్ తన దిగుమతులను పెంచుకుంటూ వస్తోంది. దేశంలోకి చమురు దిగుమతుల్లో ఒకప్పుడు 2శాతంగా ఉన్న రష్యా వాటా మే నెలలో 46శాతానికి చేరింది. తాజాగా జూన్‌నెలలో సౌదీ అరేబియా, ఇరాక్ దేశాలు భారత్‌కు చేసే ఎగుమతుల కంటే రష్యా క్రూడాయిల్ ఎగుమతులే అధికం కావడం విశేషం. ఇప్పటికే రష్యా నుంచి క్రూడాయిల్ దిగుమతులు పీక్‌కు చేరిన నేపథ్యంలో ఇంతకుమించి పెరగకపోవచ్చని విశ్లేషకులు చెబుతున్నారు. దీనికి ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ అడ్డంకులతో పాటు ఇతర చమురు సరఫరా దేశాలతోనూ మంచి సంబంధాలు కొనసాగించడమూ కారణమని అంటున్నారు. రష్యా చమురు సప్లయ్ తగ్గుముఖం పట్టడం వల్ల వచ్చే నెల దిగుమతులు తగ్గే అవకాశం ఉందనీ భావిస్తున్నారు. రష్యా క్రూడాయిల్ కొనుగోలు చేస్తున్న సంస్థల్లో ప్రభుత్వ రంగ సంస్థ ఇండియా ఆయిల్ కార్పొరేషన్ అగ్రస్థానంలోఉండగా, ఆ తర్వాత స్థానంలో రిలయన్స్ ఉందని తెలిపింది.



# వాణిజ్యం

## సరికొత్త గరిష్టానికి సెన్సెక్స్, నిఫ్టీ

**ముంబై, జులై 3:** దేశీయ స్టాక్ మార్కెట్లు సోమవారం భారీ లాభాల్లో ముగిసాయి. అంతర్జాతీయ మార్కెట్ల నుంచి సానుకూల సంకేతాలు, విదేశీ సంస్థాగత ఇన్వెస్టర్ల నుంచి కొనుగోళ్లతో దేశీయ స్టాక్ సూచీలు సరికొత్త రికార్డులను తిరగరాస్తున్నాయి. మరోసారి సూచీలు సరికొత్త జీవన కాల గరిష్టాలను చేరాయి. హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, హెచ్‌డిఎఫ్‌సి, మహీంద్రా అండ్ మహీంద్రా, అల్ట్రాటెక్ సిమెంట్, టాటా స్టీల్, బజాజ్ ఫైనాన్స్ వంటి షేర్లలో కొనుగోళ్ల మద్దతుతో సూచీలు వరుసగా నాలుగో ట్రేడింగ్ సెషన్‌లోనూ దూసుకెళ్లాయి. చివరికి సెన్సెక్స్ 486.49 పాయింట్లు పెరిగి 65,205.05 పాయింట్ల నిలిచింది. నిఫ్టీ కూడా 133.50 పాయింట్లు పెరిగి 19,322.55 పాయింట్ల వద్ద స్థిరపడింది. రిలయన్స్ ఇండస్ట్రీస్, ఐటిసి, బజాజ్ ఫైనాన్స్, ఎస్‌బిఐ వంటి షేర్లు ప్రధానంగా రాణించాయి. పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, సన్‌ఫార్మా, మారుతి సుజుకీ, ఎల్‌అండ్‌టి, టిసిఎస్ వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.81.95 వద్ద నిలిచింది.

## 792 బిలియన్ డాలర్లకు యాప్ ఎకానమీ!

**న్యూఢిల్లీ, జులై 3:** దేశీయంగా యాప్ ఎకానమీ 2030 నాటికి 792 బిలియన్ డాలర్లకు చేరనుంది. తద్వారా స్థూల దేశీయోత్పత్తిలో 12శాతం వాటాను దక్కించుకోనుంది. బ్రాడ్‌బ్యాండ్ ఇండియా ఫోరం (బిఐఎఫ్) రూపొందించిన నివేదికలో ఈ విషయాలు వెల్లడయ్యాయి. బిఐఎఫ్ తరపున ఐసిఆర్‌ఐఇఆర్ సీనియర్ విజిటింగ్ ప్రొఫెసర్ రేఖా జైన్, ఐఐఎం అహ్మదాబాద్ ప్రొఫెసర్లు విశ్వనాథ్ పింగళి, అంకుర్ సిన్హా దీన్ని తయారు చేశారు. మొబైల్ అప్లికేషన్ల చుట్టూ తిరిగే యాప్‌ల అభివృద్ధి, ఇన్-యాప్ కొనుగోళ్లు, సబ్‌స్క్రిప్షన్లు, ప్రకటనలు మొదలైన వాటి వ్యవస్థను యాప్ ఎకానమీగా నివేదిక వివరించింది. దీని ప్రకారం ప్రస్తుతం జిడిపి 3,820 బిలియన్ డాలర్లుగా ఉండగా యాప్ ఎకానమీ 145 బిలియన్ డాలర్లుగా ఉంది. జిడిపి 6,590 బిలియన్ డాలర్లకు చేరినప్పుడు ఇది 791.98 బిలియన్ డాలర్లకు చేరనుంది. జిడిపి వృద్ధి కన్నా నాలుగు రెట్లు అధికంగా యాప్ ఎకానమీ 32శాతం స్థాయిలో వృద్ధి చెందనుందని జైన్ తెలిపారు. స్మార్ట్‌ఫోన్ యూజర్ల పెరుగుదల, ఎకానమీ వృద్ధి ఇందుకు దోహదపడగలదని వివరించారు.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.